సురవరం సుధాకరరెడ్డి
వ్యాసాలు - లేఖలు
రూ॥200/- పేజీలు:290



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★


ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడతా
'ఇండియా' ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి ప్రతిజ్ఞ

ధర్మస్థలలో మృతదేహాల ఖననం కేసు.. ఫిర్యాదుదారుడు అరెస్టు

05


సంపుటి 08, సంచిక: 264 | ఆదివారం | 24-08-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు

# కామ్రేడ్ సురవరం అస్తమయం





- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతల నిర్వహణ
- రెండుసార్లు నల్లగొండ ఎంపిగా ప్రాతినిధ్యం
- నల్లధనం, 2జి స్పెక్ట్రంపై పార్లమెంట్ వేదికగా పోరాటం
- కార్మిక శాఖ స్థాయి సంఘానికి చైర్మన్‌గా విధులు
- పాలమూరులో అంబలి కేంద్రాల నిర్వహణ, కరువు పెన్షన్ల మంజూరులో కీలక పాత్ర
- డోన్ ఉప ఎన్నికల్లో కోట్ల విజయభాస్కర్‌రెడ్డిపై పోటీ
- బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమ వ్యూహకర్త
- సురవరం మృతికి సంతాప సూచికగా ఢిల్లీలోని సిపిఐ కేంద్ర కార్యాలయం అజయ్‌భవన్‌లో మూడురోజులపాటు పార్టీ పతాకం అవనతం
- ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రదానం

ప్రజాపక్షం/హైదరాబాద్

సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి శుక్రవారం పది గంటల ప్రాంతంలో కన్నుమూశారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. ఆయనకు భార్య డాకర్ బివి విజయలక్ష్మి, కుమారులు నిఖిల్, కపిల్ ఉన్నారు. విజయలక్ష్మి ఎఐటియుసి నాయకురాలుగా పనిచేస్తున్నారు. సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హృదయం స్పందన నిలిచిపోవడంతో మృతి చెందారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కమ్యూనిస్టు శ్రేణుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె. నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి. నరసింహ, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి సురవరం భౌతిక కాయానికి నివాళి అర్పించారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

తరువాయి 5లో

ప్రభుత్వ అధికార లాంఛనాలతో

# నేడు సుధాకరరెడ్డికి తుది వీడ్కోలు

హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పలు పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు



- ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రి నుంచి మఖ్దూంభవన్‌కు భౌతికకాయం తరలింపు.
- ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజల సందర్శనార్థం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఉంచబడుతుంది.
- మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నివాళి.
- మధ్యాహ్నం 3:10 గంటలకు ముషీరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీకి వరకు అంతిమయాత్ర.
- సాయంత్రం 5 గంటలకు భౌతికకాయం వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం మెడికల్ కాలేజీకి అప్పగింత.

ప్రజాపక్షం/హైదరాబాద్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమ వీడ్కోలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఆదివారం హైదరాబాద్‌లో జరగనున్నాయి. హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి కన్నుమూసిన సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రి నుంచి హిమాయత్‌నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌కు తరలిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూంభవన్‌లో ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, సిపిఐ శ్రేణులు, ప్రజల సందర్శనార్థం సుధాకర్ రెడ్డి భౌతికకాయం ఉంచబడుతుంది. మధ్యాహ్నం 3 గంటలకు సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి ప్రభుత్వం తరపున అధికారిక లాంఛనాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మఖ్దూంభవన్ నుంచి ముషీరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీకి వరకు సుధాకర్ రెడ్డి అంతిమ యాత్ర జరుగుతుందని, సాయంత్రం 5 గంటలకు సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చెప్పారు. అంతిమ యాత్రలో అన్ని జిల్లాల నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు ధరించి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు.

**అంతిమ వీడ్కోలులో పాల్గొననున్న ప్రముఖులు**

మఖ్దూంభవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బి.మహేశ్‌మార్ గౌడ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సిపిఐ జాతీయ కార్యదర్శులు బినోయ్ విశ్వం, గిరీష్ శర్మ, సిపిఐ రాజ్యసభ సభ్యులు సందోష్, సిపిఐ బిహార్ రాష్ట్ర కార్యదర్శి రాంనరేష్ పాండే, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,

తరువాయి 2లో

## ప్రజాభిమానం చూరగొన్న మహానేత

### దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది

సురవరం సుధాకర్ రెడ్డి మరణించారనే విషాద వార్త చాలా బాధ కలిగించింది. ఆయన అత్యంత నిబద్ధత కలిగిన, ఆదర్శవంతమైన కమ్యూనిస్టు. చివరి దాకా అలాగే కొనసాగారు. అన్నింటికంటే మించి ఆయన మానవత్వం, ప్రేమ కలిగిన గొప్ప మనిషి. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. తెలంగాణ తన అగ్ర నాయకులలో ఒకరిని కోల్పోయింది.

**– జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి**

### దేశ,రాష్ట్ర రాజకీయాలలో ప్రత్యేక అధ్యాయం

సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శిసురవరం సుధాకర్ రెడ్డి తుది శ్వాస విడిచారని తెలిసి ఎంతో విచారించాను. సురవరం జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఎంతో నిబద్ధతతో ప్రజాసేవకు అంకితమయ్యారు. విలువలతో కూడిన రాజకీయాలకు కట్టుబడ్డారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలితో ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారు.

**– మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

### న్యాయం కోసం జరిగే పోరాటానికి స్ఫూర్తిప్రదాత

విద్యార్థి నాయకుడిగా, పార్లమెంటు సభ్యుడిగా, సిపిఐ జాతీయ నాయకుడిగా సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని శ్రామికులు, రైతులు, అణగారిన వర్గాల కోసం అంకితం చేశారు. కూటమి పొత్తులపై చర్చలు కోసం, తలైవార్ కలైజ్ఞార్ కరుణానిధి స్మారక కార్యక్రమానికి హాజరయ్యేందుకు సహా అనేక పర్యాయాలు తమిళనాడు పర్యటించినప్పుడు ఆయన ఆత్మీయత, భావస్పష్టతను తాను వ్యక్తిగతంగా చవి చూశాను. ఆయన జీవితం న్యాయం, గౌరవం కోసం జరిగే పోరాటానికి నిరంతరం స్ఫూర్తిని ఇస్తుంది. సురవరం కుటుంబ సభ్యులు, సహచరులు, కామ్రేడ్‌లకు నా ప్రగాఢ సానుభూతి.

**– తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్**



ప్రజాపక్షం/హైదరాబాద్

అన్ని రాజకీయ పార్టీల అభిమానాన్ని, అందరి ప్రేమను పొందిన గొప్ప కమ్యూనిస్టు సురవరం సుధాకర్ రెడ్డి అని పలువురు సిపిఐ నాయకులు కొనియాడారు. అణగారిన వర్గాల కోసం అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి, జీవితాంతం పేదల కోసం పరితపించిన మహనీయుడని అన్నారు. సురవరం ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తామన్నారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో శనివారం కన్నుమూసిన సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, ఇ.టి.నరసింహ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి, కె.శ్రీనివాస రెడ్డి, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంత రావు, కలవేన శంకర్, వి.ఎస్.బోస్, కార్యవర్గ సభ్యులు కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు కమతం యాదగిరి, ముదుపు ప్రభాకర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సిపిఐ కార్యాలయం మఖ్దూంభవన్ పునర్ నిర్మిత

తరువాయి 2లో

### నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేత

ప్రముఖ పార్లమెంటేరియన్, నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడు, నిత్యం కార్మికులు, సామాన్య ప్రజల కోసం పోరాడే నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి. ఆయన మరణవార్త తీవ్ర బాధ కలిగించింది. ఆయన మరణం తీరని నష్టం.

**– కేరళ సిఎం పినరాయి విజయన్**

### విలువలతో రాజీపడని సురవరం

సురవరం మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అనునిత్యం ప్రజల గురించి ఆలోచించి వారికోసమే పని చేసే సుధాకర్ రెడ్డి ఇక లేరు అంటే నమ్మలేకపోతున్నాను. సమకాలీన రాజకీయ నాయకుడిగా ఆయనతో కలిసి పని చేశాను. కమ్యూనిస్టు పార్టీలో అంచెలంచలుగా ఎదిగి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి చేరారు. ఏ పదవిలో ఉన్నా విలువలతో రాజీపడకుండా పని చేశారు.

**– ఎపి సిఎం చంద్రబాబు నాయుడు**

### దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర

సురవరం సుధాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. వామ పక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజాపోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండు సార్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప నాయకుడు. దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసిన గొప్ప నాయకున్ని కోల్పోయాం.

**– సిఎం రేవంత్ రెడ్డి**

### ఎన్నో ప్రజాపోరాటాలు, ఉద్యమాలు

సురవరం సుధాకర్ రెడ్డి ఒక కొండ్రవుపల్లి అనే మారుమూల పల్లెలో జన్మించి, సిపిఐలో జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేపట్టారు.

**– డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

### తుది శ్వాస వరకూ పీడిత వర్గాలతోనే

సురవరం సుధాకర్ రెడ్డి 'సౌమ్యుడు, మృదుస్వభావి పీడిత వర్గాల అభివృద్ధి కోసం తుది శ్వాస వరకు పని చేసిన నాయకుడు. సామాన్య కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి జాతీయ పార్టీకి కార్యదర్శిగా పనిచేయడం వారి వ్యక్తిత్వానికి పని తనానికి నిదర్శనం. తెలుగు వారికి గర్వకారణం'.

**– కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

### తెలంగాణ మట్టి బిడ్డ

పీడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ నేతగా, తన జీవితకాలం కృషి చేసిన తెలంగాణ మట్టి బిడ్డ సురవరం. మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సురవరంతో మాకు ఎంతో అనుబంధం ఉంది.

**– ప్రతిపక్షనేత కెసిఆర్**

## ఆ తీర్పు సుప్రీంకోర్టుది...

- నాది కాదు : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- సల్వా జుడుం తీర్పుపై అమిత్ షా ఆరోపణలను తిప్పికొట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి



**న్యూఢిల్లీ :** సల్వా జుడుం తీర్పుపై హోంమంత్రి అమిత్ షా చేసిన విమర్శలకు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి ఘాటుగా ప్రతిస్పందించారు. ఆ తీర్పు సుప్రీం కోర్టు వెలువరించిందని, తాను వ్యక్తిగతంగా ఇచ్చిన తీర్పు కాదని స్పష్టం చేశారు. శనివారం సుదర్శన్‌రెడ్డి పిటిఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ సల్వా జుడుంపై

తరువాయి 2లో



ఇంకా 62,473 మెట్రిక్ టన్నుల

## యూరియా అందలేదు

మంత్రి తుమ్మల స్పష్టీకరణ
ఆర్‌ఎఫ్‌సిఎల్ సిఇఒతో చర్చలు
ఆందోళన వద్దు : మంత్రి శ్రీధర్‌బాబు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్‌ఎఫ్‌సిఎల్ సిఇఒ అలోక్ సింగాల్, ఎన్‌ఎఫ్‌సిఎల్ సేల్స్ మేనేజర్ రాజేశ్‌లకు స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో ఈ ఇద్దరు అధికారులతో తుమ్మల సమావేశమై యూరియా సరఫరాపై సుదీర్ఘంగా తుమ్మల చర్చించారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం

తరువాయి 2లో

## మూసీకి మోక్షం

ఎంఆర్‌డి ప్రాజెక్ట్‌కు రూ.375 కోట్లు విడుదల



ప్రజాపక్షం/హైదరాబాద్

మూసీ ప్రక్షాళణకు తెలంగాణ సర్కార్ తొలి అడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు (ఎంఆర్‌డిపి)కు 2024–05 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్లో కేటాయించిన రూ.375 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ నది ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్కార్ భాగంగా ఇప్పటికే నది పరీవాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను ఇప్పటికే సంగం వరకు

తరువాయి 2లో



## ఉపాధ్యాయుడే కుట్రదారుడు

- తాగునీటిలో పురుగులమందు కలిపిన టీచర్
- 13 మంది విద్యార్థులకు అస్వస్థత
- భూపాలపల్లి జిల్లాలోని గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘటన
- ఉపాధ్యాయుడితో పాటు మరో ముగ్గురు సస్పెన్షన్

ప్రజాపక్షం/భూపాలపల్లి

ఉపాధ్యాయులు ఎస్ఓల మధ్య లొల్లి విద్యార్థుల ప్రాణాల మీదికి తెచ్చింది. కలుషిత నీరు తాగి 13 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగినట్లు తెలిసింది. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాస్పిటల్‌కి వెళ్లి

తరువాయి 2లో




# ప్రపంచం
WORLD NEWS

## కాంగో మాజీ అధ్యక్షుడు కబిలాకు మరణశిక్ష

**కిన్షాసా:** మాజీ అధ్యక్షుడు జోసెఫ్ కబిలా (54)కు మరణశిక్ష విధించాలని డి.ఆర్.కాంగో ఉన్నతస్థాయి మిలిటరీ కోర్టులో విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజ్ఞప్తి చేశారు. సెంట్రల్ ఆఫ్రికాదేశం కాంగోను 2001 నుండి 19 సవత్సరాలపాటు జోసెఫ్ కబిలా మూడు విడతలుగా పరిపాలించారు. రెండో కాంగో యుద్ధంలో తండ్రి లారెంట్ కబిలా హత్యకు గురికావడంతో ఆయన సలహాదారుల చొరవతో కుమారుడు జోసెఫ్ కబిలా అతి చిన్నవయసులో దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఆయన పరిపాలనా కాలంలో దేశంలో అనేక దుర్మార్గాలు ఆయన ప్రోత్సాహంతోనే జరిగాయని, వాటన్నింటి వెనుక సూత్రధారి ఆయనే అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. రెండు సంవత్సరాలక్రితం జోసెఫ్ కబిలా దేశం నుండి పారిపోయారు. ఎం–23 తిరుగుబాటు ఉగ్రవాదులు కూడా భాగస్వామిగా ఉన్న కాంగో రివర్ అలయెన్స్ (అలయెన్స్ ఫ్లూవ్ కాంగో–ఎఎఫ్‌సి), ఆక్రమిత ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఆయన ఊచకోత కోసిందని, ఆయన హయాంలో అత్యాచారాలు, క్రూరమైన బహిష్కరణలు జరిగాయనిమిలిటరీ ఆడిటర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ లికులియా బకుమి లూసియన్ రెనే కోర్టుకు తెలియజేశారు. ఐతే జోసెఫ్ కబిలా ప్రస్తుతం పరారీలో ఉన్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలతో బందీల కుటుంబాల్లో నిరాశ

**• నెతన్యాహూ ఇంటిముందు నిరసన ప్రదర్శన • అనేక జాతీయ రహదారులపై షబ్బాత్ టేబుల్స్ దగ్ధం**





**జెరూసలెం:** గాజాలో ఇరవైకంటే తక్కువమంది బందీలు మాత్రమే సజీవులుగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు బందీల కుటుంబీకులపై తీవ్ర ప్రభావం చూపించాయి. తీవ్ర నిరాశానిస్పృహలకు గురైన బందీల కుటుంబీకులు, వారి బంధువులు,మిత్రులు మళ్ళీ వీధుల్లోకి వచ్చారు. బందీల విడుదలకు హమాస్‌తో ఒక ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ జెరూసలెంలో ఇజ్రాయెలీ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ నివాసం వద్ద ప్రజలు పెద్దసంఖ్యలో గుమిగూడి నిరసన ప్రదర్శన జరిపారు. అసలు ఎంతమంది ఇజ్రాయెలీ బందీలు గాజాలో హమాస్ ఉగ్రవాదులవద్ద సజీవంగా ఉన్నారో స్పష్టంగా తేల్చిచెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాజా గణాంకాలను విడుదల చేయాలని బందీల కుటుంబీకులు, బంధువుల వేదిక డిమాండ్ చేసింది. నెతన్యాహూ షబ్బాత్ టేబుల్ (పవిత్ర నైవేద్య ఆహారం ఉంచిన వేదిక)ను వదిలిపెట్టి సంప్రదింపుల వేదికవద్దకు వెళ్ళి బందీలను విడుదల చేయాలని నినాదాలు చేశారు. అనేక జాతీయ రహదారులపై షబ్బాత్ టేబుల్ ఏర్పాటు చేసి వాటిని అగ్నికి ఆహుతిచేసి నిరసన తెలియజేశారు. ఉత్తర ఇజ్రాయెల్‌లోని ఎల్యాంకిమ్ ఇంటర్‌ఛేంజ్ వద్ద ప్రధానంగా భారీస్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేదిక నాయకత్వంలో దేశవ్యాప్తంగా అనేక జాతీయ రహదారులుపై నిరసన ప్రదర్శనలు జరిగాయి. దేశవ్యాప్తంగా మరోసారి వచ్చే మంగళవారం నాడు నిరసన ప్రదర్శన చేపడతామని బందీల కుటుంబాల వేదిక ప్రకటించింది. ట్రంప్ వాషింగ్టన్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ, గాజాలో హమాస్ వద్ద ఇరవైమందికంటే తక్కువమంది బందీలు సజీవంగా ఉన్నారని వ్యాఖ్యానించడంతో తీవ్ర గందరగోళం నెలకుంది. బందీల కుటుంబాలు తీవ్ర నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయాయి. 2023 అక్టోబరు 7వ తేదీన హమాస్ ఉగ్రవాదులు ఒక సంగీతగానసభపై దాడిచేసి విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 1200 మంది మరణించగా మరో 250 మందిని బందీలుగా తీసుకుపోయారు. వీరిలో కొంతమంది విడుదల కాగా అనేకమంది వారివద్దే మరణించారు. ప్రస్తుతం ఇంకా 50 మంది బందీలు హమాస్ వద్ద ఉన్నారని మొన్న మొన్నటివరకూ నెతన్యాహూ చెబుతూ వచ్చారు. ఐతే వీరిలో సగంమంది మాత్రమే సజీవులుగా ఉండి ఉంటారని ఇజ్రాయెల్ ప్రభుత్వం అంచనావేస్తోంది. కానీ ట్రంప్ మాత్రం 20 మంది బందీలే ఉన్నారనీ, వీరిలో కూడా ఇప్పుడు ఇద్దరు తగ్గిపోయారని వ్యాఖ్యానించారు. ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిదేశాలు చేస్తున్న తీవ్ర ఒత్తిడివల్ల నాలుగు రోజులక్రితం హమాస్ ప్రతినిధులు 60 రోజుల కాల్పుల విరమణకు, 10 మంది సజీవులైన బవందీలను మరో 18 మంది నిర్జీవులైన బందీల విడుదలకు అంగీకరించింది. కానీ నెతన్యాహూ ఈ ప్రతిపాదన తిరస్కరించి గాజా సిటీ ఆక్రమణకు కొత్త ప్రణాళికను ఆమోదించి సరికొత్త యుద్ధం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ, తాను అధికారం చేపట్టినప్పుడు 150 మంది బందీలు ఉండగా, తన ప్రమేయం వల్ల 100 మంది బందీలు విడుదలయ్యారని, మరో 50 మంది బందీలలో 28 మంది బందీలను ఉగ్రవాదులు కాల్చి చంపారని ఐడిఎఫ్ నిర్ధారించింది. ట్రంప్ తాజా లెక్కల ప్రకారం 18 మంది బందీలు మాత్రమే సజీవంగా ఉన్నారు.

## మూసీకి మోక్షం (మొదటి పేజీ తరువాయి)

తొలగించారు. ప్రస్తుతం మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా నిధుల విడుదలతో మూసీ ప్రక్షాళన మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.అయితే, మూసీ సుందరీకరణకు గాను రూ.4,100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఎడిబి) ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మూసీ సుందరీకరణ, ప్రక్షాళన కోసం నియమించిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు రాష్ట్రానికి వచ్చిన ఎడిబి టీమ్‌కు మూసీ ప్రక్షాళనతో పాటుగా చేపట్టబోయే పర్యావరణ కార్యక్రమాల గురించి కూడా వివరించారు. దీంతో మూసీ ప్రక్షాళనకు నిధులు విడుదలకు కూడా లైన క్లియర్ అయింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మూసీ నదికి ఇరువైపులా రోడ్లు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. అదేవిధంగా మూసీ నదిలో వరద నీరుతో పాటు డ్రైనేజీ నీరును వేరు చేసేందుకు ఇంటర్ సెప్టర్ ఛానెల్ నెట్వర్క్ పద్ధతిలో ప్రాజెక్ట్ నిర్మాణానికి రూపకల్పన చేశారు.

**ప్రక్షాళన చేసి తీరుతాం : మంత్రి శ్రీధర్ బాబు**

'సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారు. మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. భావి తరాల కోసం ప్రక్షాళన చేసి తీరుతాం. వెనక్కి తగ్గేదే లేదు. నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతాం' అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా(ఐటిపిఐ) తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ స్ట్రాటజీస్ టూవారడ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్–న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీపీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్‌శ్రేష్ఠ, కోఆర్డినేటర్(టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీపీఐ – తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి, జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ కే శ్రీనివాస్, హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్లు రాజేంద్రప్రసాద్ నాయక్, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు (మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎంఎల్‌సి సి.రామచంద్రయ్య, కేరళ మంత్రులు, సిపిఐ జాతీయ, వివిధ రాష్ట్రాల నాయకులు, వివిధ రాజకీయ నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు రానున్నారని సిపిఐ రాష్ట్ర సమితి ఒక ప్రకటనలో తెలియజేసింది.

**సిఎంకు సిపిఐ ధన్యవాదాలు**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్రనేత, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఎం ఆదేశాలు జారీచేశారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు.

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అంతిమ వీడ్కోలు ప్రభుత్వ అధికార లాంఛనాలతో జరపాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర సమితి ధన్యవాదాలు తెలియజేసింది. సురవరం సుధాకర్ రెడ్డి అంతిమ వీడ్కోలు ప్రభుత్వ అధికార లాంఛనాలతో జరపాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే స్పందించి ప్రభుత్వ అధికార లాంచనాల ప్రకారం అంతిమ యాత్ర నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చినందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆ తీర్పు సుప్రీంకోర్టుది... (మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన తీర్పు తనది కాదని, సుప్రీంకోర్టుదేనన్నారు. హోంమంత్రితో వివాదంలో చేరాలనుకోవడం లేదు అని అన్నారు. చర్చలో మర్యాద ఉండాలని ఘాటుగా సూచించారు. రానున్న ఉపరాష్ట్రపతి ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీ కాదు, రెండు వేర్వేరు సిద్ధాంతాల మధ్య అని సుదర్శన్‌రెడ్డి ఉద్ఘాటించారు. అయితే శుక్రవారం అమిత్ షా మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థిని లక్ష్యంగా చేసుకుని సల్వా జుడుంపై సుదర్శన్‌రెడ్డి తీర్పు వామపక్ష తీవ్రవాదాన్ని బలోపేతం చేసిందని ఆరోపించారు. సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి సహాయం చేసిన వ్యక్తి అని, ఆయన సల్వా జూడం తీర్పు ఇచ్చారన్నారు. సల్వా జూడం తీర్పు ఇవ్వకపోతే, 2020 నాటికి నక్సల్ ఉగ్రవాదం అంతమై ఉండేదని, సల్వా జూడం తీర్పు ఇచ్చిన భావజాలం నుండి ప్రేరణ పొందిన వ్యక్తి ఆయన అని అమిత్ షా అన్నారు. కాగా, కోయా కమాండోలు లేదా సల్వా జూడం అని ప్రసిద్ధి చెందిన గిరిజన యువకులను మావోయిస్టు తిరుగుబాటుదారులతో పోరాడటానికి ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడం చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన జస్టిస్ రెడ్డి రాసిన 2011 సుప్రీంకోర్టు తీర్పును హోంమంత్రి ప్రస్తావిస్తున్నారు. ఎస్‌పిఒలను వెంటనే నిరాయుధులను చేయాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను ఎదుర్కోవడానికి సుదర్శన్‌రెడ్డి సిద్ధంగా ఉన్న సమయంలో అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేయడం గమనార్హం. సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి అధికారికంగా ప్రకటించింది.

## యూరియా అందలేదు (మొదటి పేజీ తరువాయి)

పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే ఆర్ఎఫ్‌సిఎల్ నుండి గాని, ఎన్ఎఫ్‌సిఎల్ నుండి గాని రాష్ట్రానికి పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరివరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని మంత్రి అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

**ఆందోళన వద్దు : మంత్రి శ్రీధర్ బాబు**

రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు తమ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పని చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడొద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు.

సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్ జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష పార్టీలు, శక్తుల ఐక్యతకు కృషి చేసిన సురవరం

**న్యూఢిల్లీ/హైదరాబాద్ :** కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మతతత్వం, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేసింది. సిపిఐ అత్యుత్తమ నాయకులలో ఒకరైన సురవరం వామపక్ష పార్టీలు, శక్తుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడానికి ఆ చేసిన కృషి గుర్తుండిపోతుందని తెలిపింది.కార్మికవర్గం,అణచివేతకు గురైన వారికోసం పోరాడిన జీవితకాల పోరాట యోధుడు సుధాకర్ రెడ్డి అని, న్యాయం, సమానత్వం, సోషలిజంఆదర్శాలకు తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొంది. ఈ మేరకు సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనను విడుదల చేసింది.

కర్నూలు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా తన కార్యకలాపాల మొదలు, యువత, విద్యార్థి చారిత్రాత్మక పోరాటాలలోఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌లకు నాయకత్వం వహించడం వరకు, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక పరివర్తనకు సురవరం అచంచలమైన నిబద్ధతను ప్రదర్శించారని కొనియాడింది. నల్లగొండ నుండి రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా, కామ్రేడ్ సుధాకర్‌రెడ్డి కార్మికుల హక్కుల నుండి వ్యవసాయ సంక్షోభం వరకు అనేక అంశాలపై మాట్లాడేందుకు తన సమగ్రత, శాసన అంతర్దృష్టితో ప్రత్యేకంగా నిలిచారని పేర్కొంది. క్షేత్రస్థాయిలో ఆయన శక్తివంతమైన ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపింది. సురవరం సతీమణికి, కుటుంబానికి సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో హృదయపూర్వక సంతాపం తెలియజేసింది.

**కమ్యూనిస్టు యోధునికి నివాళి : సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య**

సురవరం సుధాకర్ రెడ్డి ఇక లేరు అనే వార్త దిగ్భ్రాంతి కలిగించిందని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. విజయవాడలో జరిగిన సిపిఐ 24వ మహాసభ సందర్భంగా ఆయనను చివరి సారిగా కలిసానని,2020లో జరిగిన బిహార్ ఎన్నికలలో తమ పార్టీ సాధించిన విజయాలను ఆయన కొనియాడారని గుర్తు చేసారు. కమ్యూనిస్టు యోధుడికి నివాళి అని 'ఎక్స్'లో సంతాప సందేశాన్ని పోస్ట్ చేశారు.

**కార్యకర్తలను ఉత్తేజపరచడంలో మేటి : మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య**

సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి అస్తమయం వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ(ఎం) సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌ఏ పాటూరి రామయ్య అన్నారు. ఆయనతో అనేక సందర్భాల్లో పరిచయం ఉందని, 1978–79లో రాష్ట్రవ్యాప్తంగా ఐక్య భూపోరాటాల సందర్భంగా తామిద్దరం కలిసి ఉద్యమించామని ఒకప్రకటనలో గుర్తు చేశారు. ప్రజాసమస్యల పోరాడటంలో సురవరం రాజీపడలేదన్నారు. ఆయనతో అనేక జ్ఞాపకాలు ఉన్నాయని తెలిపారు. అవీ గుర్తుకొస్తుంటే దుఃఖం వస్తున్నదని చెప్పారు. 'సురవరం మితభాషి, సాత్వికుడు. కార్యకర్తలను ఉత్తేజపరచడంలో ఆయన మేటి' అని కొనియాడారు. అలాంటి నాయకుడు లేకపోతే ప్రజా ఉద్యమాలకు నష్టం జరుగుతుందని తెలిపారు.

**నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడు సురవరం : కేంద్ర మంత్రి బండి సంజయ్**

'సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి మరణం బాధాకరం. సౌమ్యుడు, మృధుస్వభావి, అందరితో కలిసి మెలిసి ఉంటూ నమ్మిన సిద్దాంతం కోసం జీవితాంతం పని చేసిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి. నిరంతరం పేదల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడు. తెలంగాణకు చెందిన సురవరం సుధాకర్ రెడ్డి సామాన్య కార్యకర్త స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి గా పనిచేసి గుర్తింపు పొందడం గొప్ప విషయం. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.సురవరం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నా' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

**సమాజం, పేద,బడుగు,బలహీనవర్గాల కోసం పనిచేసిన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు సమాజం, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేసిన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. సురవరం 'అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించింది. తెలుగు వ్యక్తి సిపిఐ జాతీయ పార్టీకి నాయకత్వం వహించారు. ఉన్నత స్థానానికి ఎదిగి గుర్తింపు పొందారు. సౌమ్యునిడి గా, అందరితో కలిసి మెలిసి ఉండేవారు. గొప్ప మేధావి. సురవరం మరణం తెలుగు ప్రజలకు తీరనిలోటు' అని రాంచందర్‌రావు తెలిపారు.

**సురవరం మరణం ప్రజాస్వామ్య హక్కులకు, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు : జాన్‌వెస్లీ**

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యులుగా పని చేసిన కమ్యూనిస్టు అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి మరణం పట్ల సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేంది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి వామపక్షాల ఐక్యత కోసం కృషి చేసిన నాయకుడని, రెండుసార్లు పార్లమెంట్ సభ్యులుగా శ్రామికవర్గాల పక్షాన పోరాటం చేశారని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ గుర్తు చేశారు. విద్యార్థిదశ నుంచే ప్రజల తరపున, ప్రజాస్వామ్య హక్కుల కోసం, వర్గ పోరాటాలను ముందుకు నడిపేందుకు తీవ్రమైన కృషి చేశారన్నారు.

**ఎన్నో ప్రజాపోరాటాలు, ఉద్యమాలు చేసిన నాయకుడు సురవరం : మంత్రి పొన్నం**

సిపిఐ అగ్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఒక కొండ్రవుపల్లి అనే మారుమూల పల్లెలో జన్మించి, సిపిఐ జాతీయ స్థాయి నాయకునిగా ఎదిగారని, ఎన్నో ప్రజా పోరాటాలు , ఉద్యమాలు చేశారని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.

**అసామాన్య కమ్యూనిస్టు సువరం సుధాకర్ రెడ్డి : మంత్రి సీతక్క**

సిపిఐ అగ్ర నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిత్యం ప్రజా సంక్షేమం కాంక్షించిన సైద్ధాంతిక నిబద్ధుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన కన్ను మూయడం వాపక్షాలకు, ప్రజాస్వామ్య వాదులకు తీరని లోటుగా అభివర్ణించారు. కొండ్రవుపల్లి వంటి మారుమూల గ్రామం నుండి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన సుధాకర్ రెడ్డి అనేబుక ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నడిపిన అసమాన్య కమ్యూనిస్టు నాయకుడని సీతక్క ఈ సందర్భంగా స్మరించారు.

**కమ్యూనిస్టు, బలహీన,బడుగు వర్గాలకు తీరని లోటు: చిన్నారెడ్డి**

సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి, బలహీన, బడుగు వర్గాలకు తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు చిన్నారెడ్డి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

**సురవరం పాత్ర స్మరణీయం : ఎపి మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి**

రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి సురవరం సుధాకర్ రెడ్డి నిర్వహించిన పాత్ర ఎల్లప్పుడూ స్మరణీయమేనని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

**సురవరం సేవలు చిరస్మరణీయం: ఎపిపిసిసి చీఫ్ షర్మిళ**

సిపిఐ అగ్రనేత, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం అత్యంత విచారకరమని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అన్నారు. కమ్యూనిస్టు యోధుడిగా ప్రజాసేవలో ఆయన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు.

### లోక్‌సభ స్పీకర్ సంతాపం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నల్లగొండ మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి మరణించారనే వార్త బాధ కలిగించిందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ఆయన 12, 14వ లోక్‌సభకు ఎన్నికైన విషయాన్ని గుర్తు చేస్తూ స్పీకర్ కార్యాలయం 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ పెట్టింది.

## ఉపాధ్యాయుడే కుట్రదారుడు (మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులను పరామర్శించారు. జరిగిన విషయం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో నివ్వరపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉపాధ్యాయుల మధ్య గొడవతో సైన్స్ ఉపాధ్యాయుడు రాజేందర్ దగ్గ సిరప్ లో మోనో పురుగుల మందు ను విద్యార్థులు సేవించే వాటర్ ట్యాంకులో కలపడంతో విద్యార్థులు ఆ నీటిని సేవించడంతో అస్వస్థతకు గురై వాంతులు విరోచనాలు ఆసుపత్రిలో చేరడం జరిగింది. హాస్టల్ విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడటం తో జరిగిన విషయాన్ని విద్యార్థులు ఎమ్మెల్యేకువివరించడంతో అసలు విషయం బయటపడింది. ఇదిలా ఉంటే సైన్స్ బోధించే ఉపాధ్యాయుడు వాటర్ ట్యాంకులు మోనో మందును కలుపుతుండగా చూసిన విద్యార్థులను సైతం ఉపాధ్యాయుడు బెదిరింపులకు గురిచేసి ఎవరితో చెప్పకూడదని వారిని బెదిరించిన విషయాన్ని ఎమ్మెల్యే కు వివరించగా అసలు జరిగిన విషయం బయటపడింది. ఉపాధ్యాయుల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు విద్యార్థుల కు ప్రాణ సంకటంగా మారింది. మొన్న మొగుళ్ళపల్లి మండలం కొరికిశాలలో కస్తూర్బా రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలో కూడా ఎస్ ఓ ఉపాధ్యాయులు మధ్య విభాగాలే కారణమని తెలుస్తుంది. మునుపేన్నడు లేనివిధంగా ఉపాధ్యాయుల మధ్య విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. అభం శుభం తెలియని విద్యార్థుల ప్రాణాలతో ఉపాధ్యాయులు ఎస్వోలు అంతర్గత గొడవలు విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి.

**పోలీస్ కేసులు నమోదు చేస్తాం : ఎమ్మెల్యే గండ్ర**

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న అనేక విషయాల ను వెల్లడించారు. ఉపాధ్యాయులు తమను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు.

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారిన పేద కుటుంబాల విద్యార్థులను తల్లితండ్రులు చదివించుకోవాలన్న ఉద్దేశ్యంతో వసతి గృహాల్లో ఉంచుతున్నారని, పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మొగుల్లపల్లి మండలంలోని కొరికిషాల కెజిబివి పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఎస్వో విభేదాల కారణంగా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడితోపాటు ముగ్గురిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్**

మంచినీటిలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రజాభిమానం చూరగొన్న మహానేత (మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాన్ని ఇటీవల సురవరం సుధాకర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఫోటోకు ఇంత తొందరగా పూల మాల వేసే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి అన్ని వర్గాలకూ, ప్రాంతాలకూ, రాజకీయ పార్టీలకూ అత్యంత ఇష్టమైన నాయకుడని, ఉభయ తెలుగు రాష్ట్రాలకు అత్యంత ఇష్టమైన కొద్ది మందిలో సురవరం ఒకరని కొనియాడారు.

అన్ని వర్గాల అభిమానం, సిపిఐ, సిపిఐ(ఎం), కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్‌తో పాటు బిజెపి నాయకులు సురవరం పట్ల అత్యంత ప్రేమను వ్యక్తం చేశారన్నారు. సురవరం లాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి బాటలోనే నడుస్తూ, ఆయన వదిలివెళ్లిన వారసత్వాన్ని తాము కొనసాగిస్తామన్నారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువజన, విద్యార్థి, ఉద్యమాలు మొదలు సిపిఐ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయికి ఆయన ఎదిగారని, ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉన్న వ్యక్తి సురవరం అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డిది నిక్కచ్చికగా చెప్పే మనస్తత్వమని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సురవరం ప్రధాన పాత్రను పోషించారని, ఎంతో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. వామపక్షాలు ఒక వేదిక పైకి వస్తే దేశంలోనే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని, వామపక్ష, ప్రజాతంత్ర, ప్రగతిశీల ఉద్యమాలను నిర్వహించాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్‌రెడ్డి 2015 సంవత్సరంలోనే రాజకీయ తీర్మానం చేశారని చాడ గుర్తు చేశారు.

సిపిఐని బలోపేతం చేయడమే సురవరం సుధాకర్‌రెడ్డికి ఇచ్చే నివాళి అని అన్నారు. ఒనెల్లికంటి సత్యం మాట్లాడుతూ సువరం సుధాకర్ రెడ్డి పేద వర్గాల హక్కుల కోసం, దేశంలోని వామపక్ష ఉద్యమాలతో పాటు కార్మిక, రైతు, అణగారిన వర్గాల, సామాజిక ఉద్యమాలను నిర్వహించిన మేధావి అని కొనియాడారు. నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని పాదయాత్ర నిర్వహించారని, పార్లమెంట్‌లో కార్మిక, రైతాంగ చట్టాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు.

ఎస్.వి. సత్యనారాయణ, మాజీ ఉపకులపతి, శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం; కందిమళ్ల ప్రతాప రెడ్డి, కార్యదర్శి, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్; ఏటుకూరి ప్రసాద్, నవచేతన పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు సురవరం సుధాకరరెడ్డికి నివాళులు అర్పిం చారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## వాట్సాప్, ఇ–మెయిల్ ఆధారంగా ఎస్‌సి, ఎస్‌టి కేసు వర్తించదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** వాట్సాప్, ఈమెయిల్‌లో మెసేజుల్లోని ఆరోపణలను ఆధారంగా చేసుకుని ఎస్‌సి, ఎస్‌టి కేసు పెట్టడానికి వీల్లేదని హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. నాలుగు గోడల మధ్య జరిగిన సంఘటనల కిందకే వస్తుందని తెలిపింది. బహిరంగ ప్రకారం బహిరంగ ప్రదేశాల్లోనే కులం పేరుతో దూషించినా, ఘటనలు జరిగినప్పుడు మాత్రమే ఆ చట్టం వర్తిస్తుందని తెలిపింది. వాట్సాప్, మెయిల్స్‌లోని మెసేజ్‌ల మేరకు తమపై ఎస్‌సి, ఎస్‌టి కేసును పెట్టడాన్ని హైదరాబాద్‌కు చెందిన నిరుపమ, ఆమె తండ్రి అనుపమ బాబు పిటిషన్లు వేయగా జస్టిస్ వేణుగోపాల్ విచారించారు. ఎస్సీ కులానికి చెందిన క్రాంతికిరణ్ పిటిషనర్ నిరుపమను రెండో వివాహం చేసుకున్నారని, తర్వాత గొడవలు రావడంతో అంగీకారంతో విడిపోయారని లాయర్ చెప్పారు. అప్పటికే వాట్సాప్, మెయిల్స్‌లో ఉన్న మెసేజ్‌లను ఆధారంగా చేసుకుని ఎస్‌సి, ఎస్‌టి కేసు పెట్టడం అన్యాయమని చెప్పారు.

# అణగారిన వర్గాల ఉద్యమాలకు తీరని లోటు

## సురవరం సుధాకర్ రెడ్డికి పలువురు, ప్రజాసంఘాల సంతాపం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిపిఐ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు, అనేక సామాజిక, అణగారిన వర్గాల ఉద్యమాలకు తీరని లోటు అని పలువురు అన్నారు. ఆయన మరణం పట్ల తమ సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. '1988–89 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంసిపిఐ(యు)తో కలిసి వామపక్ష ప్రజా తంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ఏర్పాటులో సిపిఐ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, ఎల్‌డిఎఫ్‌ను బలోపేతానికి కృషి చేశారని' ఎంసిపిఐ(యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, ఎంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ గుర్తు చేశారు. ఒక్కొక్కరుగా త్యాగాల తరం వెళ్ళిపోతుందని, ఆ త్యాగాల తరం స్ఫూర్తితో నేటి తరం పీడిత ప్రజా ఉద్యమాల పక్షాన నిలబడటమే కామ్రేడ్ సురవరం ఆశయాలకు అంకితం కావడమన్నారు.

'పార్లమెంటులో కార్మికవర్గం పక్షాన పోరాటాలను,ఉద్యమాలను చేసిన మానవతావాది సురవరం లేని లోటు తీర్చలేనిదని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ అన్నారు.

'సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశం, రాష్ట్రంలోని గిరిజనులకు, సిపిఐకి తీరని లోటు అని అఖిలభారత ఆదివాసీ మహాసభ మాజీ గౌరవ అధ్యక్షులు, జాతీయ కంట్రోల్ కమిషన్ మాజీ కార్యదర్శి చిత్తరంజన్ బక్షి, జాతీయ కార్యదర్శి, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్. అన్నారు.' సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు తీరనిదని ఇప్సో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కెవిఎల్ అన్నారు. 'సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం, ఆయన పోరాట చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ లో ఉద్యమిస్తామని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు'

'సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐకి, ప్రజా, కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని తెలంగాణ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.పద్మాకర్,అధ్యక్షుడు ఎస్.బాబు, ప్రధాన కార్యదర్శి ఇ.వెంకన్నఅన్నారు.

'సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారత శ్రామిక వర్గాలకు తీరని లోటు' అని తెలంగాణ అధ్యయన వేదిక వనస్థలిపురం సమన్వయకర్త కట్టా భగవంత రెడ్డి, ప్రతినిధులు జి.అనసూయ, మల్లయ్య ,బాలచందర్, గోవర్ధన్, కేశవరావు ,జగన్మోహన్ రెడ్డి, జగన్మోహన్ అన్నారు.

**తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు**

''సిపిఐ అగ్ర నాయకులు, పార్లమెంట్ మాజీ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం ఎంతో బాధాకరం. వారి ప్రజాసేవా, ఉద్యమ పంథా చిరస్మరణీయం. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి. సురవరం ఆత్మకు శాంతి చేకూరాలి'' అని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సురవరం మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి అన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని, ఆయన మరణించినప్పటికీ ఆయన ఆదర్శాలు జీవిస్తాయని, ప్రజా పోరాటాల్లో వారు రెడ్‌స్టార్‌గా వెలిగారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐకి,తెలంగాణ సమాజానికి తీరని లోటు అని, ఎంపి రవి చంద్ర అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డితో తనకు గత 50 ఏళ్లుగా ఉన్న పరిచయమని, ఆయన గొప్ప దేశభక్తుడని, శ్రమజీవుల పక్షపాతి. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా, సమర్థంగా మాట్లాడేవారని మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ గుర్తు చేశారు. 'సురవరం సుధాకర్ రెడ్డి మరణం యావత్ దేశానికి తీరని లోటు అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. 'మార్క్సిస్టు నేతగా అనేక పోరాటాల్లో సురవరం సుధాకర్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారని, సురవరం మరణం పేదలు, కార్మిక వర్గాలకు తీరని లోటు అని డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు.



హైదరాబాద్ కేర్ ఆస్పత్రిలోని సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సురవరం సుధాకర్‌రెడ్డికి నివాళ్లు అర్పించి, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



### సిఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో...

చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (సి.ఆర్ ఫౌండేషన్) గౌరవ సలహాదారు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డికి హైదరాబాద్, కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో శనివారం నివాళులర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సి.ఆర్.ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి చెన్న కేశవరావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోశ్యభట్ల కల్పన, వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు డాక్టర్ మండవ గోపీచంద్, తమ్మారెడ్డి తాన్య, ఎన్.రాజేంద్రరావు, మహిళా సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు వి.లలిత, సీనియర్ పాత్రికేయులు డాక్టర్. ఎబికె ప్రసాద్, సీనియర్ వైద్యురాలు డాక్టర్ ప్రతిభ, సిపిఐ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ, శేర్‌లింగంపల్లి మహిళా మండలి కార్యదర్శి వరలక్ష్మి , విశ్రాంత సైంటిస్ట్ మల్లంపాటి వెంకటేశ్వరరావు, వృద్ధాశ్రమ మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు తదితరులు సురవరంకు పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.

### నల్లగొండ, రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి సురవరం కృషి చేశారు: కోదండరెడ్డి

నల్లగొండ ఎంపిగా సురవరం సుధాకర్ రెడ్డి నల్లగొండ, రంగా రెడ్డి జిల్లాల అభివృద్ధికి కృషి చేశారని రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి మరణం సిపిఐ,కాంగ్రెస్ పార్టీకి బాధాకరమన్నారు.



గిరిప్రసాద్ భవన్‌లో...

నాగోల్ బండ్లగూడలోని గిరిప్రసాద్ భవన్‌లో సురవరం సుధాకరరెడ్డికి నవచేతన విజ్ఞాన సమితి నివాళి అర్పించింది. విజ్ఞాన సమితి అధ్యక్షులు పల్లా వెంకట్‌రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్‌రావు, కార్యదర్శి బివిఎస్ఆర్ మోహన్‌రెడ్డి, ప్రజాపక్షం ఎడిటర్ మక్కెన సుబ్బారావు తదితరులు సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్చకులు, ఇవొలకు పదోన్నతులు

## ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు మంత్రి కృషితో పరిష్కారం

## అర్చకులకు మెడికల్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేవాదాయ శాఖలో ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆలయాల అర్చకులు, ఇవొలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో దేవాదాయ శాఖ పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ పదోన్నతి పొందిన అర్చకులు, ఇవొలకు ఆర్డర్ కాపీలను అందజేశారు. వివిధ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చక, సిబ్బందికి జీవో ఎంఎస్.నం.261 ప్రకారం 14 వేదపారాయణం చేసేవారికి గ్రేడ్3 నుంచి2, గ్రేడ్2 నుంచి ఒకటి, 2పోస్టులు మొత్తం 16 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. వీరికి మంత్రి ఉత్తర్వులు అందజేశారు. ఈఓ గ్రేడ్ 3 నుంచి ఈఓ గ్రేడ్ 2 ఇద్దరు, మోఫిసిల్ సీనియర్ అసిస్టెంట్ నుంచి ఈఓ గ్రేడ్ 2 ఒకటి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నుంచి కన్వర్షన్ ఆఫ్ సర్వీసెస్ కింద ముగ్గురు అభ్యర్థులకు ఈఓ గ్రేడ్3గా మంత్రి సురేఖ ఉత్తర్వులను అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ క్యాటగిరిలో పదోన్నతులు పొందాల్సిన ఫీడర్ క్యాటగిరీస్ అయిన ఈఓ గ్రేడ్ I, మోఫిసిల్ సూపరిండెంట్స్, ప్రముఖ దేవాలయాల్లోని ఏఈఓల సీనియారిటీలు వివిధ కారణాలతో ఆగిపోగా.. ప్రభుత్వం సమీక్షించేందకు ఉత్తర్వులు జారీ చేసింది. డిపార్ట్‌మెంటల్ పదోన్నతులను త్వరితగతిన పరిష్కరించడానికి డిపార్టుమెంటు సిబ్బందితో పాటు... జీఏడీలో పనిచేసిన అనుభవం ఉన్న విశ్రాంత ఉద్యోగులతో కమిటీ వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు డైరెక్టర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఏడీసీ శ్రీనివాసరావు, జాయింట్ కమిషనర్ రామకృష్ణరావు, డిప్యూటీ కమిషనర్ వినోద్ కుమార్, కృష్ణప్రసాద్, వెంకశ్ తదితరులు పాల్గొన్నారు.

**అర్చకులకు మెడికల్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్..**

దేవాదాయ శాఖలోని ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పదవీ విరమణ చేసిన అర్చక, ఇతర ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.4.00 లక్షల నుంచి రూ.8.00 లక్షలకు పెంచడానికి, హౌసింగ్ లోన్‌లో రూ.10 లక్షల వరకు బ్యాంకు వడ్డీ, ఇతర సౌకర్యాలు అర్చక సంక్షేమ నిధి ద్వారా లబ్ధి చేకూర్చేందుకు మంత్రి సురేఖ ప్రత్యేకంగా కృషి చేశారు. దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఇతర సిబ్బంది నలుగురికి మెడికల్ రీయంబర్స్‌మెంటు ప్రొసిడింగ్స్ అందజేశారు.

**10 ఆలయాల అభివృద్ధికి చర్యలు..**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బంగారు గోపురం మొదలుకొని దేవాదాయశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి సురేఖ ఎండోమెంట్ డైరెక్టర్ వెంకటరావును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 10 పెద్ద దేవాలయాల అధివృద్ధి కోసం భక్తులకు మెరుగైన వసతుల కల్పించేందుకు మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.



**మంత్రి సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు : జ్యోతిచంద్ర శర్మ**

చాలా సంవత్సరాలు పెండింగులో ఉన్న మా అర్చకులు, ఈవోల సమస్యను పరిష్కరించిందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. మేము ఈ పదోన్నతుల కోసం ఏండ్లుగా తిరిగినా కాలేదు. కానీ, మంత్రి స్వయంగా ఈ విషయాన్ని ప్రత్యేక చొరవతో ముందుకు తీసుకెళ్ళారు. అందుకు మాకు సంతోషంగా ఉన్నది. ఇందుకు గానూ మంత్రి సురేఖకి ఆ భగవంతుడి ఆశీస్సులుంటాయి.

# పసిప్రాయం నుండే క్రీడా ఆసక్తి

## మంత్రి వాకిటి శ్రీహరి.. జాతీయ క్రీడా ఉత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పసిప్రాయం నుండే పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాటికి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి తొమ్మిది రోజులపాటు జరిగే జాతీయ క్రీడ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్ననాటి నుండే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం వారిని మైదానాల వైపు ప్రోత్సహించడం కుటుంబాలకు మాత్రమే కాకుండా దేశానికి సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ఆయన అన్నారు. మొక్కై వంగనిది మానై వంగదు అనే సామెత మాదిరిగా పసిప్రాయం నుండే క్రీడల్లో పట్ల శిక్షణ పొందిన విద్యార్థులు క్రీడల్లో విజయాలు సాధించడమే కాకుండా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దబడతారని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో దేశంలో ఏ రాష్ట్రము నిర్వహించనంత ఘనంగా జాతీయ క్రీడ ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, జాతీయ క్రీడా దినోత్సవం అని ఒక్క రోజుకే పరిమితం చేయకుండా తొమ్మిది రోజుల పాటు వివిధ వర్గాలను క్రీడల్లో భాగస్వామ్యం చేసే విధంగా అన్ని వయసుల వారికి వర్గాల వారికి వినూత్న కార్యక్రమాలు రూపొందించామని ఆయన అన్నారు. కేవలం హైదరాబాద్ నగరానికే కాకుండా జిల్లా కేంద్రాల్లో వివిధ విద్యాసంస్థల్లో ఈ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ అనిత, పిఆర్ఒ కాలేరు సురేష్, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ మధు, ఫ్యూచర్ ఒలంపియన్ నిర్వాహకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

No. G2/967/2025 Dt: 16.07.2025
Gaz. No. 115/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని గంగారం గ్రామము వద్ద ప్యాకేజి నెం.29 మార్కేండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ మైనర్ 1ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. 6.23 1/2 గుంటలు / సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కేండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ మైనర్ 1ఆర్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు 6.23 1/2 గు. భూమి మార్కేండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ మైనర్ 1ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: గంగారం మండలం: బిజినపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. నం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూమి వర్గీకరణ | సేకరించవలసిన విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 480 | పట్టా | మెట్ట | 2.36 | తిరుపతయ్య తండ్రి బాలపీరు (0.03) పిట్టల రాములు తండ్రి (0.03) అలివేలు భర్త తిరుపతయ్య (0.07) కుర్మయ్య తండ్రి బాలయ్య (0.03) పర్వతాలు తండ్రి బాలయ్య (0.02) [illegible] | 487 | 467 | 454 | 62 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 397 | పట్టా | మెట్ట | 0.24 | [illegible] | 480 | 463 | VB | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 374 | పట్టా | మెట్ట | 0.14 | [illegible] | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 375 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | 374 | 376 | 370 | 398 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 372 | పట్టా | మెట్ట | 0.06 | [illegible] | | | | | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 370 | పట్టా | మెట్ట | 1.06 | [illegible] | 372 | 369 | 480 | 376 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 371 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 368 | పట్టా | మెట్ట | 0.14 | [illegible] | 480 | 365 | 364 | 367 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 363 | పట్టా | మెట్ట | 0.01 1/2 | [illegible] | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 364 | పట్టా | మెట్ట | 0.26 | [illegible] గూడూరు చిన్న నర్సింహ్మలు తండ్రి చిన్న రాములు దిడ్డి అంజనేయులు తండ్రి ఎల్లప్ప దిడ్డి చెన్నయ్య తండ్రి గంగపూరి బానాత్ లక్ష్మి భర్త అమ్రు బానాత్ అమ్రు తండ్రి రాములు దిడ్డి కుర్మయ్య తండ్రి ఎల్లయ్య | 368 | 365 | VB | 367 | లేవు | లేవు | లేవు | లేవు |
| మొత్తం: 6.23 1/2 | | | | | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి **జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టర్, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి** సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **ప్రత్యేక ఉపకలెక్టర్, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో **భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉపకలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్** నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ. సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 509/LA/PP/Advt/Pub/2025-26



**పురపాలక సంఘ కార్యాలయం :: నర్సంపేట**
జిల్లా :: వరంగల్

టెండర్ నోటీసు నెం. ఇ1/238/2025 టెండర్ నోటీసు తేది: 23.08.2025

**1.పనుల సంఖ్య:** (1) పనులు సంఖ్య, **2. పనుల విలువ:** రూ.4 లక్షలు మున్సిపల్ సాదరణ నిధులు, **3. టెండర్ డాక్యుమెంట్లు లభించు తేదీలు:** 26-08-2025 (ఉ:10.30గం. నుండి 29-8-2025 (ఉ:10.30గం) గం.వరకు, **4. టెండర్లు స్వీకరించు తేది, సమయము:** 26-08-2025 ఉ: 10:30 నుండి 29-08-2025 ఉ: 10:30 గం. వరకు, **5. టెండర్లు తెరుచు తేది:** 29-08-2025 (ఉ:10.30గం.) గంటలకు, మిగతా వివరాలకు టెండర్. తెలంగాణ జీఓవి.ఇన్ వెబ్ సైట్ లో చూడగలరు.

సం/- కమీషనర్ పురపాలక సంఘం, నర్సంపేట
DIPR R.O. No. : 6985-PP/CL/ADVT/1/2025-26, Date: 23-08-2025



**పురపాలక సంఘం కార్యాలయము, తెల్లాపూర్**
సంగారెడ్డి జిల్లా

నోటీసు నెం. ఇ1/22/2025-26, కొటేషన్ నోటీస్ తేది: 23.08.2025

1) తెల్లాపూర్ మున్సిపాలిటీ, సంగారెడ్డి జిల్లా కొటేషన్ నోటీస్ నం. ఇ1/22/2025-26, తేది:23.08.2025, ద్వారా తెల్లాపూర్ పురపాలక సంఘంకు 1) Tree Design Arch with park name letters with Tree Trunk in MS hallow with bending of branches, 2) Elevation view on column with artificial lawn and vertical MS hallow tubes, 3) Supply, Delivery and Installation of Computer accessories కొరకు కొటేషన్ కోరబడుతున్నవి. **కొటేషన్ స్వీకరణకు చివరి తేది:** 26.08.2025, సా.3.30గం.వరకు. అదే విధముగా పూర్తి వివరములకు కమిషనర్ తెల్లాపూర్ 8712693461 ను సంప్రదించగలరు.

సం/- మున్సిపల్ కమిషనర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ
DIPR R.O. No. : 7041-PP/CL/ADVT/1/2025-26, Date: 23-08-2025



**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
మూసాపేట్ సర్కిల్-23

NIT No. 25/GHMC/MPT/EE/2025-26 టెండర్ ప్రకటన

**పని పేరు:** సిసి రోడ్ & యుజిడి, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** 25.08.2025న ఉ.10.30గం.ల నుండి 03.09.2025న ఉ.10.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** శ్రీ ఇ.యు.రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ సర్కిల్-23. సెల్: 9949994029. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ సర్కిల్-23.
DIPR R.O. No. : 6975-PP/CL/ADVT/1/2025-26, Date: 23-08-2025



**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
మూసాపేట్ సర్కిల్-23

NIT No. 26/GHMC/MPT/EE/2025-26 టెండర్ ప్రకటన

**పని పేరు:** ఇతర పనులు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** 26.08.2025న ఉ.10.30గం.ల నుండి 04.09.2025న ఉ.10.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** శ్రీ ఇ.యు.రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ సర్కిల్-23. సెల్: 9949994029. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ సర్కిల్-23.
DIPR R.O. No. : 6965-PP/CL/ADVT/1/2025-26, Date: 23-08-2025

## ప్రమాదవశాత్తు కత్తువాలో పడి రైతు మృతి

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** ప్రమాదవశాత్తు కాలుజారి రైతు కత్తువాలో పడి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని బిక్కుమళ్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బిక్కుమళ్ల గ్రామానికి చెందిన కప్పల అంజయ్య (73) తన వ్యవసాయ క్షేత్రంలో కొలిశెట్టి రాజయ్య కత్తువాలో బోరు బయటకు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడటంతో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



## ఆత్మస్థైర్యంతో శాంతి భద్రతలను కాపాడాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** మహిళా పోలీసు సిబ్బంది, పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి విధులు నిర్వర్తించే సమయంలో వారికి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు గాను వారిలో ఆత్మ విశ్వాసం, ధైర్య కలిగించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో వారం రోజుల పాటు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ఇవ్వడం జరిగింది. శనివారం ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో నిత్యం అనేక రకాల విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, బ్లూ కోల్ట్స్, నైట్ పెట్రోలింగ్,బందోబస్తులు, డ్రంక్ అండ్ డ్రైవ్, నేరస్థులను పట్టుబడి చేయడం లాంటి విధులు నిర్వర్తించాల్సి వస్తుందని ఈ క్రమంలో అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.అలాంటప్పుడు మహిళా సిబ్బంది ధైర్యంగా ఎదుర్కొనుటకు ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ శిక్షణ ద్వారా వారిలో ఆత్మస్థైర్యం కలిగి నేర నియంత్రణ,శాంతి భద్రతలు పరిరక్షణకు అన్ని రకాల విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలని గిందన్నారు. ఏఎస్పీ మౌనిక, ఎస్బి సిఐ రాము, మహిళా పోలీసు స్టేషన్ సీఐ కరుణాకర్,ఆర్.ఐ సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధికి నిలువుటద్దం.... కాంగ్రెస్ పాలన

భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నార్కెట్‌పల్లి నుండి మాండ్ర వరకు రూ. 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శనివారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ ను ఏర్పాటు చేశామని, నార్కెట్పల్లి చెరువును ఆహ్లాద వాతావరణంగా తయారు చేయడానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించనున్నారు. అనంతరం ఎంపి చామల మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీల అలసత్వం వల్లనే నేడు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బతాలు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఒ అధికారి, స్థానిక వైద్యాధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సుధాకర్‌రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**ప్రజాపక్షం/యాదాద్రి :** సిపిఐ అగ్ర నాయకులు సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ పార్లమెంటేరియన్ నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి, భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సిపిఐ కార్యాలయం ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జెండాను అవనతం చేశారు. అనంతరం జిల్లా కార్యాలయం , వినాయక చౌరస్తాలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడారు. ఈ నివాళి కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బంది జంగమ్మ, ఎండి ఇమ్రాన్, ఏశాల అశోక్, బిఎస్పీ రాష్ట్ర నాయకులు బబ్బు రామచంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శులు గాదెగాని మాణిక్యం, కల్లెపల్లి మహేందర్ పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఉత్సవాలు :డీఎస్పి




**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి సూచించారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉద్దేశించి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం శనివారం శాంతి సంఘం సభ్యులతో, గణేష్ నిర్వాహకులతో పట్టణంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో శాంతి సంఘ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నల్లగొండ పట్టణ ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అదేవిధంగా గణేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.గణేష్ ఏర్పాటు వివరాలను విధిగా ఆన్లైన్ చేసుకోవాలని, గణేష్ మండపం వద్ద మైక్ సెట్ ల సౌండ్ వల్ల ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మయ్య, వన్ టౌన్ ఎస్ఐ గోపాలరావు, టూ టౌన్ ఎస్ఐ సైదులు, రూరల్ ఎస్ఐ సైదాబాబు, మున్సిపల్ కమిషనర్ , గ్రంథాలయ ఛైర్మెన్ హాఫీజ్ ఖాన్, అబ్బగోని రమేష్, లక్ష్మయ్య, ఖలీం, హాశం , వీరెల్లి చంద్ర శేఖర్, కర్నాటి యాదగిరి, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేటలోఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట రైల్వే స్టేషన్‌లో గతంలో మాదిరిగతా ప్రధాన రైళ్లు నారాయణాద్రి, పల్నాడు, డెల్టా, ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపి పరిసర మండల ప్రాంత ప్రయాణీకుల సమస్య తీర్చాలని సీపీఎం ఆధ్వర్యంలో రామన్నపేటకు విచ్చేసిన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట రైల్వే స్టేషన్‌లో ఇక్కడి ప్రాంత ప్రజలు అదేవిధంగా చౌటుప్పల్, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్ పరిసర మండలాల ప్రజలు కేంద్రంగా చిరు వ్యాపారులు, ఉద్యోగస్తులు చేనేత కార్మికులు నిత్యం రైళ్లలో ప్రయాణిస్తూ ఉండే వారిని కరోనా సమయంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపివేయడంతో వాటిని పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి చొరవ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీకి భూములిచ్చేది లేదు

భూ సర్వేను అడ్డుకున్న రైతులు

ప్రభుత్వం ప్రతిపాదనను మార్చుకోవాలి

సర్వేనంబర్ 1041 రైతులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్‌లో నిర్మించతలచిన అగ్రికల్చరల్ యూనివర్సిటీకి తమ భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేదే లేదని హుజూర్‌నగర్‌లోని సర్వే నంబర్ 1041లోని రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. తెలంగాణ రాష్ట్ర భారీనీటిపారుదల,ఆహార,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి హుజూర్‌నగర్‌కు అగ్రికల్చరల్ యూనివర్సిటీని మంజూరీ చేయించిన విషయం విధితమే. కానీ ఆ యూనివర్సిటీని నిర్మించేందుకు కావాల్సిన భూములు ఇచ్చేందుకు రైతులు సుముకంగా లేరు. మొదటగా మండల పరిధిలోని బూరుగడ్డలో యూనివర్సిటీని నిర్మించాలని అధికారులు భూమి సర్వే కూడా చేపట్టడం జరిగింది. సర్వేకి వెళ్ళిన అధికారులకు రైతులు తమ భూములు ఇవ్వం అంటే ఇవ్వమని గట్టిగానే చెప్పారు. ఆతర్వాత మళ్ళీ హుజూర్‌నగర్ లోని మగ్దుంనగర్ పరిసరాలలో ఉన్నటువంటి సర్వే నంబర్ 1041లో యూనివర్సిటీని నిర్మించేందుకు అధికారులు సుమారు 273 ఎకరాలను గుర్తించారు. ఆ 273 ఎకరాలలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న సుమారు 300 మంది సన్నచిన్న కారు రైతులు శనివారం హుజూర్‌నగర్ ఆర్‌డీఓ కార్యాలయం ముందు తీవ్ర ఆందోళనకు దిగారు. అంతకు ముందు సర్వే నంబర్ 1041లో భూ సర్వేకు వెళ్ళిన అధికారులను రైతులు అడ్డుకుని ప్రతిఘటించారు. గత 60 సంవత్సరాలుగా భూములలో వ్యవసాయం చేసుకుంటూ తమ జీవనం సాగిస్తున్నామని,ఇప్పుడు ఆభూములలో యూనివర్సిటీ నిర్మిస్తే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం తమ ప్రతిపాదికను మార్చుకోవాలని కోరుతూ, తమ భూములు లాక్కోవద్దంటూ రైతులు మొరపెట్టుకున్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సైబర్ నేరాల దర్యాప్తులో అవగాహనతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని జిల్లా ఎస్పి కె.నర్సింహా అన్నారు. శనివారం జిల్లా పోలీస్‌స్టేషన్‌లలో పోలీస్ సైబర్ వారియర్స్‌గా పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరాల వల్ల సమాజంలో పెరుగుతున్న ప్రమాదాన్ని వివరించారు. సైబర్ నేరాల దర్యాప్తు పద్ధతులు, డిజిటల్ ఫోరెన్సిక్, ఆధారాల సంరక్షణ, ఆన్‌లైన్ మోసాల గుర్తింపు, నివారణ, బ్యాంక్‌ల నగదు స్వాధీనం, బాధితులకు అందించు విధానాలు,నివేదిక ప్రక్రియలపై తెలియపర్చాలని, ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్‌శాఖ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై మరింత ప్రభావవంతంగా స్పందించగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. బాధితుల పట్ల సాదరంగా స్పందించాలి వారు ఫిర్యాదు చేసే స్థితిలో లేకపోతే ఫిర్యాదు ఆన్‌లైన్ నందు నమోదు చేసి ఫిర్యాదు రాసి ఇవ్వాలని సైబర్ వారియర్స్‌కు ఎస్పి సూచించారు. సైబర్ మోసానికి గురైతే 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ సెక్యూరిటి ఇన్స్‌పెక్టర్ లక్ష్మి నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రామారావు, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## ఆందోళనల నడుమ యూరియా విక్రయాలు



**ప్రజాపక్షం/వేములపల్లి:** యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగుతున్నారు వరి నాట్లు పెట్టి నెలలు గడుస్తున్న యూరియా వేయాక పంట పొలాలు పాడైపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మండలంలోని రైతులు గత నాలుగైదు రోజులుగా యూరియా కోసం బార్లు తీరిన రైతులు యూరియా అందక ఆవేదన చెందుతున్నారు ఒక లోడు వస్తే సుమారు 250 మందికి మాత్రమే అందుతుందని వేలమంది రైతులు ఎదురుచూసి నిరాశతో ఇంటి ముఖం పడుతున్నారు, ఇదెక్కడి న్యాయమని రైతులకు ఎరువులు అందించకపోతే వ్యవసాయం చేసేది ఎలా అని కంటతడి పెడుతున్నారు, తెల్లవారుజామున ప్రాథమిక సహకార సంఘం దగ్గరకు చేరుకొన్న రైతులు చీకటి పడిన తర్వాత ఇళ్లకు చేరుతున్నరూ. యూరియా తీసుకపోవాలనే వారి కళ నిరాశ గానే మిగిలిపోతుంది. గత ఐదు రోజుల క్రితం జూరియా కోసం టోకెన్ రాయించుకున్న ఐదు రోజుల క్రితం టోకెన్ రాయించుకుని ప్రతిరోజు వచ్చి పోతున్నప్పటికీ నాకు యూరియా ఇవ్వడం లేదని ఓ మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# గమ్యాన్ని చేరేంత వరకూ కష్టపడి చదవాలి

జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్యసాధనకు ప్రయత్నించాలి : కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్యసాధనకు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మాజ్యోతిరావుపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థినీలతో భోజనం చేస్తూ చదువు, ఇతర అంశాలపై అభిప్రాయాలు, తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థినీలతో మాట్లాడుతూ జీవితంలో ఏం అవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. అవినీతి రహిత సమాజాన్ని రూపొందించేందుకు సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసి ప్రభుత్వ అధికారులమవుతామని, డాక్టర్, టీచర్, సిఏ ఇండియన్ ఫారెస్టు అధికారి, జూనియర్ లెక్చరర్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవ్వాలని ఉందని కలెక్టర్‌కు విద్యార్థినీలు తెలిపారు. కలెక్టర్ విద్యార్థినిలకు కెరియర్‌పై దిశా నిర్దేశం చేస్తూ... ఒకసారి జీవితంలో ఏమీ అవ్వాలో నిర్ణయించుకున్న తర్వాత మధ్యలో మార్చుకోకూడదన్నారు. ఐటి మెడికల్, సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, టీచర్, బిజినెస్, సిఏ వంటి ఏ రంగాల్లో ఇష్టమో ఏ రంగంలో ప్రతిభ ఉందో గుర్తించి ఆదిశగా అడుగులు వేయాలని అన్నారు. 5వ తరగతి నుండి డిగ్రీ వరకు 852 మంది విద్యార్థినీలు ఇక్కడ చదువుకుంటున్నారని, డిగ్రీ విద్యార్థినీలకు ప్రత్యేకంగా కళాశాల సూర్యాపేట పట్టణం విద్యానగర్ మెట్రో హాస్పిటల్ వెనుక భాగంలో భవనంను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ భవనం పరిశీలించి మంచిగా పెయింట్స్ వేయాలని, తరగతి గదులలో లైటింగ్స్, ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్, బాత్‌రూమ్‌లు వేరు వేరుగా ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లోర్‌లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అదేశించారు. బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్‌నాయక్, ఆర్‌సిఓ స్వప్న, డిసిఓ లక్ష్మి , ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరిస్తాం



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలం రేకులగడ్డ గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఆనాటి ధరణిలో జరిగిన అవకతవకల గురించి భూ సమస్యల కోసమే కొత్తగా వచ్చిన భూ భారతి చట్టం 2025 అనుసరించి సర్వే నిర్వహించి పరిష్కారం చేస్తామని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి శనివారం అన్నారు. గ్రామ ప్రజలు అందరూ అందుబాటులో ఉండి సర్వే చేయించుకోవాలని అధికారులకు సహకరిస్తే అన్ని సమస్యలు త్వరలో రేకులగడ్డ రెవెన్యూ భూములను కొన్ని సంవత్సరాల నుండి సాగు చేసుకొని గతంలో ఇచ్చిన పట్టా భూములకు పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో చందంపేట తహశీల్దార్ శ్రీధర్‌బాబు, రెవెన్యూ సిబ్బంది అనిల్, సర్వేయర్ జేసన్, గ్రామ పెద్దలు అంజయ్య, రమేష్, ఆంజనేయులు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులు అరెస్టు

సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్ వెల్లడి




**ప్రజాపక్షం/చివ్వెంల:** హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను చివ్వెంల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్ వివరాలను వెల్లడించారు. మండలంలోని కుడకుడ గ్రామ శివారులోని మధుర వైన్స్ వద్ద శుక్రవారం అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మయ్య , అతని ఇద్దరు భార్యలను కర్రలతో దాడిచేసి హత్యయత్నం చేసేందుకు ప్రయత్నించారు. వారు మోటార్ సైకిల్‌పై వెళ్లి రోడ్డు పక్కన ఉన్న వైన్‌షాపులో తలదాచుకున్నారు. కారులో వెంబడించిన నలుగురు దుండగులు కర్రలతో దాడిచేసేందుకు యత్నించారు. ఈ కేసులో బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితుల్లో కుడకుడ గ్రామానికి చెందిన దుండగుల శేఖర్, సూర్యాపేటలోని సుందరయ్య నగర్‌కు చెందిన పల్లపు గోపి, సూర్యాపేట మండలంలోని గ్రామానికి చెందిన పల్లపు రాము, అదే మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన పసుపుల చంటి లను అరెస్టు చేసి విచారించగా నిందితుడు దుండగుల శేఖర్‌కు లక్ష్మయ్య భార్య వెంకటమ్మతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో గతంలో గొడవలు జరిగాయి. మరో నిందితుడు పల్లపుగోపికి లక్ష్మయ్యతో రాయి పనుల వివాదం జరిగింది. ఈ ద్వేష భావానలతో నిందితులు నలుగురు కలిసి లక్ష్మయ్యను హత్య చేసేందుకు పథకం వేసినట్లు అంగీకరించారు. లక్ష్మయ్యను చివ్వెంల మండల కేంద్రానికి పిలిచి కర్రలతో దాడిచేసి హత్య చేయడానికి ప్రయత్నించగా అక్కడ నుండి తప్పించుకుని బైకుపై వెళ్లగా కారులో వెంబడించి హత్య చేసుందకు ప్రయత్నించినట్లు చెప్పారు. హత్యయత్నానికి ఉపయోగించిన మారుతి సుజికి సిఫ్టకారును స్వాదీనం చేసుకుని అనంతరం నిందితులను కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్ఐ మహేశ్వర్ పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యార్థులతో నిత్యం రద్దీగా ఉండే 60 ఫీట్ల రోడ్డులో ప్రమాదాల నియంత్రణ కోసం 6 ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ 60 ఫీట్ల రహదారిలో ఎక్కువగా కళాశాలలు, పాఠశాలలు ఉన్నాయని, ఈ రహదారిపై ప్రమాదాలను నియంత్రించేందుకు సురక్షిత ప్రయాణ బరోసాను కల్పించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు .

# పేరుకుపోయిన చెత్తాచెదారం..

దుర్గంధభరితంగా కాలనీలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ :** పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల గాంధీ న్యూరో హాస్పిటల్, జె ఎస్ ఆర్ గ్రాండ్, తో పాటు వివిధ వాణిజ్య సముదాయాల పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మురికి కాలువలు చెత్తా చెదారం పేరుకుపోయి రాత్రి వేళలో మలమూత్రాలు విసర్జించడం వలన అటు నుండి వచ్చి పోయే బాటసారులు ఆ కాలనీ వాసులు తీవ్ర దుర్వాసనకు గురై అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సీజన్ అయినందున దుర్గంధం వలన, సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఓపెన్ ప్లాట్ కు ఫన్సింగ్‌ఏర్పాటు చేసి చెత్తాచెదారం, మలమూత్రాలు విసర్జించకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. గాంధీ న్యూరో ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లు జేఎస్‌ఆర్ గ్రాండ్ వినియోగదారులు వివిధ వాణిజ్య సంస్థకు వచ్చే కస్టమర్లు దుర్గండం వలన లేనిపోని రోగాలు వచ్చే ప్రమాదం ఉందని భయపడుతున్నారని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

# కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/దేవరకొండ:** గ్రామీణ ప్రాంత ప్రజలలో కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం బొడ్డుపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, ఏఎన్‌సి, ఈడిడి, హైరిస్క్ రిజిస్టర్లు,ఐరన్ ఫోలిక్ మాత్రల పంపిణి, డెలివరీలు, సీజనల్ వ్యాధుల వివరాలను పరిశీలించడమే కాకుండా డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. శనివారం 65 మంది ఔట్ పేషెంట్లు పిహెచ్‌సికి వచ్చారని, సిజనల్ వ్యాధులతో వస్తున్న వారి వివరాలను డా. విజయను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిల ద్వారా సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని తెలిపారు గర్భిణిలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా, పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. ఈడిడి క్యాలెండర్‌ను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలు అవగాహన లోపం వల్ల కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించారన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని ముదిగొండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల రెసిడెన్షయల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, వంటగది, డైనింగ్‌లను పరిశీలించగా కిచెన్‌లో నుండి వెళ్లే వృధా నీరు ఓపెన్ డ్రైనేజి ఉండడం, అంతేకాక వాష్‌రూంల ద్వారా బయటకు వెళ్లే మురుగు నీరు ఓపెన్ డ్రైనేజి ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఓపెన్ డ్రైనేజి వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రిన్సిపాల్ హనుమకుమారిని ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ చరిత్ర, భౌగోళిక శాస్త్రం, జనరల్ నాలెడ్జి సబ్జెక్టులపై పలు విషయాలను అడిగి సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణి చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో ఆయన సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజులతో కలిసి పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలందరు ఆహ్లాదకర వాతావరణంలో భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో ఎలాంటి అవాంఛణీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అన్ని కులాలు, మతాల ప్రజలు కలిసిమెలసి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు జానకిరాంరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఎఫ్ఐఆర్‌లకు ఎవరు భయపడుతారు?

**కతిహార్ :** బిజెపి పాలిత మహారాష్ట్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురించి సోషల్ మీడియా పోస్ట్ చేసినందుకు తనపై ఎఫ్ఐఆర్ నమోదైనా తాను భయపడనని, నిజం మాట్లాడుతూనే ఉంటానని ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు 'జుమ్లా' (వాక్చాతుర్యం) అని ఆరోపిస్తూ శుక్రవారం బిహార్ పర్యటనకు ముందు యాదవ్ తన ఎక్స్ హ్యాండిల్‌లో చేసిన పోస్ట్‌కు గడ్చిరోలి జిల్లాలో కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌కు ఎవరు భయపడతారు? జుమ్లా అనేది అభ్యంతరకరమైన పదమా? తాను నిజం చెబుతున్నాను, వాటిని అలాగే కొనసాగిస్తానని, తనపై వారికి నచ్చినన్ని కేసులు నమోదు చేసుకోవచ్చని తేజస్వీ విమర్శలు చేశారు. ఓటరు అధికార్ యాత్రలో భాగంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో కలిసి ఉత్తర బిహార్ జిల్లాలోని కతిహార్‌లోని చేపల మార్కెట్లు, మఖానా పొలాలను పర్యటిస్తూ బిహార్ మాజీడిప్యూటీ సిఎం మాట్లాడారు. కతిహార్‌లోని ఒక భాగాన్ని కవర్ చేసే స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ సహా అనేక మంది నాయకుల సమక్షంలో గాంధీ మత్స్యకారులతో, మఖానా (నక్క గింజలు) సాగుదారులతో మాట్లాడుతూ వారి సమస్యలను విన్నారు.

## భారత్ 'రెడ్‌లైన్ల'ను కలిగిఉన్నప్పటికీ... వాణిజ్య ఒప్పందం కోసం అమెరికాతో చర్చలు

### విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టీకరణ
### 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'లో కీలక ప్రసంగం



**న్యూఢిల్లీ :** అమెరికాతో వాణిజ్య చర్చలలో భాతర దేశం కొన్ని రెడ్‌లైన్లను కలిగి ఉన్నదని, రైతులు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను కాపాడటంలో న్యూఢిల్లీ రాజీపడబోదని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. వాణిజ్య ఒప్పందం విషయంలో ఇరుపక్షాల మధ్య చర్చలు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. శనివారం ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌లో ఆయన ప్రసంగించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచంతో వ్యవహరించే తీరు సాంప్రదాయ పద్ధతి నుంచి 'ఒక పెద్ద నిష్క్రమణ' అని, అయితే యావత్ ప్రపంచం ఈ సమస్యను ఎదుర్కొంటున్నదని తెలిపారు. ప్రస్తుతం విదేశాంగ విధానాన్ని అమెరికా అధ్యక్షుడు మాదిరిగా బహిరంగంగా ప్రకటించిన వారు మరొకరు లేరన్నారు. అది కేవలం భారతదేశానికి మాత్రమే పరిమితమైన నిష్క్రమణ కాదని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ వస్తువులపై సుంకాలను 50శాతానికి రెట్టింపు చేయడంతో న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య సంబంధాలు క్షీణించాయని, దీనిలో భారతదేశం రష్యా దేశం నుంచి ముడిచమురు కొనుగోలుపై 25శాతం సుంకాలు కూడా ఉన్నాయని మంత్రి తెలిపారు. విదేశాంగ మంత్రి మాట్లాడుతూ వాణిజ్యం ఇరు దేశాల మధ్య చాలా ముఖ్యమైనది అని చెప్పారు. 'ఈ విషయమై చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే మనం కొన్ని రెడ్‌లైన్లను కలిగి ఉన్నాం. రెడ్‌లైన్లు ప్రధానంగా మన రైతులు, కొంతమంది చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలకు సంబంధించినవి కాబట్టి ప్రజలు మేం విజయం సాధించామని లేదా వైఫల్యం చెందామని మాట్లాడుకుంటున్నప్పుడు మొదలైంది. దీనికి నా సమాధానం ఏమిటంటే...మా రైతు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఒక ప్ర భుత్వంగా మేం కట్టుబడి ఉన్నాం. మేం దానిపై చాలా దృఢంగా ఉన్నాం. మేం ఆ విషయంలో రాజీపడలేం' అని జైశంకర్ అన్నారు. భారతదేశం లాభదాయకం అని ట్రంప్ పరిపాలనా అధికారులు పదేపదే చేస్తున్న ఆరోపణలకు కూడా మంత్రి స్పందించారు. అమెరికా ప్రభుత్వం అనుకూలం కోసం పనిచేసే వ్యక్తులు, ఇతర వ్యక్తులు వ్యాపారాలు చేస్తున్నారని నిందించడం హాస్యాస్పదంగా ఉన్నదని జైశంకర్ చెప్పారు. న్యూఢిల్లీవాషింగ్టన్ సంబంధాలలో ఉద్రిక్తతల దృష్ట్యా చైనాతో భారతదేశం సంబంధాలు మెరుగుపడుతున్నాయనే వ్యాఖ్యలను కూడా మంత్రి జైశంకర్ తోసిపుచ్చారు.

## మినీ వ్యాన్, ట్రక్కు ఢీకొని 8 మంది మృతి

### నలుగురికి గాయాలు



**పాట్నా :** శనివారం పాట్నా శివార్లలో మినీ వ్యాన్, ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, నలుగురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పాట్నా–నలంద సరిహద్దు సమీపంలోని షాజహాన్‌పూర్‌లో తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని వారు తెలిపారు. మరణించిన వారిలో ఏడుగురు మహిళలు కూడా ఉన్నారని వారు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్పీ (గ్రామీణ) విక్రమ్ సింగ్ తెలిపారు. ట్రక్కు డ్రైవర్ అక్కడి నుండి పారిపోయాడని ఆయన అన్నారు. పాట్నాలో జరిగిన విషాదకర ప్రమాదంపై ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు తన సంతాపాన్ని ప్రకటించినట్లు సిఎంఒ తెలిపింది.

# ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడతా

### 'ఇండియా' ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి ప్రతిజ్ఞ



**న్యూఢిల్లీ:** దేశంలో ప్రజాస్వామ్యం కొరవడిందని, భారత రాజ్యాంగం సవాళ్ళు ఎదుర్కొంటోందని 'ఇండియా' కూటమి తరపున ఎన్నికలబరిలోకి దిగిన ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడుతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఉపరాష్ట్రపదవికోసం ఇద్దరు వ్యక్తులమధ్య కాకుండా, రెండు విభిన్న సిద్ధాంతాలమధ్య పోటీ జరుగుతోందని స్పష్టం చేశారు. దేశంలో కులగణనకు ఆయన మద్దతు ప్రకటించారు. శనివారం పిటిఐ వార్తాసంస్థకు ఇచ్చిన విస్తారమైన ఇంటర్వ్యూలో ఆయన అనేక అంశాలు ప్రస్తావించారు. అభ్యర్థిత్వానికి ఎలా ఎంపికయ్యారనే విషయం దగ్గర నుండి రాజ్యాంగ పీఠికలో ప్రస్తావించిన సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలపై చర్చ, నక్సలిజానికి మద్దతు ఇస్తున్నట్లు ఆయనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల వరకూ అనేక విషయాలపై సుదర్శనరెడ్డి మాట్లాడారు. ఈ పదవికి అభ్యర్థిగా ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం తనకు ఎంతో గౌరవప్రదమైన అంశమన్నారు. తన అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేయడంపై ఒక విశ్లేషణ చేస్తూ, దేశంలో 63 శాతం లేదా 64 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా ఎంపిక చేసినప్పుడు అంతకంటే ఇంక కావాల్సింది ఏముందని, అంతకంటే గొప్ప గౌరవం తనకు ఏముందని ప్రశ్నించారు. అధికార–ప్రతిపక్షాలు జాతీయ సమస్యలపై గతంలో ఎంతో సమన్వయంతో వ్యవహరించేవని, దురదృష్టవశాత్తూ ఈనాడు అలాంటి పరిస్థితులు లేవని విచారం వ్యక్తం చేశారు. పార్లమెంటు కార్యకలాపాలకు అంతరాయం కలగడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అనివార్యమైన అంశమని, కానీ ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగంగా మాత్రం ఉండకూడదని హెచ్చరించారు. గతంలో దేశ ఆర్థిక వ్యవస్థలో లోటు గురించి చర్చ జరిగేదని, కానీ ఈనాడు మాత్రం దేశంలో ప్రజాస్వామ్యం కొరవడిందనే విషయంపైనే చర్చజరుగుతోందన్నారు. భారతదేశం రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా కొనసాగుతున్నప్పటికీ కూడా భారత ప్రజాస్వామ్యం తీవ్రమైన ఒత్తిడికి గురవుతోందన్నారు. 'రాజ్యాంగం దాడికి గురవుతోందా?' అనే అంశంపై చర్చ ఎంతో హర్షణీయమైన విషయమన్నారు. వ్యక్తులమధ్య ఘర్షణ జరిగినప్పుడు ప్రజాస్వామ్యం లోపిస్తుందని, భావజాలం మధ్య ఎక్కువ ఘర్షణ జరుగుతుందన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలమధ్య సైద్ధాంతిక భావజాల ఘర్షణలో సంబంధాలు ఉత్తమస్థాయిలోనే ఉండాలన్నారు. గువహాటి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసి పదవీ విరమణ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, 'రాజ్యాంగాన్ని సమున్నతస్థానంలో ఉంచేందుకు చేస్తున్న తన ప్రయాణం కొనసాగుతుందని, రాజ్యాంగాన్ని రక్షించి, కాపాడేందుకు ఒక అవకాశం గనుక ఇచ్చినప్పుడు అంతిమంగా తన ప్రయాణం అక్కడ ముగుస్తుందన్నారు. 'ఈ ప్రయాణం భవిష్యత్‌లో కూడా ఎప్పుడూ ఒకేవిధంగా ఉండాలనేది నా ఉద్దేశం, రాజ్యాంగాన్ని రక్షించేందుకు, కాపాడేందుకు ఒక అవకాశం ఇచ్చినప్పుడు ఆ సంరక్షణలోనే అంతిమంగా నా ప్రయాణం ముగుస్తుంది, ఒక న్యాయమూర్తిగా ప్రమాణం చేసినప్పటినుండీ ఇప్పటివరకూ నేను భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ సమున్నతస్థానంలో ఉంచుతూ వచ్చాను, అందువల్ల ఈ ప్రయాణం నాకు కొత్తేమీ కాదు' అని పిటిఐ ప్రతినిధికి సుదర్శన్‌రెడ్డి చెప్పారు. అత్యున్నతమైన పదవులను ఏకాభిప్రాయంతో భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్న వాదనపై స్పందిస్తూ, ఇది జాతీయ ఐక్యతను ప్రతిబింబిస్తుందన్నారు. 'ఈ విషయంలో ఏకాభిప్రాయం ఉండాలని నేను కోరుకుంటున్నాను, కానీ మన రాజకీయ వ్యవస్థ ఎలా ఉందో మీకు తెలుసు కదా, ఇది చీలికలు పీలికలుగా ఉంది, అందువల్ల బహుశా, ఈ పరిస్థితి అనివార్యమవుతుంది, ఈ పరిస్థితి పోటీకి దారితీస్తుంది' అన్నారు.

'గతంలో మన ఆర్థిక వ్యవస్థలో లోటు గురించి లోటుపాట్ల గురించి చర్చించుకునేవాళ్ళం, కానీ ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యం కొరవడిందన్న విషయం గురించి చర్చించుకుంటున్నాం, ఐతే భారతదేశం ఇంకెంతోకాలం ప్రజాస్వామ్యదేశంగా ఉండదని నేను అనడంలేదు, అది నా ఉద్దేశం కాదు, అందుకు నేను ఒప్పుకోను, మనం ఇప్పటికీ ఒక రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యదేశంగా కొనసాగుతున్నాం, కాకపోతే మన ప్రజాస్వామ్యం మాత్రం చాలా ఒత్తిడికి గురవుతోంది'' అని సుందర్శన్‌రెడ్డి చెప్పారు.

'ప్రతిపక్షాలు తనను ఏకగ్రీవ అభ్యర్థిగా ఎన్నుకోవడం ఎంతో గౌరవప్రదమైన విషయం. మొదటిది, ఈ ఎంపిక భిన్నత్వాన్ని ప్రతిబింబిస్తుంది, రెండవది, ఏకగ్రీవం అంటే భిన్నత్వం ఒకరినే కోరుకోవడం, మూడవది, ఓటింగ్ బలం విషయం. దీంతో మీరు గనుక విశ్లేషణ చేస్తే, దేశంలో మన ప్రతిపక్షాలు 63 లేదా 64 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి, ఇంతకంటే గొప్ప గౌరవం ఇంకేం కావాలి?' అని ఆయన ప్రశ్నించారు.

**ఇది రెండు సిద్ధాంతాలమధ్య పోటీ**

''ఇక్కడ శ్రేష్ఠమైన ఒక ఆర్‌ఎస్‌ఎస్ ఉన్నాడు...ఇప్పటివరకు నాకు సంబంధించి అలాంటి సిద్ధాంతాన్ని నేను ఆమోదించలేదు, నేను దానికి చాలా చాలా దూరంగా ఉన్నాను. నేను అనివార్యంగా ఒక ఉదార రాజ్యాంగ ప్రజాస్వామ్యవాదిని, ఇక్కడ పోటీ జరుగుతోంది, ఉపరాష్ట్ర పదవికోసం నాకు–ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ అనేక ఇద్దరు వ్యక్తులమధ్య పోటీ జరగడంలేదు, రెండు విభిన్న సిద్ధాంతాలమధ్య ఈ పోటీ జరుగుతోంది'' అన్నారు. బిజెపి మాజీ నాయకుడు అరుణ్‌జైట్లీని ఈ సందర్భంగా ఆయన ప్రస్థావించారు. ''పార్లమెంటరీ కార్యకలాపాలకు అంతరాయం కలగడం కూడా ఒక చట్టబద్ధమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య కార్యకలాపమే అని ఆయన చెప్పారు'' అన్నారు. అసమ్మతిని తెలియజేయడంలో తలపండిన తీరే ఈ అంతరాయమని అన్నారు. ''పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం కూడా ఒక అసమ్మతే, మీ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి సభలో మీకు అవకాశం ఇవ్వకపోతే, ఈ విధంగా అంతరాయం కలిగించడం ఒకరకమైన అసమ్మతి భాష, అందువల్ల ఈ అంతరాయాన్ని నేను ఆ విధంగా చూస్తాను, ఐతే ఈ విధంగా అంతరాయం కలగడం ఒక అనివార్యమైన, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక అంతర్గత ప్రక్రియగా ఉండిపోవాలనేది నా ఉద్దేశం కాదని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ఉన్న సామ్యవాదం, లౌకికవాదం పదాలపై జరుగుతున్న చర్చకు స్పందిస్తూ, ''నా ఉద్దేశం ప్రకారం భావవ్యక్తీకరణ ద్వారా విషయ స్పష్టత వస్తుంది, లేకపోతే దానిని రాజ్యాంగంలో ఒక అంతర్భాగ నిబంధనగా చేర్చాలి, ఈ రెండు పదాలు చాలా స్పష్టతను ఇస్తాయి, రాజ్యాంగంలో ఈ పదాలు ఉండటం ఆహ్వానించదగిన విషయం, ఎమర్జెన్సీ రద్దైన తర్వాత 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇది వచ్చింది, కానీ ఒక విషయం గుర్తుంచుకోవాలి, తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన జనసంఘ్ ఏకగ్రీవంగా దానిని ఆమోదించిందన్నారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్‌లను పైపైన మాత్రమే చదివి వదిలేస్తే మన ఆలోచనల్లో చాలా అపార్థాలు, తప్పుడు భావనలు వస్తాయన్నారు. ఈ ముగ్గురూ చాలా శ్రేష్ఠమైన గొప్ప ప్రజాస్వామ్యవాదులని, గణతంత్రవాదులని, నైతికతకు, రాజ్యాంగ విలువలకు కట్టుబడినవారని సుందర్శన్‌రెడ్డి అన్నారు. వాళ్ళ ముగ్గురినీ వేరే వేరుగా విభజించడం దేశ ప్రయోజనాలకోసం కాదని, ఒకరు ఒకరికి మద్దతు ఇవ్వడం, ఒకరు మరొకరు వ్యతిరేకించడం, తప్పుడు వర్ణనలు చేయడం దేశానికి ప్రయోజనకరం కాదన్నారు.

## పార్లమెంట్ వద్ద అనుమానాస్పద వ్యక్తి అరెస్ట్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వద్ద పటిష్ఠ భద్రత ఉన్నా ఆగంతకుల చొరబాట్లు నానాటికీ పెరిగి పోతున్నాయి. పార్లమెంట్ భవనం ఆవరణ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఓ 20ఏళ్ల వ్యక్తిని శనివారం కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్‌ఎఫ్) అరెస్ట్ చేసింది. ఈ విషయాన్ని ఒక అధికారి వెల్లడించారు. తదుపరి దర్యాప్తు కోసం సిఐఎస్‌ఎఫ్ అధికారులు అతడిని పోలీసులకు అప్పగించినట్లు ఆ అధికారి చెప్పారు. నేరారోపణాత్మకమైనది ఏదీ అతడినుంచి స్వాధీనం చేసుకోబడలేదని తెలియజేశారు. శుక్రవారం అత్యంత భద్రత కలిగిన పార్లమెంట్ భవనం గోడపై ఒక వ్యక్తి పట్టుబడిన మరుసటి రోజు ఈ సంఘటన చోటుచేసుకుంది. రైలు భవన్‌పార్లమెంట్ హౌస్ మధ్య రైసీనా రోడ్ నుంచి శనివారం ఉదయం దాదాపు 9.30గంటల సమయంలో లోపలకు ప్రవేశించిన 20ఏళ్ల వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది అతడిని అడ్డగించి పట్టుకున్నారు. 'అతడు దుబాయికి ప్రయాణించడానికి బెంగళూరు నుంచి ఢిల్లీకి వచ్చినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నేరారోపణాత్మకమైన వస్తువేదీ అతడి నుంచి స్వాధీనం చేసుకోలేదని, ఆ అనుమానాస్పద వ్యక్తిని ప్రశ్నించాం అని ఒక సీనియర్ భద్రతాధికారి చెప్పారు. ప్రాథమిక విచారణ అనంతరం.. అతడి ఫోన్‌లో నుంచి ఆధార్ కార్డు, పాస్‌పోర్టు కాపీని కనుగొన్నామని, అతడిని తదుపరి దర్యాప్తు కోసం కర్తవ్యపథ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించామని ఆయన తెలిపారు.

## ధర్మస్థలలో మృతదేహాల ఖననం కేసు.. ఫిర్యాదుదారుడు అరెస్టు

### పది రోజుల ఇడి కస్టడీ విధించిన కోర్టు



**బెంగళూరు:** కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థలలో వందల మృతదేహాల ఖననం ఆరోపణల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ మృతదేహాలను తానే పూడ్చిపెట్టానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు, ముసుగు వ్యక్తిని తాజాగా సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఇప్పటి వరకు ముసుకు వేసుకునే దర్యాప్తు అధికారుల ఎదుట హాజరైన ఈ వ్యక్తిని సిఎన్ చిన్నయ్యగా గుర్తించినట్లు అధికారులు చెప్పారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. అయితే అరెస్టు తరువాత చిన్నయ్యను జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ విజయేంద్ర ముందు హాజరు పర్చారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం 10 రోజుల కస్టడీని ఇడి కోరగా అందుకు కోర్టు అనుమతించి చిన్నయ్యకు పది రోజుల ఇడి కస్టడీ విధించినట్లు అధికారులు తెలిపారు. ధర్మస్థల పరిసరాల్లో 100కు పైగా శవాలు పూడ్చిపెట్టానని చెప్పిన చిన్నయ్య చివరకు వాటి ఆనవాళ్లు చూపకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. ఇక, ఈ కేసులో తప్పుడు ఆరోపణలు చేసిన బెంగళూరు మహిళ సుజాత భట్‌ను కూడా పోలీసులు అరెస్టు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. వైద్య విద్య చదివే తన కుమార్తె అనన్య భట్ 2003లో వెళ్లి అదృశ్యమైందంటూ ఆమె ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే, అదంతా కట్టుకథేనని తాజాగా ఆమె పేర్కొన్నారు. దీంతో ఆమె ఇంటికి పోలీసులు శనివారం వెళ్లారు. విచారణ అనంతరం ఆమెను అదుపులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చర్యలు : డికె**

చిన్నయ్య అరెస్టుపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ స్పందించారు. రెండు దశాబ్దాలుగా హత్యలు, అత్యాచారాలు, ఖననాలు జరిగినట్లు తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సిఎం శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా ఈ కేసులో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన విషయంపై ప్రశ్నించగా .. తను మాట్లాడిన తర్వాతే బిజెపి నేతలు ఈ విషయంపై మాట్లాడుతున్నారని అన్నారు. ధర్మస్థల దేవాలయం, సంస్థలకు నాయకత్వం వహిస్తున్న కుటుంబం సిఎం సిద్ధరామయ్యను కలిసి దర్యాప్తును స్వాగతించినట్లు తెలిపిన విషయాన్ని చెప్పారు. ఈ కేసులో తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిఎం, హోంమంత్రి తెలిపిన విషయాన్ని తెలిపారు. తమ ప్రభుత్వం న్యాయం పక్షాన నిలబడుతుందని వ్యాఖ్యానించారు. మతరాజకీయాలు చేయాలనుకోవడం లేదని శివకుమార్ అన్నారు. ధర్మస్థల ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర జరిగిందని, దర్యాప్తులో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సిట్ ఏర్పాటుచేసింది. దీనిపై విచారణ జరిపిన ప్రత్యేక దర్యాప్తు బృందం.. పారిశుద్ధ్య కార్మికుడు చెప్పినచోట తవ్వకాలు జరపగా కొన్ని కళేబరాలు బయటపడ్డాయి. ఈ క్రమంలోనే ఇటీవల అతడు మాట మార్చి ట్విస్ట్ ఇచ్చాడు. 'నాకు ఒకరు పుర్రెను ఇచ్చి సిట్ అధికారులకు ఇవ్వాలని సూచించారు. న్యాయస్థానంలో అర్జీ కూడా వారే వేయించారు. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉంటున్నా' అని తెలిపాడు. దీంతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఈ నేపథ్యంలోనే అతడిని విచారించిన దర్యాప్తు బృందం.. తాజాగా అరెస్టు చేసింది.

## కర్ణాటకలో ఎమ్మెల్యే అరెస్టు

### బెట్టింగ్ కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్టు చేసిన ఇడి

**బెంగళూరు :** కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.సి.వీరేంద్ర 'పప్పీ' అరెస్టు అయ్యారు. అక్రమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద శనివారం సిక్కింలో అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తెలిపింది. శుక్రవారం పలు రాష్ట్రాల్లో జరిపిన దాడుల తర్వాత రూ.12 కోట్ల నగదు (సుమారు రూ.కోటి విదేశీ కరెన్సీతో సహా), రూ.6కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, సుమారు 10కిలోల వెండితో పాటు నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఫెడరల్ దర్యాప్తు సంస్థ తెలిపింది. ఎక్కడి నుంచి ఏమి స్వాధీనం చేసుకున్నారో ఏజెన్సీ కచ్చితంగా పేర్కొనలేదు. ఏజెన్సీ విడుదల చేసిన చిత్రంలో క్యాసినో ఉంచిన భారీ కరెన్సీ నోట్లను చూపించారు. కర్ణాటకలోని చిత్రదుర్గ అసెంబ్లీ స్థానానికి చెందిన 50 ఏళ్ల ఎమ్మెల్యేను శుక్రవారం సిక్కిం రాజధాని గ్యాంగ్‌టాక్ నుండి అక్రమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద అదుపులోకి తీసుకున్నట్లు ఇడి తెలిపింది. శాసనసభ్యుడు తన సహచరులతో కలిసి క్యాసినోను లీజుకు తీసుకోవడానికి వ్యాపార పర్యటన నిమిత్తం గ్యాంగ్‌టాక్‌కు వెళ్లారని ఏజెన్సీ తెలిపింది. కాగా, వీరేంద్రను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని, బెంగళూరులోని న్యాయస్థానం ముందు హాజరుపరిచేందుకు ట్రాన్సిట్ రిమాండ్ పొందామని ఏజెన్సీ తెలిపింది. అయితే ఎమ్మెల్యే అరెస్టుపై ఆయన న్యాయ బృందం గానీ, కాంగ్రెస్ పార్టీ నుండి గానీ ఎలాంటి స్పందన రాలేదు. వీరేంద్ర సోదరుడు కె సి నాగరాజ్, అతని కుమారుడు పృథ్వీ ఎన్ రాజ్ ప్రాంగణాల నుండి కూడా అనేక ఆస్తి సంబంధిత పత్రాలను ఇడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతని మరొక సోదరుడు కెసి తిప్పేస్వామి వంటి ఇతర సహచరులు దుబాయ్ నుండి ఆన్‌లైన్ గేమింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు ఇడి తెలిపింది. చిత్రదుర్గ, హుబ్బళ్లి, కర్ణాటకలోని బెంగళూరు, జోధ్‌పూర్ (రాజస్థాన్), సిక్కిం, ముంబయి, గోవాతో సహా 31ప్రదేశాలలో నిర్వహించిన దాడులను ఏజెన్సీ శనివారం ముగించింది. గోవాలోని పప్పీస్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీస్ క్యాసినో ప్రైడ్, ఓషన్ 7 క్యాసినో, బిగ్ డాడీ క్యాసినో అనే ఐదు క్యాసినోలపై కూడా దాడులు జరిగాయి.

## నిషేధిత జమాత్–ఏ–ఇస్లామీ అనుబంధ పాఠశాలలను... జమ్ముకశ్మీర్ ప్రభుత్వం స్వాధీనం

### పోలీసులతో కలిసి పాఠశాలలను సందర్శించిన అధికారుల బృందాలు
### పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీతో 215 పాఠశాలలు స్వాధీనం

**శ్రీనగర్ :** కశ్మీర్ వ్యాప్తంగా 10 జిల్లాలలో నిషేధిత జమాత్ ఏఇస్లామీ (జెఇఐ)కి అనుబంధంగా ఉన్న పాఠశాలల నిర్వహణపై శనివారం జమ్ముకశ్మీర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అధికారుల బృందాలు పోలీసులతోపాటు ఆ పాఠశాలలను సందర్శించాయి. విద్యకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ మొత్తం ప్రక్రియ 'శాంతియుతంగా' మరియు 'సజావు'గా జరిగిందని అధికారవర్గాలు వెల్లడించాయి. జమాత్ఏఇస్లామీ, ఫలాహ్ఏఆమ్ ట్రస్ట్‌తో అనుబంధంగా ఉన్న 215 పాఠశాలలను స్వాధీనం చేసుకోవాలని శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. వారి అకడమిక్ భవిష్యత్తును కాపాడుకునేందుకు 51,000 మందికి పైగా విద్యార్థులు ఆ పాఠశాలల్లో నమోదు చేసుకుని ఉన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిపాలనా అధికారులు, సంబంధిత సమీప ఉన్నత, మాధ్యమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోలీస్ బృందాలతో కలిసి ఈ పాఠశాలలకు చేరుకున్నారు. ఈ పాఠశాలలకు చేరుకున్న తర్వాత అడ్మినిస్ట్రేటివ్ బృందాలు ఆ పాఠశాలల బాధ్యతలను చేపట్టారు. ఆ పాఠశాలలకు సంబంధించిన డాక్యుమెంట్లను, మౌలికసదుపాయాలను పరిశీలించి అక్కడి స్టాఫ్‌తో చర్చించినట్లు అధికారులు తెలిపారు. ఈ చర్య జమ్ముకశ్మీర్‌లోని అన్ని రాజకీయ పార్టీల నుంచి విమర్శలకు దారితీసింది. పిడిపి సహా పీపుల్స్ కాన్ఫరెన్స్, అప్నీ పార్టీ దానిని 'పరిపాలనా అతిక్రమణ'గా ఆరోపించాయి. నిషేధిత జమాత్ఏ ఇస్లామీ మాజీ సభ్యులచే ఏర్పాటుచేయబడిన జస్టిస్ అండ్ డెవలప్‌మెంట్ ఫ్రంట్ (జెడిఎఫ్) స్పందిస్తూ ఇది నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం 'ద్రోహచరిత్ర'తో కూడిన 'బాధాకరమైన జ్ఞాపకం'అని నిందించారు. పిడిపి ప్రెసిడెంట్ మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ జమ్ముకశ్మీర్‌లో అధికార పార్టీ తమ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బిజెపి అజెండాను అమలుచేయడమేనన్నారు. దక్షిణ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలో ఈ తరహా పాఠశాలలకు చెందిన ఒక స్కూల్ టీచర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించారు. నేను ఇది ఒక మంచి నిర్ణయం అనుకుంటున్నాను. మేం చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం, కానీ ఇప్పుడు ఆ సమస్యలన్నీ సమసిపోతాయి' అని హన్ఫియా ఇస్లామియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇస్లామియా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇషాక్ చెప్పారు. 'అనంతనాగ్ జిల్లాలోని టాచ్లూ ఏరియాలో ఈ పాఠశాల ఉన్నది' అని చెప్పారు.

## అస్తమయం (మొదటి పేజీ తరువాయి)

కొండ్రావ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి, తల్లి ఈశ్వరమ్మ. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన అవుతారు. వారి కుటుంబం కంచుపాడు గ్రామానికి వలస వెళ్లింది. బాల్యంలో అక్కడే విద్యాభ్యాసం చేసి ఉన్నత పాఠశాల కోసం కర్నూలులోని కోల్స్ హైస్కూల్‌లో చదువుకున్నారు. కర్నూల్‌లోనే ఉస్మానియా డిగ్రీ కాలేజీలో బిఎ చదివారు. అదే సమయంలో ఆయనకు విద్యార్థి ఉద్యమాలతో సంబంధాలు ఏర్పడగా, ఎఐఎస్‌ఎఫ్‌లో చేరారు. ఆయన హాస్టల్ విద్యార్థుల సమస్యలపై తీవ్ర పోరాటాలు చేసి రాటుదేలారు. అనంతరం పార్టీ ఆదేశాల మేరకు విశాలంధ్ర విలేకరిగా హైదరాబాద్‌కు వచ్చారు. వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీలో ఎల్ఎల్‌బి అడ్మిషన్ లభించింది. ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారు.

**జీవిత సంగ్రహం..**

ఎఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయక త్వం స్థానం నుండి అఖిల భారత స్థాయి విద్యార్థి, యువజన సమాఖ్యల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల బాధ్యతల్లో రాణించిన నాయకుడు సురవరం సుధాకరరెడ్డి. ఆయన చక్కని వా గ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్. సిపిఐ 9వ ప్రధాన కార్యదర్శి. 1942, మార్చి 25న మహబూబ్‌నగర్ జిల్లా (ప్రసుత్తం గద్వాల జిల్లా) కొండ్రావ్‌పల్లి గ్రామంలో జన్మించారు. కర్నూలులో హైస్కూలు విద్య పూర్తి చేశారు. 1964లో కర్నూలులోని ఉస్మానియా కాలేజీ లో చరిత్రలో బి.ఎ. ఉత్తీర్ణులైనారు. హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్శిటీ లా కాలేజి నుండి ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. కర్నూలు కాలేజీలో విద్యార్థి యూనియన్ అధ్యక్షులుగా, ఉస్మానియా లా కాలేజీలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. విజయవాడలో జరిగిన ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహాసభలో సి.రాఘవాచారి అధ్యక్షునిగా, సుధాకరరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై కామ్రేడ్ చంద్రప్పన్, డి.రాజాలతో కలిసి ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండి అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినప్పుడు కలకత్తా, ఢిల్లీ, లక్నో, తదితర జైళ్లలో శిక్షలనుభవించారు.

రాష్ట్రానికి తిరిగి వచ్చి పార్టీ నిర్మాణంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తూ కర్నూలు జిల్లా, నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలో, మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో, మెదక్ జిల్లా సంగారెడ్డిలో పాటియాల రాజా భూముల ఆక్రమణ పోరాటాల్లో పాల్గొన్నారు. మహబూబ్‌నగర్‌లో అంబలి కేంద్రం నిర్వహిచండం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కరువు పెన్షన్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపుదల వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆ సమయంలో పోలీసు కాల్పులు జరిగాయి. ముగ్గురు యువకులు మరణించారు. గుర్రాలతో తొక్కించడంతో ఆయన గాయపడ్డారు. హత్యానేరం పేర కామ్రేడ్ సుధాకరరెడ్డితోపాటు ఇంకా అనేక మందిపై తప్పుడు కేసులు పెట్టారు. ప్రాజెక్టుల కోసం పదిరోజులు పాదయాత్ర నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్న సమయంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డిపై డోన్ ఉప ఎన్నికల్లో ప్రధాన ప్రత్యర్థిగా బరిలో నిలవడం చర్చనీయాంశంగా మారింది. విశాలాంధ్ర విజ్ఞాన సమితి గవర్నింగ్‌బాడీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకవర్గ సభ్యులుగా, 'యువజన' మాసపత్రిక, 'యూత్ లైఫ్' మాసపత్రిక, 'న్యూ జనరేషన్' వారపత్రికలకు సంపాదకునిగా వ్యవహరించారు. 'ఆంధ్రప్రదేశ్ దర్శిని' ఎడిటోరియల్ బోర్డ్ సభ్యునిగా పనిచేశారు. 1995–97 ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శిగా, 1997–2005 కార్యదర్శిగా పనిచేశారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి 1998–99, తిరిగి 2004–2009 సంవత్సరాల్లో ఎంపిగా పనిచేశారు.

2004 యుపిఎ ప్రభుత్వ హయాంలో కార్మిక శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికుల సంక్షేమ ముసాయిదా బిల్లును రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అలాగే ఐక్యరాజ్యసభ సాధారణ సమితి సమావేశాల్లో భారత పార్లమెంట్ తరుపున ప్రతినిధిగా వెళ్లారు.

2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయినారు.

## సుధాకరరెడ్డికి నివాళి



### సుధాకర దుర్గం

పాలమూరు నడిగడ్డన
ఇసుక ఎడారిలో పరిమళించిన మందారం
గుక్కెడు నీళ్ళులేని నేల
ప్రజా గొంతై ప్రతిధ్వనించిన మాటల మహానది
ప్రతాపరెడ్డి సాహిత్యపు గోలకొండ
సుధాకర రెడ్డి కమ్యూనిస్టు దుర్గం

బాల్యంలో
ఆకాశపు నక్షత్రాలమధ్య
ఎంతమందిఉన్నా చందమామలా ఆయననే చూసేది
వెతికి వెతికి చూపిచ్చేది మా ఊరి పెద్దలు
వేదికలపై మా కలల రెక్కల్నివిప్పారు
మతోన్మాద ఫాసిస్ట్ విధానాలపై చలి మంటల విసు ర్లు
సత్య ప్రపంచానికి సమిధయి ఎదురీదిన
మా చేగువేరా! మా ఫిడెల్ కాస్ట్రో!

పోరాటాల ప్రకాశం ఆదర్శాల ఆకాశం
విలువలకు ఆభరణం మానవీయ మాణిక్యం
దేశాన్ని నడిపించిన జాతీయ సారథ్యం
యుద్ధం వీడని సైనికుడు

అందుకోలేనంత ఎత్తులో మీ ప్రభ
వడగళ్ల సవ్వడిలా
అగ్నిజ్వాలలా ఉవ్వెత్తున ప్రసంగాలు
మహాకావ్యాలు చదివినంత సంతృప్తి
యువత గుండెల్లో విప్లవ నవతను ఆవిష్కరించారు
సమసమాజ శ్రేయస్సు ప్రగతిశీల భావాల వేకువై
మీరు నడిచిన తొవ్వ ఆచరణీయం
రాచరికాల అరాచకాలు భూస్వామ్య క్రౌర్యాలెన్ని
ముసిరినా తలదించని ఎవరెస్టు

అతనితో కరచాలనం
కావ్యం రాసినంత ఆనందం
జనగణమన జాతీయ గీతమంత ధిక్కార స్వరం

మతసామరస్యపు ప్రతిధ్వని
తాత్వికుడు / రణధీరుడు

అమ్మా నాయనకిచ్చిన మాట తప్పలే
మహనీయులిచ్చిన స్ఫూర్తిని మరువలే
సామ్రాజ్యవాద నిరంకుశత్వం
దుర్మార్గ దోపిడీ పీడనల్లేని సామాజిక మార్పుకై
నవభారత నిర్మాణానికి సత్యాగ్రహమై విప్లవించావు
కమ్యూనిజమే అజేయమని అగ్నికణమై రగిలావు
ఎర్రజెండానే అంతిమ పతాకమని సగర్వమై సాగావు

మహా నేతా
విప్లవ యోధుడా! అరుణతార !!
మీ నిష్క్రమణ తీరని దుఃఖమైనా
మీ తాత్వికత ప్రాపంచిక దృక్పథం
రక్తప్రసారమై ప్రజ్వలిస్తున్నది

ఆయన అన్నా
ఆయన మాటలన్నా సీతాఫలమంతిష్టం
కార్మిక కర్షక తాడిత పీడిత హక్కులకు
ప్రజా చైతన్యపు బావుటై ఆదరించి ఆచరించిన మార్గదర్శి
అందుకే ఆయనంటే మహా ఇష్టం
దారి చూపే మైలురాయే కాదు
తెగించి పోరాడే వారసత్వాన్ని నింపిన స్ఫూర్తి
సూర్యుడంత వెలుగు చంద్రుడంత వెన్నెల

(కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి విప్లవ జోహార్లతో)

వనపట్ల సుబ్బయ్య
9492765358

### ఉద్యమ శిఖరం 'సురవరం'

పల్లవి
వలసలకు మారుపేరు పాలమూరు కరువు జిల్లా
కొల్లాపూర్ తాలుకా,కొండ్రావు పల్లి ఊరులోన
వెంకట్రామ్ రెడ్డి,ఈశ్వరమ్మల కడుపు కాయ
కామ్రేడు మన సురవరం సుధాకర్ రెడ్డి

చరణం
పాఠశాల స్థాయిలోనే ప్రశ్నించ నేర్చినావు
విద్యార్థి దశలోనే ఉద్యమాల్లో చేరినావు
కమ్యూనిస్టు నేతరా.! ఉద్యమాల ఊతరా.!
ప్రజా పోరు నడిపినోడు ప్రజా ప్రేమ పొంది నావు
యోధుడు మన కామ్రేడు సురవరం సుధాకర్ రెడ్డి

చరణం
మార్క్సిస్టు లెనినిస్టు ఆశయాలు నమ్మినావు
సమసమాజ సాధనకై ముందుండి నడిచినావు
మతవాద, మితవాద దొంగలను ఎదిరించ..
లౌకిక శక్తులకు అండగా ఉండి నావు

చరణం
కుటుంబాన్ని వెంటాడి, ఇల్లు తగలవెట్టిన
తప్పుడు కేసులు వెట్టి జైల్లో వెట్టినా....
జైలే ఒక ఉద్యమాల ఇల్లుగా మార్చి నావు
పోరు విత్తనాలు జల్లి చైతన్యం నింపినావు

చరణం
నల్లగొండ ఎంపీ గా ప్రజల చేత గెలిచిన నావు
పార్లమెంటు భవనంలో ప్రజా గొంతుకైనావు
విద్యుత్తు ఉద్యమం లో వెరవకుండా నిల్చినావు
లాఠీలకు, తూటాలకు అధిగమించి సాగినావు

చరణం
నువు వీడిన ఎర్ర జెండా ఎత్తుకొని కలెబడుతం
కమ్యూనిస్ట్ బిడ్డలై కవాతుగ నిలబడుతం
మీ ఆశయ సాధనలో ఎర్రదండై సాగుతాము
శ్రామిక రాజ్యం కొరకు పోరు పిడికిలెత్తుతాము
వీరుడా సురవరం అందుకో
లాల్ లాల్ సలాం
(కమ్యూనిస్టు ఎవరెస్ట్ దిగ్గజం సురవరం గురించి రాసిన స్మృతి గీతం)

గడ్డమీది చంద్రమోహన్ గౌడ్

### అరుణ పతాకమై వస్తడు మన సురవరం

తెలుగు నేల చిన్న బోయెను
మా కామ్రేడ్ సురవరం
సుధాకరన్న కానరాదేమయంటూ
నేలతల్లి భావురన్నదో
భూమి పుత్రుని
జాడ ఏదని
పురుటి గడ్డ
కొండ్రాల్ పల్లి భావురన్నదో
ఈనేలపై ఆడుకొన్న
ఆ బాల వీరుడేడని
కంచుపాడు
భావురన్నది
ఎర్రజెండా
చిన్నబోయెనో
తన నెత్తుకుని
పోరుబాటున సాగినట్టి
ఆ వీరయోధుడెక్కడని
ఎర్ర జెండా
చిన్న బోయెను,
అనారోగ్యం లెక్కచేయక
వీల్ చైర్‌పై వచ్చినాడు
తన్నుగెలిపించిన
నల్లగొండ ప్రజలకు
రావినారాయణ రెడ్డి
బొమ్మగాని ధర్మభిక్షంల
పోరువారసత్వాలకు
వందనాలు చెప్పి వెళ్ళినాడు
సురవరంమళ్ళీ కన్పించడాయని
కన్నీరు పెట్టుకున్నది నల్లగొండ
వేగు చుక్కలాగ
మళ్ళీ ఎప్పుడొస్తడో
మన కామ్రేడ్ సురవరం
దోపిడీ దురంతాలు
చీకట్లు పారదోలె
వెలుగులిస్తడీ మన సురవరం
వస్తడూ, మన సురవరం
మళ్ళీ వస్తడూ మన సురవరం
అమరుడై వస్తడు
అరుణ పతాకమై వస్తడు
అరుణ కాంతులిస్తడు
మన సురవరం

బొమ్మగాని నాగభూషణం

## చెరగని ముద్ర సురవరం

ఆరు దశాబ్దాలు పైబడిన క్రియాశీల రాజకీయ జీవితంలో రెండు– మూడు తరాల విద్యార్థి, యువజన, కమ్యూనిస్టు కార్యకర్తలపై దేశవ్యాప్తంగా బలమైన ముద్రవేసిన ఉత్తమ కమ్యూనిస్టు నేత, పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా వారు మన స్మృతిపథంలో చిరకాలం ఉంటారు. కొంతకాలంగా అస్వస్థులుగా ఉన్న సుధాకరరెడ్డి శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఆసుపత్రిలో కన్నుమూసారు. తన చిరకాల సహచరుడు, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా సహా తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ముఖ్య సహచరులంతా రాష్ట్ర మహాసభ ముగించుకుంటూ ఉండగా ఆయన మరణం ఈ విస్తృత కుటుంబం దగ్గర ఉండగా తుదిశ్వాస విడిచినట్లయింది. ఇది యాదృచ్ఛికం.

మహబూబ్‌నగర్ జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించిన సుధాకరరెడ్డికి కర్నూలులో బిఎ చదువుతుండగానే అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్‌తో సంబంధం ఏర్పడింది. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తూ నాయకునిగా గుర్తింపు పొందారు. విషయ స్పష్టత, వాగ్ధాటి, పోరాట పటిమ ఆయన విశిష్ట లక్షణాలు. పైకి ఎంతో సౌమ్యునిగా కనిపిస్తారుగాని నమ్మిన భావాల విషయంలో ఎన్నడూ రాజీపడరు. ఉస్మానియా యూనివర్శిటీలో ఎల్ఎల్‌బిలో చేరారు. కాలేజి విద్యార్థి యూనియన్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. అది కమ్యూనిస్టు పార్టీలో, ప్రజాసంఘాల్లో రెండేళ్ల క్రితం చీలిక సంభవించి హోరాహోరీ సైద్ధాంతిక పోరాటం జరుగుతున్న కాలం. రాష్ట్రంలో ఎఐఎస్‌ఎఫ్ పునర్నిర్మాణ మహాసభ విజయవాడలో జరిగింది. చక్రవర్తుల రాఘవాచారి అధ్యక్షునిగా, సురవరం సుధాకరరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థి ఉద్యమ నిర్మాణ అనుభవంతో, సిపిఐ నాటి ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ప్రోత్సాహంతో, సుధాకరరెడ్డి అఖిలభారత స్థాయిలో తొలుత ఎఐఎస్‌ఎఫ్, ఆ తర్వాత ఎఐవైఎఫ్ నిర్మాణానికి నడుం కట్టారు. కామ్రేడ్స్ సి.కె. చంద్రప్పన్, డి.రాజా, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌నుంచి మరికొందరు సహయోధులుగా ఉద్యమ వ్యాప్తికి పాటుబడ్డారు. ఆ సందర్భంలో ఢిల్లీ, లక్నోల్లో జైలు శిక్షలు అనుభవించారు. ఆ కాలంలో పలుమార్లు అంతర్జాతీయ విద్యార్థి, యువజన మహాసభల్లో, సెమినార్‌లలో పాల్గొన్నారు. దేశంలో సిపిఐ జాతీయ మహాసభల సందర్భంగా కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జీపుయాత్రలను నిర్వహించారు.

దశాబ్దంపైగా ఢిల్లీ కేంద్రంగా జాతీయస్థాయిలో పనిచేశాక రాష్ట్రానికి తిరిగివచ్చిన సుధాకరరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణంలో పాలుపంచుకున్నారు. రాష్ట్ర పార్టీ నాయకత్వంలో భాగస్వామి అయినాక తొలుత సహాయ కార్యదర్శిగా, ఆ తదుపరి కార్యదర్శిగా ఒక వైపు ప్రజా ఉద్యమాల నిర్మాణానికి, మరోవైపు వామపక్ష ఐక్యత సాధనకు శ్రమించారు.

తెలుగు సాహిత్యం అధ్యయనం, అవసరమనుకున్నప్పుడు వ్యాఖ్యానించటం, పార్టీ సాంస్కృతికరంగాన్ని ప్రోత్సహించటం ఆయనకున్న మరో సుగుణం.

నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంనుంచి ప్రజా నాయకులు కామ్రేడ్స్ రావి నారాయణ రెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం వారసత్వంతో 1998లో, తిరిగి 2004లో ఎన్నికై మొత్తం ఆరు సంవత్సరాలపాటు తనదైన వాగ్ధాటితో అనుభవజ్ఞులైన సభ్యులతో పోటీపడి రాణించారు. అదే సమయంలో ఆయన ప్రజల మధ్య మెలుగుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. నల్లగొండ ఎంపిగా డిండి ప్రాజెక్టుకు నీటికోసం, ఫ్లోరైడ్ నివారణ కోసం కమ్యూనిస్టు పార్టీ పాదయాత్రకు నాయకత్వం వహించారు. సుధాకరరెడ్డి ఉపన్యాసాలు ఎవరినైనా మెప్పించేవి.

ప్రజాపక్షం
24-08-2025, ఆదివారం

ఆయన వాగ్ధాటికొక చిన్న ఉదాహరణః అది 1971– బంగ్లాదేశ్‌లో జాతీయ విముక్తి పోరాటం జరుగుతున్న కాలం. కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున సంఘీభావ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అప్పుడు విజయవాడ న్యూ ఇండియా హోటల్ సెంటర్‌లో రాత్రి బహిరంగ సభ. బంగ్లాదేశ్ యువజన నాయకుడు అనర్గళంగా ఉపన్యసిస్తున్నాడు. వర్షం మొదలైంది. సుధాకరరెడ్డి అంతకన్నా గంభీరంగా తర్జుమా చేస్తున్నాడు. ప్రేక్షకులు చెదిరిపోలేదు. పరిసర భవనాల చూరులు కింద చేరారు. దాదాపు గంటసేపు సుధాకరరెడ్డి తర్జుమా ఉపన్యాసాన్ని ఆ వర్షధార ధ్వను ల్లోనే, తడుస్తూనే చెవులు రిక్కించి విన్నారు.

సుధాకరరెడ్డి కమ్యూనిస్టు జీవితంలో చెప్పుకోదగ్గ మరో ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ సలహామీదట విద్యుత్ ఛార్జీల పెంపు చేయటాన్ని వ్యతిరేకిస్తూ నెలలతరబడి గ్రామ స్థాయినుంచి రాజధాని వరకు జరిగిన మహోద్యమంలో ఆయన వ్యూహాత్మక పాత్ర. 2000 సం.లో హైదరాబాద్‌లో జరిగిన వామపక్షాల ర్యాలీపై పోలీసులు కాల్పులు జరిపి ముగ్గుర్ని బలిగొన్నారు. ఆ సందర్భంలో పోలీసు అశ్వికదళం గిట్టెల దెబ్బలు తిన్నవారిలో ఆయన ఒకరు.

2008 నుంచి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, 2012 నుండి 2019 జులైలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యేవరకు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో ఆర్ఎస్ఎస్/బిజెపి నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ కాలం వామపక్షాలకు నిజంగా గడ్డుకాలం. పార్టీని కాపాడుకోవటానికి, నిర్మాణాన్ని పటిష్టం చేయటానికీ, ముఖ్యంగా వామపక్ష ఐక్యత సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

సిద్ధాంత నిబద్ధత, శ్రమ ఎంత బలంగా ఉన్నా భౌతిక పరిస్థితులు అనుకూలించని ఈ రోజుల్లో సైద్ధాంతిక కృషిపై ఎక్కువగా పార్టీ దృష్టిపెట్టాలి.

మతోన్మాద శక్తులు అధికారం ఉపయోగించి విజృంభిస్తున్నాయి. నంగనాచిమాటలతో జనాలను భ్రమల్లో పెడుతున్నాయి. ఈ శక్తులకు వ్యతిరేకంగా, రాజ్యాంగ విలువల పరిరక్షణపై కేంద్రీకరించి వామపక్ష, లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్య ఉద్యమంలో భాగస్వాములై ముందుకు సాగుదాం. అదే అమరజీవులకు నివాళి. కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డితో జ్ఞాపకాలను పదిలపరుచుకుందాం. వారి కుటుంబ సభ్యులకిదే మా సంతాపం.

## పేద, బడుగు, బలహీన వర్గాల పెన్నిధి సుర 'వరం'



చాడ వెంకటరెడ్డి
సిపిఐ జాతీయ
కార్యవర్గ సభ్యులు

భారతదేశ రాజకీయాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుగుతున్న పరిణామాలను అవలీలగా అర్థం చేసుకొని ప్రజలకు వివరించే బహుముఖ ప్రజ్ఞాశాలి. నిరంతరం కార్మిక, కర్షక, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ఆలోచన చేసే అపర మేధావి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కీలకంగా వ్యవహరించిన గొప్ప నాయకుడు. రాజకీయ ముఖచిత్రంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నీతి, నిజాయితీలకు నిలువుటద్దంగా,రాజకీయవేత్తగా, మేధావిగా, విలువలతో కూడుకున్న రాజకీయ ప్రముఖుల్లో సురవరం సుధాకర్ రెడ్డికి ప్రత్యేక స్థానం ఉంది.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మానవపాడు మండలం సురవరం సుధాకర్ రెడ్డి కంచుపాడు స్వగ్రామం. తన అమ్మమ్మ ఊరైన కొండ్రావుపల్లిలో 1942 మార్చి 25వ తేదీన జన్మించినాడు.

తండ్రి వెంకటరామిరెడ్డి తల్లి ఈశ్వరమ్మ దంపతుల కుమారుడైన సుధాకర్ రెడ్డి విద్యాభ్యాసం అంతా కర్నూలులో పూర్తి చేశారు. కర్నూలులోని ఉస్మానియా కళాశాలలో బి.ఎ పూర్తి చేశారు. సురవరం ప్రతాపరెడ్డి గారికి సుధాకర్ రెడ్డి తండ్రి వెంకట్రామారెడ్డి స్వయాన తమ్ముడు.

**విద్యార్థి, యువజన రంగాలఉద్యమ నేపథ్యం:**

విద్యార్థి దశలోనే విద్యారంగ సమస్యల పట్ల పేద బడుగు బలహీన విద్యార్థుల సంక్షేమం కోసం ఎఐఎస్ఎఫ్‌లో చేరి 19 ఏళ్లకే ఎఐఎస్ఎఫ్ కర్నూల్ పట్టణ కార్యదర్శిగా 1960లో కర్నూలు జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.1967లో హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లా కోర్సులు చేరి ఉస్మానియా యూనివర్సిటీలో కూడా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారు. లా కాలేజీలో యూనివర్సిటీ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించాడు.అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టాడు.1963లో ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అనంతరం రెండు పర్యాయాలు జాతీయ అధ్యక్షుడిగా,ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. 1972లో జాతీయ అధ్యక్షుడుగా కూడా పనిచేశారు. అనేక దేశాల్లో అంతర్జాతీయ సదస్సులకు ప్రాతినిధ్యం వహించారు.

**పార్టీ పదవుల ప్రస్థానం:**

లా పూర్తి చేసిన తర్వాత ఢిల్లీలో సీనియర్ న్యాయవాది వద్ద చేరి ప్రాక్టీస్ చేస్తున్న క్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకత్వం సిపిఐ లో పూర్తి కాలం పనిచేయడానికి అవకాశం ఇవ్వడంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అక్కడి నుండే రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి నేతగా మంచి గుర్తింపు పొంది రాష్ట్ర సహాయ కార్యదర్శి ,రాష్ట్ర కార్యదర్శి స్థాయికి ఎదిగారు.

1998లో రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా పని చేశారు.

2012లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై 2019లో అనారోగ్య కారణాలవల్ల పార్టీ పదవుల నుండి తప్పుకున్నారు. శేష జీవితమంతా పార్టీ సెమినార్లు, సదస్సులకు, బహిరంగ సభలలో ఆరోగ్యం సరిగా లేకున్నా పాల్గొని ప్రోత్సహించారు.

**ప్రజా ప్రతినిధి ప్రాతినిధ్య ప్రస్థానం:**

1980,1984 లో మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం,1994లో ఆనాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి పై కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం నుండి పోటీ పోటీ చేశారు.

1998లో జరిగిన 12వ లోకసభ స్థానానికి నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం నుండి మొట్టమొదటిసారి పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికయ్యారు.



2024 డిసెంబర్ 30న జరిగిన నల్లగొండ బహిరంగ సభలో సురవరం సుధాకరరెడ్డితో చాడ వెంకటరెడ్డి

2004లో తిరిగి మరొక్కసారి 14వ లోకసభకు జరిగిన ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

భారతదేశ అత్యున్నత పార్లమెంటరీ కమిటీలకు ప్రాతినిధ్యం వహించారు.

అనేకమంది పేదలకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు నిర్మించి ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం లో కీలకంగా వ్యవహరించారు.

**వైవాహిక జీవితం:**

ఎఐఎస్ఎఫ్ ఉద్యమ సమయంలో పరిచయమైన డాక్టర్ బి వి విజయలక్ష్మి ని 1974లో ఆదర్శ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. జీవిత భాగస్వామి విజయలక్ష్మి బ్యాంకు ఉద్యోగిగా సేవలందిస్తూనే పార్టీ కార్యక్రమాల్లో పూర్తిస్థాయిలో పనిచేస్తున్న సుధాకర్ రెడ్డికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు. జాతీయస్థాయి పార్టీ పదవిలో కొనసాగడానికి అవకాశం వచ్చిన సందర్భంగా విజయలక్ష్మి తన ఉద్యోగాన్ని సైతం వదులుకొని పార్టీ కోసం పనిచేశారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉన్న సుధాకర్ రెడ్డికి తోడు, నీడగా తోడ్పాటునందిస్తూ, ఆయన బాగోగులు చూసుకుంటూ నాటి నుండి తుది శ్వాస విడిచే వరకు వెన్నంటి ఉన్నారు.

**సురవరంతో నా అనుబంధం:**

భారత కమ్యూనిస్టు పార్టీ క్రియాశీల రాజకీయాల్లోకి అడుగు పెట్టిన నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడంలో ఎన్నడు కూడా వెనకడుగు వేయని గొప్ప మనసున్న వ్యక్తి సుధాకర్ రెడ్డి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న క్రమంలో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు ఉన్న సుధాకర్ రెడ్డి నాకు పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నీతి, నిజాయితీ,క్రమశిక్షణతో ఉండాలని,సైదాంతిక అవగాహన కల్పించడంలో అందరి కంటే ముందున్నారు.

2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆనాటి ఇందుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని సైతం నాకు వచ్చేలా చేసి నేను శాసనసభ్యులుగా గెలుపొందడం కోసం కృషి చేశాడు. పార్టీ పక్షాన శాసనసభలో సిపిఐ పక్ష నాయకునిగా పని చేస్తున్న క్రమంలో ప్రజల పక్షాన నిలబడి పనిచేయాలని అనేక సలహాలు సూచనలు ఇస్తూ ప్రోత్సహించేవారు. ఆయన ప్రోత్సాహం మరవలేనిది. నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా తుది శ్వాస వరకు పని చేశారు. నల్లగొండలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వత్సర ప్రారంభ వేడుకలకు ఆయన వీల్ చైర్ మీద వచ్చి సందేశం ఇచ్చారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం మగ్దూం భవన్ పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి కూడా హాజరయ్యారు. వారికి పార్టీ పిలుపు ఉంటే చాలు అనారోగ్యం లెక్కచేయకుండా సమావేశాలలో పాల్గొని నాయకుల్ని, ప్రజల్ని, కార్యకర్తల్ని ఉత్సాహపరిచేవారు. వారి విడిచిన సైద్ధాంతిక లక్ష్యాలను పునికి పుచ్చుకొని ముందుకు పోవడమే ఈనాటి తరానికి లక్ష్యంగా ఉండాలి.




### ప్రాణాలతో చెలగాటం..



ఆఫ్రికన్ సఫారీని చాలామంది ప్రత్యక్షంగా చూడపోయినా, టివిల్లో, సినిమాల్లో చూసే ఉంటారు. కనీసం విని ఉంటారు. ఎంతో ఉత్కంఠను రేపడమేగాక, ప్రమాదకరమైనదిగా పేర్కొనే ఆఫ్రికన్ సఫారీలో 'వేట'కు వెళ్లడం ప్రాణాలతో చెలగాటాలు ఆడడమే. అయినప్పటికీ కొంతమంది ఔత్సాహికులు తరచు ఈ వేటకు వెళుతుంటారు. సాహస క్రీడల్లో ఆసక్తి ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి అషెర్ విట్కిన్స్ కూడా ఇటీవల ఆఫ్రికన్ సఫారీ విశా ల మైదానాల్లో వేటకు వెళ్లాడు. అతనితోపాటు సఫారీ కంపెనీ 'కొయెన్‌రాడ్ వెర్మాక్ సఫారీస్' (సివిఎస్)కి చెందిన గైడ్, మరో వేట నిపుణుడు కూడా ఉన్నారు. విట్కిన్స్‌ను దూరంనుంచి అతని కుటుంబ సభ్యులు ఒక వాహనం లో ఉండి గమనిస్తునే ఉన్నారు. హఠాత్తుగా ఒక అడవి దున్న మెరుపు వేగంతో దూసుకొచ్చి విట్కిన్స్‌ను కొమ్ములతో బలంగా పొడిచింది. కిందపడిన విట్కిన్స్ ను మరోసారి గాల్లోకి విసిరేసి, అంతవేగంగా అక్కడినుంచి మాయమైంది. తీవ్రంగా గాయపడిన విట్కిన్స్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. వేట ఉత్సాహం ఒక మనిషి ప్రాణాలు తీసింది. ఆఫ్రికన్ సఫారీలో ఇలాంటి ఘటనలు అప్పుడప్పుడు చోటు చేసుకుంటునే ఉంటాయి. వాహనాల్లో వెళ్లి వన్యప్రాణులను చూసి ఆనందించకుండా, వేటకు వెళ్లడం, వాటిని చంపడంలో ఆనందం ఏమిటో?

### 'క్రాప్ సర్కిల్' మాయం!



జర్మనీలోని బావేరియా ప్రాంతంలో మాయమైన 'క్రాప్ సర్కిల్'పై పరిశోధనలు విస్తృతమయ్యాయి. ఈ సంఘటన ప్రపంచవ్యాప్తం గా చర్చనీయాంశంగా మారింది. అక్కడ ఒక పెద్ద మైదానంలో ఉన్న గోధుమ పొలంలో అకస్మాత్తుగా క్రాప్ సర్కిల్ కనిపించింది. పొలాలలో పంటలపై ఏర్పడే వృత్తాకార నమూనాలను క్రాప్ సర్కిల్ అంటారు. వీటిని కొందరు వింత శక్తులు, ఎలియన్స్, లేదా అలౌకిక శక్తుల పనిగా భావిస్తారు. అయితే శాస్త్రీయంగా వీటిని, ప్రకృతి లేదా మానవ చేష్టల వల్ల జరిగే 'ఆర్ట్ ఫార్మేషన్'లుగా అభివర్ణించవచ్చు. బావేరియా ప్రాంతానికి చెందిన ఓ రైతు పొలంలో ఆవిష్కృతమైన ఈ వింత ఆకారాన్ని చూసేందుకు ప్రజలు బారులు తీరారు. పాతకాలపు వృత్తాల నిగూడతను పరిశీలించేందుకు పర్యాటకులు వచ్చారు. ఫొటోలు, వీడియోలు తీసేందుకు వీరు పొలాల్లోకి ప్రవేశించడంతో పంట తీవ్రంగా నష్టపోయింది. ఈ నష్టం తర్వాత ఆ రైతు, మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సర్కిల్ చూసినప్పుడు ఆ అద్భుతతను అర్థం చేసుకోగలిగాను. కానీ నా దృష్టిలో అది గొప్ప కళకంటే నా జీవనాధారమైన పంట విలువైనది' అని వాపోయాడు. అందుకే పంటను కొసేసినట్టు చెప్పాడు. క్రాప్ సర్కిల్ మాయం కావడానికి అతీత శక్తులేవీ కారణం కాదని, రైతు పంట కొయడం వల్ల కనిపించకుండా పోయిందని పరిశోధకులు అంటున్నారు. భారీ గాలులు, తక్కువ స్థాయి విద్యుత్ ప్రభావం వంటి కొన్ని వాతావరణ పరిస్థితుల వల్ల క్రాప్ సర్కిల్స్ ఏర్పడే అవకాశం ఉందని వారి అభిప్రాయం. మనుషులే కొన్ని ప్రత్యేక పరికరాలతో పొలాలను ఈ విధంగా కళాకృతులుగా మార్చిన సందర్భాలు లేకపోలేదు. దీనిని 'ఫీల్డ్ ఆర్ట్' అంటారు. తామే కొన్ని శతాబ్దాలుగా క్రాప్ సర్కిల్స్ రూపొందిస్తున్నామని 1991లో డగ్ బోవర్, డేవ్ చర్లీ అనే ఇద్దరు బ్రిటిష్ కళాకారులు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఏదిఏమైనా క్రాప్ సర్కిల్ మాయం కావడం ఎలావున్నా, అది ఎందుకు, ఎలా ఏర్పడిందనే విషయంపై ఇప్పుడు జోరుగా చర్చ జరుగుతున్నది. నిజానికి ఇది జర్మనీలో జరిగిన ఒక చిన్న సంఘటన, కానీ, ఇది ప్రకృతి, కళ, ఆర్థికత, మమానవనైజం మధ్య ఉండే సున్నిత సంబంధాన్ని ఈ ఘటన ప్రతిబింబిస్తోంది. ఒక రైతుకు తన పంటే జీవనాధారం. క్రాప్ సర్కిల్ చూడాలన్న కోరితతో ప్రజలు వస్తున్నంత మాత్రాన అతనికి ఒరిగే లాభం ఏమీ ఉండదు. అదే సమయంలో, ఇలాంటి అరుదైన ఘటనను చూడాలన్న కోరిక ప్రజలది. ఎవరి కోణంలో వారి వాదన సరైనదే. ఎలా జరిగిందో పరిశోధించి తెలుసుకోవడం ఇప్పుడిక పరిశోధకుల వంతు.

### వృక్ష శాస్త్ర అద్భుతం 'మెతుసెలా'



కాలిఫోర్నియా (అమెరికా)లోని వైట్ మౌంటైన్ పర్వత శ్రేణుల్లోని ఓ బ్రిస్టల్‌కోన్ పైన్ చెట్టుకు అరుదైన రికార్డు ఉంది. దీనిని ప్రపంచంలోనే అతి పురాతనంగా జీవించి ఉన్న వృక్షంగా పేర్కొంటున్నారు. వృక్షశాస్త్రంలో ఒక అద్భుతంగా అభివర్ణిస్తు న్న ఈ చెట్టుకు 'మెతుసెలా' అని పేరు. దీని వయసు 4000 నుంచి 5000 సంవత్సరాలు ఉండవచ్చని అంచనా. ఇప్పటి వరకూ గుర్తించిన అత్యంత పాత చెట్టుగా ఇది రికార్డు పుస్తకాల్లో పెరిగింది. సాధారణంగా బ్రిస్టల్‌కోన్ పైన్ చెట్లు కాలిఫోర్నియా, నెవడా, ఉటా వంటి పర్వత ప్రాంతాల్లో, సముద్ర మట్టానికి సుమారు అడుగుల ఎత్తులో పెరుగుతాయి. అత్యంత దుర్భర పరిస్థితుల్లోనూ బతికే శక్తి ఈ చెట్టుకు ఉంటుంది. చలికాలం, ఎండ, తక్కువ నీరు, బలమైన గాలులు వంటి ప్రతికూల పరిస్థితులను ఈ జాతి చెట్లు తట్టుకొనిని జీవించగలదు. ఈ చెట్టు పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంటుంది. కానీ గట్టిగానూ, పీడనాలకు తట్టుకునే రీతిలోనూ ఉంటుంది. ఈ చెట్ల వలయాలు (ట్రీ రింగ్స్)ను ఉపయోగించి, పూర్వకాల కావావరణాన్ని అంచనా వేయగలుగుతారు. సాధారణంలో చెట్లకు ఉన్న ప్రతి వలయం ఒక్క సంవత్సరానికి సమానం. ఈ వలయాలను బట్టి చెట్టు జీవిత కాలాన్ని తెలుసుకోవచ్చు. బ్రిస్టల్‌కోన్ పైన్ చెట్లు ఒంటరిగా, వంకరగా పెరుగుతాయి. వాటి పైకి తిరిగే కొమ్మలు, వంగిన తాడులు అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరిస్తాయి. ప్రతి బ్రిస్టల్‌కోన్ పైన్ చెట్టూ ఒక ప్రాచీన శిల్పంగా కనిపిస్తుంది. కనవిందు చేస్తుంది. కాగా, ప్రపంచంలోని అత్యంత ఎక్కువ వయసుగల చెట్టు 'మెతుసెలా'ను రక్షించే క్రమంలో, దాని ఖచ్చితమైన స్థానాన్ని అధికారులు రహస్యంగా ఉంచుతున్నారు. ఈ చెట్టును మానవ జాతీయ వారసత్వ సంపద గా గుర్తించారు.

### అబ్బురపరచే 'చంద్ర ధనస్సు'

ఇంద్ర ధనస్సు లేదా హరివిల్లు అనేది మనకు తెలుసు. వర్షం బిందువుల ద్వారా కాంతి పరావర్తనమైనప్పుడు ఆవిష్కారమయ్యే ఏడు రంగుల అద్భుత దృశ్యం కనువిందు చేస్తుంది. అయితే, చంద్ర ధనస్సు లేదా చంద్ర విల్లు గురించి చాలా తక్కువ మందికి తెలిసి ఉండవచ్చు. పగటిపూట ఇంద్రధనస్సు లాగా, చంద్రకాంతి వక్రీభవనం, ప్రతిబింబం, గాలిలోని నీటి బిందువుల ద్వారా చెదరగొట్టబడినప్పుడు ఏర్పడే అరుదైన వాతావరణ దృగ్విషయం. అయితే, చంద్రకాంతి సూర్యకాంతి కంటే చాలా మసకగా ఉంటుంది కాబట్టి, చంద్రవిల్లు తరచుగా కంటితో మసకగా లేదా తెల్లగా కనిపిస్తాయి, వాటి రంగులు దీర్ఘకాలం బహిర్గతమయ్యే ఛాయాచిత్రాలలో మాత్రమే కనిపిస్తాయి. ఈ సంఘటనలకు నిర్దిష్ట పరిస్థితులు అవసరం. దాదాపు పౌర్ణమి, చంద్రునికి ఎదురుగా స్పష్టమైన ఆకాశం, సరైన స్థానంలో వర్షం లేదా పొగమంచు ఉన్నపుడు మాత్రమే ఇవి కనిపిస్తాయి. ఇటీవల హవాయ్ ద్వీపాల్లో కనిపించిన చంద్ర ధనస్సు చూపరులు అబ్బురపరచింది. రాత్రిపూట వర్షాలు, స్వచ్ఛమైన గాలి, కనీస కాంతి కాలుష్యం కారణంగా చంద్రవిల్లులను చూడటానికి ఉత్తమ ప్రదేశాలలో హవాయ్ ఒకటి. అగ్నిపర్వత పర్వతాలు మరియు జలపాతాలు తరచుగా చక్కటి పొగమంచును సృష్టిస్తా యి. ఇది దృశ్యానికి అనువైన పరిస్థితులను కల్పిస్తుంది. చంద్రవిల్లు రాత్రి ఆకాశంలో ఒక అతీంద్రియ చాపాన్ని సృష్టిస్తుంది. కాంతి, నీరు, భూమి యొక్క వాతావరణం యొక్క సహజ లయల మధ్య పరస్పర చర్య యొక్క ఉత్కంఠభరితమైన ఓ మధురమైన జ్ఞాపకాన్ని అందిస్తుంది.



– బిఎస్ఎస్ మైత్రేయి

## భోజన విరామ సమయంలో మున్సిపల్ ఉద్యోగుల నిరసన

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు పరచాలని కోరుతూ తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టి.ఎస్. సి.పి. ఎస్. ఇ. యు )తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులు శనివారం భోజనవిరామ సమయంలో మహబూబాబాద్ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ లింగాల ఉపేందర్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఓన్లీ ఓపిఎస్ అని నినాదాలతో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు .స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న వివిధ తరగతుల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో సిఐ తనిఖీ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను, ఫెర్టిలైజర్ షాపులను పాలకుర్తి సిఐ జానకిరామ్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల షాపుల యజమానులు బ్లాక్‌లో అమ్మకూడదని ప్రభుత్వం సూచించిన ధరలకే అందజేయాలని స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్ఐ లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/తొర్రూరు :** సిపిఐజాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మరణంసిపిఐపార్టీకి తీరని లోటు అనిఎఐటియుసి గౌరవ అధ్యక్షులు ఓమ భిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్ట సభల్లో పోరాడినారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్‌కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యాకాంతం, గ్రామ శాఖ కార్యదర్శులు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మృతికి జనగామ ఎమ్మెల్యే సంతాపం

**ప్రజాపక్షం/జనగామ:**సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి లోకసభ మాజీ సభ్యులు సువరం సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన సంతాపం ప్రకటించారు. సురవరం మృతి దేశానికి, తెలంగాణ సమాజానికి తీరని లోటన్నారు. సిపిఐ పార్టీ కోసమే కాకుండా సమాజంలో వెనకబడిన వర్గాల కోసం ఎంతో పనిచేశారని కొనియాడారు. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ఆచరిస్తూ ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సురవరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృతి తీరని లోటని, సురవరం ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.వారికుటుంబసభ్యులకు ప్రగాడ సంతాపం తెలియజేశారు.

## ఇందిరా పార్క్ ధర్నాకు తరలిన ఉపాధ్యాయులు



**ప్రజాపక్షం/జనగామ:**ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగిన ధర్నాకు టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి వెళ్లినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు పి చంద్రశేఖర్‌రావు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్స్ కాలయాపన చేయకుండా పరిష్కరించాలని కోరారు. పిఆర్‌సి అమలు, ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఎ వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, మదూరి వెంకటేష్, కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌వుడ్‌లో మాక్ పోలింగ్



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే ఎన్నికల వాస్తవ నిర్వహణ వరకు ఎన్నికల అధికారులు,అభ్యర్థులు,ఓటర్ల వంటి పాత్రలను స్వీకరించడం ద్వారా విద్యార్థులు ఎన్నికల వ్యవస్థ యొక్క వాస్తవిక,ఆకర్షణీయమైన చిత్రణను అందించేలా 730 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇదులో భాగంగా స్కూల్ పీపుల్స లీడర్ పదవి కోసం 6 గురు విద్యార్థులు పోటీలో నిలువగా 10వ తరగతి విద్యార్థి అర్చిత్ తమ సమీప పత్యర్థిపై 74 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించగా అసిస్టెంట్ పీపుల్స్ లీడర్ విభాగంలో 10వ తరగతి విద్యార్థిని అస్మిత తన సమీప అభ్యర్తిపై 90 ఓట్ల అధిక్యంతో విజయం సాధించారు.ఈ సందర్భంగా పాఠవాల కరస్పాండెంట్,ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్‌రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.అనంతరం చీర్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో జరుగుచున్న ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగిచుకుని దేశాభివృద్ధికి పాటుపడే వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు.ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

## మంటపాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ప్రజల భద్రత, శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు విలేకరులకు తెలిపారు. మంటపాలు ఏర్పాటు చేసే వారు పోలీసు శాఖ వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మంటపం వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైర్లను మాత్రమే ఉపయోగించుకోవాలని, మంటపం వివరాలు, కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నెంబర్ మండపం వద్ద కనిపించేలా ప్రదర్శించాలని, స్థానిక పోలీస్ స్టేషన్, పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని, మంటపాల్లో డీజెలు అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం లను ఎట్టి పరిస్థితులను వినియోగించరాదుదని సూచించారు. మండపంలో 24 గంటల పాటు ఒక వాలంటరీ ఉండాలి. భక్తుల కోసం క్యూ లైన్ లను ఏర్పాటు చేసుకోవాలని, అగ్ని ప్రమాదాల నివారణకు మంటపం వద్ద ఇసుక బకెట్లు, నీరు అందుబాటులో ఉంచుకోవాలని, మంటపం వద్ద ఒక పుస్తకాన్ని ఉంచి పోలీసులు తనిఖీలు వచ్చినప్పుడు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేయించుకోవాలని, మంటపం వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే పోలీసు అధికారులకు లేదా డయల్ 100 కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# పల్లెల ప్రగతి కోసమే 'పనుల జాతర'

గ్రామ గ్రామానికి సిసి రోడ్ల మంజూరు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ప్రతి మహిళా సంఘాలలో చేరాలి





**ప్రజాపక్షం/ములుగు:**మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని, అన్ని గ్రామాలలో నూతనంగా సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, రానున్న రోజుల్లో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలంలో బండారుపల్లి ఎస్‌సి కాలనీ ప్రాంతంలో అంతర్గత సిసి రోడ్లు (6 వర్క్స్) 29లక్షలతో, జాకారం ఎస్‌సి ప్రాంతాలలో అంతర్గత సిఇస రోడ్లు, కాలువలు(11 పనులు) 58లక్షల 50వేల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి శంకుస్థాపన, ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల కొరకు రూ.30లక్షల విలువ గల కొత్త మినీ బస్సు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మల్లంపల్లి మండలంలోని శ్రీనగర్ కొత్త గ్రామ పంచాయతీ భవనం శ్రీనగర్ 20లక్షలు, శ్రీనగర్‌లో సోక్ పిట్ 92వేలు, మల్లంపల్లి ఎస్‌సి ప్రాంతంలో, సి/ఓ అంతర్గత సిసి రోడ్లు (12 పనులు)61లక్షలు, మహమ్మద్ గౌస్ పల్లి గ్రామంలో రోడ్లు, ఎస్‌సి ప్రాంతాలలో కాలువలు(14 పనులు) 60లక్షల 50వేల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు పనులను శంకుస్థాపన, రూ.10లక్షలతో నిర్మించిన స్లాబ్ డ్రైయినేజ్ కల్వర్టు, మల్లంపల్లిలో రూ.15లక్షలతో నిర్మించిన విలేజ్ హాట్ (వెజిటెబుల్ మార్కెట్) మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ప్రతి మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందనితెలిపారు. తాము ఇచ్చిన హామీ మేరకు మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లి మండలంగా ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తి చేసిన కూలీలను మంత్రి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ఇఇఅజయ్, డిఆర్‌డిఒ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్‌రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

**మినీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి సీతక్క**

ములుగు వైద్య విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన మినీ బస్సు సేవలను వారు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి మినీ బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ మినీ బస్సు వైద్య విద్యార్థుల కో సం ఏర్పాటు చేయనైనదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వైద్య విద్యార్థులకు బాగా చదవాలని ములుగు వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సమాజానికి మంచి సర్వీసు ఇవ్వాలని పేద ప్రజలకు సకాలంలో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందిస్తూ ప్రజల అభిమానాన్ని వైద్యులు చూరగొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణకుమారి, వైస్ ప్రిన్సిపాల్, నర్సింగ్ ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి మెడికల్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, వైద్య, నర్సింగ్ కళాశాల, ఫ్యాకల్టీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మట్టివిగ్రహాలతో పర్యావరణానికి మేలు

నవరాత్రి ఉత్సవాల్లో

మట్టి గణపతులనే వాడాలని

'ఆర్బిట్' విద్యార్థుల ప్రతిజ్ఞ



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** మట్టితో చేసిన విగ్రహాలనుఉపయోగించడం వలన పర్యావరణానికి ఎలాంటి హని ఉండదని ఆర్బిట్ ఇ టెక్నో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల గురించి విద్యార్థులచే అవగాహన కార్యక్రమాన్ని పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం గణేష్ నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయకునిపెట్టి పూజించడం ఆనవాయితుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న వినాయక ఉత్సవాలలో భాగంగా రంగుల రసాయనాలతోచేసిన వినాయక విగ్రహాలు ప్రతిష్టిస్తే, పర్యావరణాన్ని, భూమిని,నీటిని కలుషితంచేస్తున్నాయని, దీనివల్ల భావితరాల వారికి హానికలుగుతుందని వివరించారు. మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలు పెట్టి పూజించే విధంగా ప్రజలలో సామాజిక స్పృహను ప్రతి ఒక్కరు కలిగించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 600 మంది విద్యార్థిని, విద్యార్థులువారి తల్లిదండ్రులతో పాటు, తమ చుట్టుపక్కల వారు కూడా మట్టి వినాయక విగ్రహాలు పెట్టుకొని పూజించాలని తెలుపుతూ ఉత్తరాలు రాశారని, కాలుష్య రహిత వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని లేఖల ద్వారా విద్యార్థులు కోరినట్లు తెలిపారు. ప్రజలలో ఈ విధమైన మార్పును తీసుకురావడం కోసం గత 14 సంవత్సరాలుగాఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్, వెంకటేష్, రాజేష్, శివ, రాహుల్ రాజ్, మహేష్, చంద్ర మోహన్, మురళీకృష్ణ, ప్రశాంత్, శ్రీనివాస్, అబ్దుల్ ఖాన్, సాయిళ్యాణ్, కళ్యాణి, వహీదా బేగం, షర్మిల, స్వర్ణలత, రూపా దేవి, శ్వేతా రెడ్డి, శ్వేత,ప్రవళిక, కళ్యాణి ,రజిత, రాధిక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన నిలబడ్డది కాంగ్రెస్సే



**ప్రజాపక్షం/మంగపేట:**మండల కేంద్రంలో కాం గ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ యొక్క కార్యక్రమంను ఉద్దేశించి జయరాం రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాకి అర్థం ఏంటో తెలియని నాయకులు కాకులమర్రి లక్ష్మన్ అని ఇద్దేవా చేశారు ఎరువుల సరఫరా (ఎగుమతి దిగుమతులు) రాష్ట్ర ప్రభుత్వంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుంది అని తెలుసుకోవాలి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి కచ్చిత ంగా ఎరువుల సరఫరా సకాలంలో చెయ్యాలి అని పార్లమెంట్ ఆవరణలో అగ్ర నాయకురాలు ప్రి యాంక గాంధీతో పాటుగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన 8 మంది ఎంపిలు నిరసన కార్యక్రమం చేశారు. అదే విధంగా వేసవి సీజన్ లో ప్రకృతి విపత్తు తో వచ్చిన భారీ వర్షాల కారణంగా పంట నేలపాలు అవ్వడం తో ఆనాడు అగ్రికల్చర్ ఏవో లతో పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వనికి నివేదిక పంపగా 5 కోట్ల రూపాయలు మంజూరు కా గా కలెక్టర్ ఫండ్ కేటాయించిన వెంటనే లబ్ధిదారులకు మంత్రి సీతక్కచే ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మీ నియంత హిట్లర్ పాలనా కు విసుగెత్తి ఓడగొట్ట కాంగ్రెస్ ప్రభుత్వంను కోరుకున్న ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి పథం లో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం పైన చిల్లర రాజకీయాలు మానుకోవాలి ప్రజలు అన్ని గమనిస్తున్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా వున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడుచాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడుటీవీ హీదాయ తుల్లా మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు హజరైనారు.

# రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట



**ప్రజాపక్షం/హనుమకొండ:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ, సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అనాన్నరు.హనుమకొండ జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హనుమకొండ, వరంగల్ జిల్లాలలో ఉన్న సంక్షేమ, ఆశ్రమ గురుకుల పాఠశాలల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాలో ఉన్న సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలు కళాశాలలు గురించిన వివరాలను జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద మంత్రికి వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతిలో జరుగుతున్న లోపాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి సరి చేయాలని కలెక్టర్లకు తెలిపారు. ప్రతి గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదులు పెట్టె క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఫిర్యాదుల బాక్సులో వస్తున్న ఫిర్యాదులు వాటికి గల కారణాలను వెంటనే తెలుసుకొని పరిష్కార మార్గాలను చూడాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల, ఆశ్రమ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన ఫలితాలు అందించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట ఎమ్మెల్యేలు , హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండఆర్‌డిఒ రాథోడ్ రమేష్ వివిధ గురుకులాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/జనగామ :**యూరియా కృత్రిక కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ హెచ్చరించారు. శనివారం స్టేషన్‌ఘనపూర్‌లోని ఆగ్రో కేంద్రాన్ని, చాగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆగ్రో కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అమ్మకాలకు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. జిల్లాలో సాగుకు సరిపడా యూరియా ఉందని, అందుకు తగినట్లుగా అమ్మకాలు జరపాలన్నారు. సన్న, చిన్న కారు రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి బస్తా అమ్మకానికి సంబంధించి పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. అనంతరం చాగల్ గ్రామంలోని పాఠశాలను సందర్శించి రిజిష్టర్‌ను పరిశీలించారు. అనుమతి లేకుండా ఎవరు గైర్హాజర్ కావొద్దన్నారు. అనంతరం 10వ తరగతి క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో కలెక్టర్ పలు అంశాల మీద మాట్లాడారు. ఫైనల్ ఎగ్జామ్‌కి ఇప్పటి నుండే ప్రణాళిక రూపొందించుకోవాలని, రోజు ఉదయాన్నే లేవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జిడబ్ల్యుఎంసి కమిషనర్, ఉన్నతాధికారులతో సమావేశం

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని పారిశుధ్యం మండపాల వద్ద మరియు నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్తు ఏర్పాటు, క్రేన్లు ఎటువంటి దురదృష్టకర సంఘటన లు జరగకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారీకేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లావ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ మున్నగు వరంగల్ జిల్లా పరిధిలో 15, హనుమకొండ జిల్లా పరిధిలో 12, నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రేన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డిసిపిలు, ఎసిపిలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకే నో బ్యాగ్స్ డే

**ప్రజాపక్షం/కల్లూరు :** కల్లూరులోని ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగో శనివారము ప్రభుత్వ ఆదేశాలు మేరకు విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రోత్సహించేందుకు నో బ్యాగ్స్ డే ప్రధాన ఉద్దేశం అని మండల విద్యాశాఖ అధికారి నివేదిత తెలిపారు. నూతనంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నెలలో నాలుగో శనివారము విద్యార్థుల్లో పలు రంగాల్లో నైపుణ్య తను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారి పేర్కొన్నారు. విద్యార్థులు గాంధీ మహాత్ముడు ,ప్రస్తుతం ఉన్న కుటుంబాలలో ఐక్యత విభేదాలు విచిత్ర వేషధారణలు ప్రస్తుతం నడుస్తున్న సాంస్కృతిక రంగాలలో ప్రజలకు అర్థమయ్యే విధంగా జీవన విధానాలు జీవనోపాదులు తదితర రంగాలలో అవగాహన కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. అదే విధంగా జాతీయ నాయకులు మాట్లాడే విధానము నడవడికలు స్వాతంత్ర్య నాయకుల మహిళా నాయకుల పోరాటయోధుల పోరాట విధానాన్ని మాటలను ప్రత్యక్షంగా వేషధారణ ద్వారా విద్యార్థుల వేషధారణ ద్వారా వివరించారు.

## జిప్‌లైన్ ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/పాల్వంచ :** కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాలతో మండల పరిధి కిన్నెరసాని జలాశయంలోని ద్వీపం వద్దకు చేరుకోవటానికి చేస్తున్న జిప్‌లైన్ ఏర్పాట్లను అధికారులు శనివారం పరిశీలించారు. కిన్నెరసాని సందర్శనకు వచ్చే సాహస యాత్రికులకు జిప్‌లైన్ ద్వారా జలాశయం మధ్యలో ఉన్న ద్వీపం వద్దకు చేరుకోనే విధంగా నేయిల్ అడ్వంచర్ పూణేకు చెందిన పంకజ్ కుమేరియా బృందం కిన్నెరసానికి చేరుకొంది. జిప్‌లైన్ ఏర్పాట్లపై పరిశీలించింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, ఎంపిడిఓ కే.విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపిఓ చెన్నకేశవులు, ఏపిఎం మీరాభి, కార్యదర్శి శ్రీనివాస్, టూరిజం, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐని బలమైన శక్తిగా నిలబెడదాం



బిఆర్ఎస్ నుంచి సిపిఐలోకి పసుపులేటి వెంకయ్య

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** పెద్దతండాపరిధిలో సిపిఐకి ఉన్న పూర్వవైభవాన్ని తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ అన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో గల సిపిఐ కార్యాలయంలో అక్కడి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. తొలుత నాయుడుపేట బిఆర్ఎస్ పార్టీకి చెందిన పసుపులేటి వెంకయ్య నాయుడు సిపిఐలో చేరాడు. అతనికి సురేందర్‌తో పాటు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఉన్నం రంగారావు పార్టీ జెండాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతలలో సిపిఐ పార్టీ, నాయకత్వం పట్ల ప్రజలలో మంచి అభిప్రాయం ఉందన్నారు. దీనికి వన్నె తీసుకువస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తద్వారా ప్రజాబలం తప్పకుండా పార్టీకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట శాఖ కార్యదర్శి రావుల శ్రీను, శాఖ నాయకులు పసుపులేటి లక్ష్మయ్య, పసుపులేటి వెంకన్ననాయుడు, పొన్నెబోయిన అంజిబాబు, పసుపులేటి శ్రీను, 29డివిజన్ సిపిఐ కార్యదర్శి లగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మృతితో పోరాట యోధున్ని కోల్పోయాం



సిపిఐ జిల్లా సమితి సంతాపం

**ప్రజాపక్షం/ఖమ్మం/ములకలపల్లి:** సిపిఐ అగ్రనేతలో ఒకరు, మాజీ పార్లమెంట్ సభ్యులు సూరవరం సుధాకర్‌రెడ్డి మృతితో భారత జాతీ ఒక పోరాట యోధున్ని కోల్పోయిందని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఒక ప్రకటన విడుదల చేసింది. విద్యార్థి దశ నుండి ప్రారంభమైన సుధాకర్‌రెడ్డి పోరాట జీవితం అనేక దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందన్నారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి జీవితంలో పాఠశాల సమస్యలపై మొదలైన ఆయన పోరాట జీవితం తుది వరకు కొనసాగిందన్నారు. విద్యార్థి నాయకునిగా, యువజన నాయకునిగా అఖిల భారత స్థాయిలో పని చేసిన సూరవరం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ విస్తరణకు కృషి చేశారన్నారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**సురవరం మృతి పార్టీకి తీరని లోటు**

సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా స్థానిక ములకలపల్లి పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండీ యూసుఫ్, జిల్లా సమితి సభ్యులు నరాటి రమేష్, అనుముల సాయి, నకిరికంటి పుల్లారావు, మిర్యాల వెంకన్న, వీరు నాయక్, ఇమాన్యల్, వెంకటేష్, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ



జాతీయ క్రీడలను ప్రారంభించిన ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ

**ప్రజాపక్షం/పాల్వంచ :** క్రీడలతో క్రమశిక్షణతో పాటుగా గెలవాలనే పట్టుదల అలవడుతుందని ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ అన్నారు. రాష్ట్ర యువజన, క్రీడల శాఖ మంత్రి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డిల ఆదేశాలతో కార్పోరేషన్ ఈ నెల 23 నుండి 31వరకు జరిగే జాతీయ క్రీడా పోటీలను పాల్వంచ డివిజన్ పరిధి శ్రీనివాసకాలనీలో గల మినీ స్టేడియంలో శనివారం ట్రైనీ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్రీడా పోటీలను, మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ క్రీడా వేడుకలను జిల్లా నుండి ప్రారంభించడం గర్వంగా ఉందని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి అన్నారు. మినీ స్టేడియం అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని క్రీడలు ఒకే మైదానంలో జరిగేటట్లు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ భాస్కర్, కోశాధికారి వంశీ, టెన్నిస్ కోచ్ డానియేల్, కోశాధికారి వంశీ, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, ఆర్ఐ సిఐ క్రిష్ణారావు, మసూద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బ్యాగ్‌లెస్ డేలో భాగంగా శనివారం వి.వెంకటాయ పాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమీకృత జిల్లాకలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి ముచ్చటించి పరిపాలన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయం, ట్రెజరరీ తదితర శాఖలను సందర్శించి వాటి పనితీరును అక్కడి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారని అడిగి తెలుసుకున్నారు.

# మిషన్ భగీరథ సిబ్బంది విధుల బహిష్కరణ

జిల్లాలో 18 మండలాల్లో తాగునీరు బంద్

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మూడు నెలలుగా వేతనాలు అందక... మిషన్ భగీరథ సిబ్బంది, కార్మికులు అవస్థలు పడుతున్నారు. అర్ధాకలితో విధులు చేపట్టలేమని, అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరిస్తున్నామని మిషన్ భగీరథ జేఏసీ నిర్ణయించింది. ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాలలో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు ఫిటర్స్, ఎలక్ట్రిషియన్స్ పంపు ఆపరేటర్స్, వాల్ ఆపరేటర్స్, హెల్పర్స్ మొత్తం జిల్లాలో 463 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి గత మూడు నెలల నుంచి దాదాపు రూ.3 కోట్ల వరకు వేతనాలు బకాయిలు రావాల్సి ఉంది. కానీ వేతనాలు రాకపోవటంతో అందినకాడికలా అప్పులుచేసి.. కుటుంబాలను పోషించుకుంటున్నారు. పస్తులతో విధులు నిర్వహించాల్సి వస్తుంది. ఈ నెల 12 న మిషన్ భగీరథ అధికారులతో జేఏసీ నాయకులు చర్చలు జరిపారు. వేతనాలు అందకపోవటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కాగా అధికారులు ఈ నెల 21 లోపు చెల్లించే ఏర్పాట్లు చేస్తామని చెప్పటంతో శాంతించారు. కానీ వేతనాలు విషయంలో జిల్లా అధికారులు పట్టించుకోవటం లేదని, శుక్రవారం మరోమారు జిల్లా అధికారులను కలిసి వారి గోడు వినిపించారు. కానీ అధికారులు చేతులేత్తేయటంతో చేసేది లేక కార్మికులు విధుల బహిష్కరణకు దిగారు. జేఏసీ అత్యవసర సమావేశంను నిర్వహించి విధుల బహిష్కరణ ఒక్కటే మార్గమని శుక్రవారం అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరణ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. దీంతో జిల్లాలో తాగునీటి సమస్య ప్రజలను వెంటాడనున్నది. మూడు నెలల పెండింగ్‌తోపాటు, నాల్గొవ కూడ పూర్తి కావస్తుందని, నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని కార్మికులు ఆరోపించారు. జిల్లాలో నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, రఘునాధపాలెం, ముదిగొండ, ఖమ్మం రూరల్, వైరా, కొణిజర్ల, చింతకాని, బోనకల్, మధిర, ఎర్రుపాలెం, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఏన్కూర్, జూలురుపాడు మండలాలలో మిషన్ భగీరథ సిబ్బంది విధుల బహిష్కరణ చేయాలని నిర్ణయించినట్లు జేఏసీ నేత మద్దెల రవి కోరారు. తమ పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు విధులకు హాజరు కాలేమని పేర్కోన్నారు. వేతనాలు రాకపోగా.. ప్రతీ రోజు వాహనాలకు పెట్రోల్‌కు రూ.100 వరకు ఖర్చు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడు అర్ధం చేసుకుని, వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించారు.



# సృజనాత్మకతను ప్రోత్సహించేందుకే 'బ్యాగ్‌లెస్ డే'



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** ఆటలు, పాటలు, సంగీతం, నృత్యలు తదితర కళలతో విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించేందుకే ప్రతి నెల నాలుగవ శనివారం బ్యాగ్‌లెస్‌డే ను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం స్థానిక ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి ఏకగ్రత, ఉల్లాసం పెంచే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ఏకగ్రత పెంచవచ్చున్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కరోజు అయిన పాఠశాలకు తీసుకువెళ్లకుండా ఆనందం కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించేలా చూడాలన్నారు. అదేవిధంగా సైన్స్ ప్రయోగాలు, విద్యపై స్కిట్, పతంగుల తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్, గణితం కార్నర్, రంగోలి, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వాహణ, నృత్యం, సంగితం ఇతర సృజనాత్మక కార్యాక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం లభిస్తుందన్నారు. విద్యార్థులు ఉత్తమరచనలను కళాత్మక రూపంలో ప్రదర్శించడానికి ఆసక్తి చూపుతారని దీనివలన విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రతి నెల నాలుగవ శనివారం బ్యాగ్‌లెస్ డేను అమలు చేయాలని విద్యాశాఖాధికారులను ఆయన ఆదేశించారు. పండుగలు, సంప్రదాయాల్లో భాగంగా, పర్యావరణ పరిరక్షణకు వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలన్నారు. తొలుత పాఠశాలలోకి వచ్చిన కలెక్టర్‌కు విద్యార్థులు వారు కాగితపు బొమ్మలు, పూలతో కలిపి తయారు చేసిన పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డులు, పోస్టర్ డిజైనింగ్, పజిల్స్, సాల్వింగ్, కాగితంతో తయారు చేసి వివిధ రకాల ఆకృతులను కలెక్టర్ తిలకించి విద్యార్థులను అభినందించారు. నృత్యం, సంగితం, పలు గీతాలు, గేయాలాపన, ప్రసంగాలు, ప్రదర్శనలను కలెక్టర్ ఆస్వాదించారు.

# దేశానికి ప్రజా ఉద్యమకారులను అందించిన సురవరం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడేందుకు అనేక మంది ప్రజా ఉద్యమకారులను దేశానికి అందించిన ఉత్తమ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి క్షీణించి మృతి చెందారు. ఆయన మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతి ప్రకటించిన అనంతరం సుధాకర్ రెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఆయన ఆశయాల సాధన కోసం అంతా కృషి చేయాలని, ఇందు కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అగ్రభాగన నిలబడి ముందుకు తీసుకెళుతుందని పాషా స్పష్టం చేశారు. అదే విధంగా శేషగిరి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దోపిడీ లేని సమాజం కోసం, అసమానతలు లేని దేశం కోసం ఆయన పోరాటాలు నిర్వహించారని చెప్పారు. కార్మికులు, కర్షకులు, పేదల, బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా పేరున్న ఆయన పేదలకు మేలు చేసేందుకు పార్లమెంట్ సాక్షిగా తన వానిని వినిపించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీరస్వామి, వాసిరెడ్డి మురళీ, కందుల భాస్కర్, దమ్మాలపాటి శేషయ్య, వంగ వంకట్, రమణమూర్తి, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యాంర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ ధృవతార కమ్యూనిస్టు దిగ్గజం



ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సురవరం సంతాప సభ

**ప్రజాపక్షం/ఖమ్మం:** విప్లవ ధృవతార కమ్యూనిస్టు దిగ్గజం ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తమ పార్లమెంటరీయన్ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మరణం వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ కొనియాడారు. స్థానిక ఖమ్మంలో శనివారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన సంతాప సభ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రావి శివరామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ఉత్తమ పార్లమెంటరీస్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం, భారత ప్రజలు ఒక గొప్ప నాయకుడిని కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగుల్‌మీరా, శివ, వంశీ, మనోజ్, జిల్లా నాయకులు ఉస్మాన్ గోపి, నరేందర్, సాయి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ ఆస్పత్రుల్లో మెడిసిన్ సమస్య

గత్యంతరం లేక ప్రైవేటుగా తీసుకోవాలని వైద్యులు, సిబ్బంది వెల్లడి... సరైన వైద్యం అందక మూగజీవాలు మృత్యువాత

ఆందోళనలో రైతులు, పశుపోషకులు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నేలకొండపల్లితో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో వ్యవసాయానికి అనుబంధంగా రైతులు పశు పోషణ చేపడుతున్నారు. ఏళ్లుగా పాడి పరిశ్రమతో ఉపాధి పొందుతున్నారు. పశు సంపద అదనపు ఆదాయ వనరు కావడంతో, సాగు భూమిలోని కొంత విస్తీర్ణంలో గడ్డి పెంచడం వీరికి అలవాటుగా మారింది. సొంత భూమి లేనివారు సైతం ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకం ద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా వీటికి ఏవైనా వ్యాధులు సోకితే సరైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పశు వైద్యశాలల్లో మందులు లేకపోవడం చికిత్సలకు ఇబ్బందిగా మారుతోంది. వర్షాకాలంలో పశువులకు వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పశుసంపద. భారీగా ఉండటంతో వెటర్నరీ హాస్పిటల్‌కు ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో మందుల కొరత పెద్ద సమస్యగా మారింది. తప్పని పరిస్థితుల్లో గత్యంతరం లేక, ఆర్థికంగా భారమైన ప్రైవేటుగా మందులు కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పశువులకు సోకే వ్యాధులు**

పశువులకు కాలన్ని బట్టి వచ్చే వ్యాధులతో పాటు, సాధారణ వ్యాధులు సోకుతాయి. ప్రస్తుతం వర్ష కాలం కావడంతో వీటి ప్రభావం ఎక్కువగా ఉటుంది. సాధారణ జ్వరం, పారుదు రోగం, చర్మ వ్యాధులు, గొంతు వాపు, జబ్బవాపు, గాలికుంటు, గురక, మసూచి, జీర్ణ సంబంధ వ్యాధులు, నోట్లో పుండ్లు పడుతుంటాయి.

**నిలిచిన మందుల సరఫరా**

పశుసంవర్ధక శాఖ అధికారులు ఏడాదికి నాలుగు విడతల్లో వెటర్నరీ ఆస్పత్రులకు మం దులు సరఫరా చేస్తుంది. మండల పరిధిలోని పశు సంపద ఆధారంగా వీటిని పంపిణీ ఉంటుంది. కానీ కొన్ని నెలలా నుంచి మందుల సరఫరా నిలిచిపోయింది. దీంతో మూగజీవాలకు రోగాలొస్తే మందులు అందుబాటులో ఉండటం లేదు.



## యూరియా కోసం రైతుల ఆందోళన

తెల్లవారుజామున సహకార పరపతి సంఘం వద్దకు చేరుకున్న రైతులు

**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో రైతులు యూరియా కోసం తెల్లవారుజామున సహకార పరపతి సంఘం వద్దకు చేరుకున్నారు. సొసైటీలో యూరియా రాకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు చూపు లేకపోవడంతో ఈ యూరియా కొరత వచ్చిందని వెంటనే ప్రభుత్వం యూరియా కొరతను అధిగమించాలని రైతులు వాపోతున్నారు. సింగరేణి మండలానికి యూరియాను వెంటనే సరఫరా చేయాలని రైతులు ఆందోళన చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో స్థానిక ఎస్ఐ బి గోపి వచ్చి రైతులతో మాట్లాడి రోడ్డుపై బైఠాయించిన రైతులను సహకార పరపతి సంఘం వద్దకు తీసుకువెళ్లారు. దీంతో ట్రాఫిక్‌కి ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగింది. అనంతరం ఏవో బట్టు అశోక్ కుమార్ వచ్చి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియాను ఇస్తున్నామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులు మిర్చి పంటలు తగ్గించి పత్తి వైపు మొగ్గు చూపారని, రైతులు యూరియా బదులు నానో యూరియాని వాడాలని దీని వల్ల మొక్కకు కావలసినటువంటి నత్రజని ఆకుల ద్వారా అందుతుందని తెలిపారు. సిపిఎం నాయకులు కే.నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయడంలో విఫలం అయ్యాయని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా యూరియాను రైతులకు అందుబాటులోకి ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు.

## స్థానికులకు గౌరవ్ ఒబి కంపెనీలలో ఉపాధి కల్పించాలి



**ప్రజాపక్షం/మణుగూరు :** భూనిర్వాసిత, ప్రభావిత, స్థానికులకు గౌరవ్ ఓబీ కంపెనీలలో ఎనభై శాతానికి తగ్గకుండా ఉపాధి కల్పించాలని కోరుతూ శనివారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి కే.చంద్రశేఖర్‌కి, గౌరవ్ ఓబీ కంపెనీ ఇన్ చార్జ్ సతీష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్‌డి నాసర్ పాషా, జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మణుగూరు ఓసి ఓబి వెలికితీత టెండర్ కాంట్రాక్ట్ పొందిన గౌరవ్ ఓబీ కంపెనీలో సింగరేణి భూ నిర్వాసిత, ప్రభావిత కుటుంబాలకు చెందిన నిరుద్యోగులకు, స్థానికులకు సింగరేణి కార్మిక కుటుంబాలకు చెందిన యువకులకు స్థానిక ఓబి కంపెనీలలో 80 శాతానికి తగ్గకుండా ఉపాధి కల్పించాలన్నది గౌరవ సింగరేణి ఎండి బలరాం ఆదేశాలు మణుగూరు ఓసి యాజమాన్యం అమలు చేయాలన్నారు. నైపుణ్యత లేదా నైపుణ్యత లేని పనులలో అనగా డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది, క్యాంటీన్ ఇతరులు సింగరేణి భూ నిర్వాసితులకు, ప్రభావిత గ్రామాలకు చెందిన వారికి స్థానికులకు, సింగరేణి కార్మిక కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా సింగరేణి యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, పివైఎల్ నాయకులు సాధనపల్లి రవి, చల్ల కాంతారావు, పెనుగొండ నాగార్జున, టి సాంబశివరావు, బి.నారాయణ, జే.విజయకుమార్, కే.చిట్టిబాబు, డి.నరేష్, బి జయరాజు, చల్లా వీరన్న, చల్లా మధుసూదన్, సత్యనారాయణ, రాజేందర్ మైపా సౌదామిని, ఎస్ కే కుమారి, డి.రత్నకుమారి, టిసావిత్రి, మైపా శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ



**ప్రజాపక్షం/మణుగూరు :** మణుగూరు కెపియూజిలో పనిచేస్తున్న హలవత్ భాస్కర్ డ్యూటీకి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురికాగా వెంటనే మణుగూరు సింగరేణి హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాద బాధితుని గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ వై.రాంగోపాల్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ పీకే ఓసి 2 సుదీప్ హాస్పిటల్ వెళ్లి బాధితుడిని పరామర్శించి బాధితునికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని డాక్టర్లను కోరారు.

# క్రీడ



భారత 'ఏ' జట్టుతో రెండు డే-నైట్ మ్యాచ్‌లు!

## వరల్డ్ కప్ లక్ష్యంగా వైజాగ్ క్యాంప్..

సొంతగడ్డపై జరుగబోయే వన్డే వరల్డ్ కప్‌లో భారత మహిళల జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. స్థానిక పరిస్థితులను సొమ్ము చేసుకొని ఛాంపియన్లుగా నిలవాలని హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం గట్టిగానే అనుకుంటోంది. అనుకోవడమే కాదు.. ఈ మెగా టోర్నీ సన్నద్ధతను మరో రెండు రోజుల్లో ప్రారంభించనుంది. హర్మన్‌ప్రీత్ నేతృత్వంలో స్క్వాడ్‌లోని సభ్యులు విశాఖపట్టణంలోని శిక్షణ శిబిరంలో రాటుదేలనున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ముందు వారం రోజుల పాటు జరిగే ఈ ట్రైనింగ్ క్యాంప్‌లో తమ మెలకువలకు మెరుగులు దిద్దుకోనున్నారు.

వరల్డ్ కప్‌లో వైజాగ్ వేదికగా టీమిండియా రెండు కీలక మ్యాచ్‌లు ఆడనుంది. వీటిలో ఒకటి దక్షిణాఫ్రికాతో అక్టోబర్ 9న, రెండోది ఆస్ట్రేలియాతో అక్టోబర్ 12న. లీగ్ దశలో ఈ రెండింటా విజయం సాధిస్తే భారత్ ముందంజ వేసే అవకాశముంది. అందుకే వైజాగ్ స్టేడియం పిచ్, వాతావరణం మీద అవగాహనకు ఈ శిక్షణ శిబిరం ఉపయోగపడుతుంది. అయితే.. వరల్డ్ కప్ స్క్వాడ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, ఆల్‌రౌండర్ స్నేహ్ రానా.. ఈ ముగ్గురికి మాత్రమే గతంలో(2014లో) ఈ మైదానంలో ఆడిన అనుభవం ఉంది. కాబట్టి.. మిగతావాళ్లకు ఇక్కడి పరిస్థితులు అర్థమయ్యేలా వారం రోజులు ఈ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహిస్తోంది బీసీసీఐ. వరల్డ్ కప్ స్క్వాడ్‌తో, భారత ఏ జట్టు రెండు డే – నైట్ వామప్ మ్యాచ్‌లు ఆడనుంది. అనంతరం సెప్టెంబర్ 16 నుంచి ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం టీమిండియా ఛండీగఢ్ వెళ్లనుంది. ఈ సిరీస్ ముగిశాక.. వరల్డ్ కప్ వామప్ మ్యాచ్‌లకు బెంగళూరుకు రానుంది హర్మన్‌ప్రీత్ సేన. సెప్టెంబర్ 25న ఇంగ్లండ్‌తో, సెప్టెంబర్ 27న న్యూజిలాండ్‌తో భారత జట్టు తలపడుతుంది. ఆపై సెప్టెంబర్ 30న గువాహటిలో జరగనున్న వరల్డ్ కప్ ఆరంభ పోరులో శ్రీలంకను ఢీకొట్టనుంది.

**వరల్డ్ కప్ స్క్వాడ్ :**

హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్ అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్.

**స్టాండ్ బై :** తేజల్ హస్నబిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా ఛెత్రీ, మిన్ను మణి, సయాలీ సథ్గారే.

## అనారోగ్యంతో కెప్టెన్సీకి దూరమైన గిల్..



టెస్టు సారథిగా తొలి సిరీస్‌లోనే తన ముద్ర వేసిన శుభ్‌మన్ గిల్ బ్యాటర్‌గానూ గొప్పగా రాణించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ ఆటగాళ్లకు కౌంటర్ ఇవ్వడంతో పాటు.. తన కూల్ కెప్టెన్సీతో తగిన నాయకుడు దొరికాడనే ప్రశంసలు అందుకున్నాడు. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో సూపర్ ఫామ్‌తో చెలరేగిన గిల్ దేశవాళీ క్రికెట్‌లో దంచేస్తాడని అనుకున్నారంతా. దులీప్ ట్రోఫీలో కెప్టెన్‌గా తమ జట్టును టీమిండియా ప్రిన్స్ అలవోకగా గెలిపిస్తాడనుకుంది నార్త్ జోన్. కానీ. ఈ స్టార్ ప్లేయర్ అనారోగ్యం కారణంగా ఈ టోర్నీకి దూరమయ్యాడు. దేశవాళీ క్రికెట్ 2025–26 సీజన్‌లో మొదటిదైన దులీప్ ట్రోఫీ ఆగస్టు 28న మొదలవ్వనుంది. జోన్ల ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో నార్త్ జోన్ జట్టు శుభ్‌మన్ గిల్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఇంగ్లండ్‌లో ఇరగదీసిన అతడికి కెప్టెన్సీ కట్టబెట్టి.. పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. కానీ, తీరా టోర్నీకి ఐదు రోజుల ముందు గిల్ అనారోగ్యానికి గురయ్యాడు. ఫిజయోథెరపిస్ట్‌లు అతడిని పరీక్షించి కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దాంతో.. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్(2025)లోపు కోలుకొని, ఫిట్‌నెస్ సాధించాలనుకుంటున్నాడు భారత సారథి. ప్రస్తుతం ఛండీగఢ్‌లోని తన ఇంట్లో సేద తీరుతున్న గిల్ తన ఆరోగ్యం మెరుగయ్యాక నెట్స్‌లో ప్రాక్టీస్ షురూ చేయనున్నాడు. దులీప్ ట్రోఫీకి శుభ్‌మన్ గిల్ దూరమైనందున వైస్ కెప్టెన్‌గా ఎంపికైన అంకిత్ కుమార్ నార్త్ జోన్ జట్టును నడిపించే అవకాశముంది. ఆసియా కప్ స్క్వాడ్‌లోని పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాలు కూడా ఒకే ఒక మ్యాచ్ ఆడనున్నారు. యూఏఈకి వెళ్లడానికి ముందు ఇద్దరూ ఈస్ట్ జోన్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగుతారు.

**నార్త్ జోన్ స్క్వాడ్ :** శుభ్‌మన్ గిల్(కెప్టెన్), శుభం ఖజురియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, యశ్ దయాల్, అంకిత్ కల్సి, నిశాంత్ సింధు, సాహిల్ లొత్రా, మయాంక్ దగర్, యధ్‌వీర్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, అన్షుల్ కంభోజ్, అఖీబ్ నబీ, కన్హయ్య వధావన్ (వికెట్ కీపర్).

**రీప్లేస్‌మెంట్స్ :** ఒకవేళ గిల్, అర్ష్‌దీప్, హర్షిత్‌లు ఆసియాకప్ స్క్వాడ్‌కు ఎంపికైతే వీళ్ల స్థానాన్ని భర్తీ చేసేందుకు ముగ్గురిని ఎంపిక చేశారు సెలెక్టర్లు. శుభం రొహిల్లా (గిల్), గుర్నూర్ (అర్ష్‌దీప్ సింగ్), అనుజ్ థక్రాల్ (హర్షిత్ రానా).

## సఫారీల సైన్యంలో మిల్లర్, మహరాజ్!



ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ కైవసం చేసుకున్న దక్షిణాఫ్రికా మరో విదేశీ పర్యటనకు సిద్ధమవుతోంది. ఆసీస్‌ను వాళ్ల సొంతగడ్డపై మట్టికరిపించిన సఫారీ సైన్యం ఈసారి ఇంగ్లాండ్‌ను ఢీకొననుంది. సెప్టెంబర్‌లో అక్కడ మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ ఆడనుంది ప్రొటీస్ టీమ్. దాంతో.. సెలెక్టర్లు రెండు ఫార్మాట్లకు పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. వన్డేలకు తెంబ బవుమా, పొట్టి జట్టుకు ఎడెన్ మర్క్‌రమ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. నిరుడు పొట్టి ప్రపంచ కప్ తర్వాత టీ20లకు దూరమైన పలువురిని స్క్వాడ్‌లోకి తీసుకున్నారు సెలెక్టర్లు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ఐదు వికెట్లతో చెలరేగిన కేశవ్ మహరాజ్ పొట్టి స్క్వాడ్‌కు ఎంపికయ్యాడు. డేంజరస్ హిట్టర్ డేవిడ్ మిల్లర్ సైతం టీ20 సిరీస్ బృందంలో చోటు దక్కించుకున్నాడు.

# ఫోకస్

# బిజినెస్



## 'గేమింగ్' వ్యాపారానికి డ్రీమ్ 11 గుడ్‌బై

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా అధికారికంగా ముద్ర వేయడంతో చట్టరూపంలోకి వచ్చింది. దీనితో పలు ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు దిక్కుతోచని పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. డ్రీమ్ స్పోర్ట్స్ సంస్థ ఆధర్యంలో నడుస్తున్న డ్రీమ్ 11 ఆన్‌లైన్ గేమింగ్ వ్యాపారానికి తెరపడింది. తాజా వ్యాపార వ్యూహంలో భాగంగా డ్రీమ్ స్పోర్ట్స్ ఈ నిర్ణయం తీసుకుంది. ఫాంటసీ గేమింగ్ రంగంలో ఆధిపత్యం చెలాయించిన ఈ సంస్థ, ఇప్పుడు ఆర్థిక సేవల విభాగంలో అడుగుపెడుతున్నది. 'డ్రీమ్ మనీ' అనే కొత్త వ్యక్తిగత ఫైనాన్స్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు బంగారం, ఫిక్స్‌డ డిపాజిట్లు (ఎఫ్‌డి), సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (ఎస్ఐపి) వంటి పెట్టుబడి అవకాశాలను ఉపయోగించుకోవచ్చు. అలాగే రోజువారీ ఖర్చులను సులభంగా ట్రాక్ చేసే సౌకర్యం కూడా కల్పించనుంది. ఈ డ్రీమ్ మనీ యాప్, పెట్టుబడులను మరింత సులభతరం చేయడానికి అనేక కొత్త సౌకర్యాలను అందిస్తోంది. వినియోగదారులు రోజుకు లేదా నెలకు కేవలం రూ.10 నుండి ఎస్ఐపిలు ప్రారంభించవచ్చు. బంగారం పెట్టుబడుల కోసం, డ్రీమ్ స్పోర్ట్స్ ఆగ్‌మాంట్ డిజిటల్ గోల్డ్ ట్రేడింగ్ ప్లాట్‌ఫాంతో ఒప్పందం కుదుర్చుకుంది. అంతేకాక, బ్యాంకు ఖాతా అవసరం లేకుండా రూ.1,000 నుండి ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ఎఫ్‌డిలలో పెట్టిన డబ్బును ఎప్పుడైనా ఉపసంహరించుకునే అవకాశం ఉండటం వినియోగదారులకు మరింత సౌలభ్యం కలిగిస్తుంది. మొత్తం మీద కొత్త చట్టంతో ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు ఇతర వ్యాపారాలపైకి దృష్టి మళ్లిస్తున్నాయి. అందుకు డ్రీమ్ 11 గొప్ప ఉదాహరణ.

## స్వల్పంగా పెరిగిన పసిడి ధర




బులియన్ మార్కెట్‌లో బంగారం ధర శనివారం స్వల్పంగా పెరిగింది. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర, రూ.109 పెరిగి, రూ.10,162కు చేరింది. అదే విధంగా 22క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.100 పెరగడంతో, రూ.9,315 వద్ద ముగిసింది. ఈ వారం బులియన్ మార్కెట్ స్వల్ప పెరుగుదల, తగ్గుదలలను చవి చూసింది. మొత్తం మీద ఈనెల 18వ తేదీ సోమవారం నుంచి 23వ తేదీ శనివారం వరకు, 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.44,22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.40 చొప్పున పెరిగాయి. ఇలావుంటే, హైదరాబాద్‌లో శనివారం జాతీయ రేట్లలోనే ట్రేడింగ్ జరిగింది. 18 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ. 7,621గా ఉంది.

## స్టాక్ మార్కెట్‌ను కుదిపేసిన 'ఆన్‌లైన్ గేమింగ్'బిల్లు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్లు (2025) స్టాక్ మార్కెట్‌ను కుదిపేసింది. ఈ బిల్లుకు ఈనెల 22వ తేదీ శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలపడంతో, చట్టం రూపాన్ని సంతరించుకుంది. అయితే, రాష్ట్రపతి ఆమోదానికి ముందే, ఈవారం స్టాక్ మార్కెట్లలో లావాదేవీల చివరి రోజు, పలు కంపెనీల షేర్లు కుప్పకూలాయి. దేశంలో భారీ లాభాలు ఆర్జిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు భయాందోళనకు గురికావడంతో, వివిధ కంపెనీల షేర్ల పతనం కొనసాగింది. ఈనెల 20వ తేదీ, బుధవారం గేమింగ్ స్టాక్ చివరి ట్రేడింగ్ రోజున 12 శాతానికి పైగా పడిపోయింది. అయితే వారంలోని నాల్గవ ట్రేడింగ్ రోజున, మార్కెట్ ప్రారంభమైన వెంటనే 10 శాతం పడిపోయింది. బ్రోకరేజీలు నజారా షేర్లు కూడా ప్రతికూల వైఖరిని కూడా అవలంభిస్తున్నాయి. దాని రేటింగ్‌ను కూడా పూర్తిగా తగ్గించాయి. ఇక డెల్టా కార్ప్, ఆన్‌మొబైల్ గ్లోబల్ షేర్లు కూడా వరుసగా 2 శాతం, 3 శాతం చొప్పున తగ్గాయి. బుధవారం నజారా టెక్ షేరు 12.88 శాతం పతనంతో ముగిసింది. దాని ధర (నజారా షేరు ధర) రూ.1397 నుండి రూ.1220కి తగ్గింది. గురువారం కూడా షేరు పతనంతో ప్రారంభమైంది. రూ.1178 వద్ద ప్రారంభమైన కొద్దిసేపటికే.. నజారా షేరు ధర అకస్మాత్తుగా రూ.1085 కి పడిపోయింది. ట్రేడింగ్ జరిగిన రోజుల్లోనే, షేరు ధర 22 శాతం తగ్గింది. దీనితో కంపెనీ మార్కెట్ మూలధనం (నజారా మార్కెట్ క్యాప్) కూడా రూ.10210 కోట్లకు తగ్గింది. ఈ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ షేర్ల లక్ష్యాన్ని తగ్గించడంతో పాటు దాని రేటింగ్‌ను కూడా తగ్గించింది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్ నజారా టెక్ షేర్ల టార్గెట్ ధరను గతంలో ఉన్న రూ.1500 నుండి రూ.1100కి దాదాపు 27 శాతం తగ్గించినట్లు తెలిపింది. బ్రోకరేజ్ ప్రకారం, ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమలుతో దేశంలో రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్ నిలిచిపోయింది. చాలా కంపెనీలు జాబితా చేయబడనప్పటికీ, పోకర్‌బాజీని నిర్వహించే మూన్‌షైన్ టెక్నాలజీలో నజారా టెక్నాలజీస్ పెద్ద వాటాను కలిగి ఉందని ఐసిఐసిఐ సెక్యూరిటీస్ తెలిపింది. నజారా టెక్ షేర్ క్రాష్ ప్రభావం దానితో సంబంధం ఉన్న అన్ని పెద్ద పెట్టుబడిదారులకు శుక్రవారం కూడా భారీ నష్టాలు తప్పలేదు. ఇదిలా ఉంటే గత ఒక సంవత్సరం కాలంగా చిన్న పెట్టుబడిదారులు గేమింగ్ స్టాక్‌లలో తమ వాటాను నిరంతరం తగ్గించుకుంటూ వస్తున్నారు. కాబట్టి, నిషేధానికి ముందు వారు సులభంగానే మార్కెట్ నుండి నిష్క్రమించారు. మొత్తం మీద ఆన్‌లైన్ గేమింగ్‌ని నియంత్రిస్తూ, దానికి సంబంధించిన వ్యాపార ప్రకటనలను నిషేధిస్తూ కేంద్రం చేసిన చట్టం ఇప్పుడు స్టాక్ మార్కెట్లను కుదిపేస్తుంది. ఈ ప్రకంపనలు వచ్చే వారం (ఈనెల 25వ తేదీ, సోమవారం నుంచి మొదలు) స్టాక్ మార్కెట్‌పైన కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.

### ఐపిఎల్‌పైనా ప్రభావం




ప్రపంచంలోనే అత్యంత భారీగా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్న క్రీడా టోర్నమెంట్ 'ఇండియన్ ప్రీమియర్ లీగ్' (ఐపిఎల్)పైన కూడా ఆన్‌లైన్ గేమింగ్ ప్రకటనలపై నిషేధం ప్రతికూల ప్రభావం చూపుతున్నది. రియల్ మనీ గేమింగ్ (ఆర్ఎంజి) మరియు ఫాంటసీ స్పోరట్స్ ప్రకటనలపై నిషేధం వేటు పడడంతో, ఐపిఎల్‌కు వీటి ద్వారా వచ్చే ప్రకటనలు ఉండవు. గేమింగ్ కంపెనీలు ఐపిఎల్‌కు సుమారు రూ.5,000 కోట్లు ప్రకటనల రూపంలో ఇస్తున్నాయి. ఇందులో 40శాతం అంటే సుమారు రూ.2వేల కోట్లు ఆర్ఎంజి, ఫాంటసీ స్పోర్ట్స్ బ్రాండ్‌ల నుండి వచ్చాయి. డ్రీమ్11, మై11సర్కిల్, రియల్ క్రికెట్ వంటి బ్రాండ్‌లు కూడా భారీగానే ప్రకటనలు ఇస్తున్నాయి. ఇప్పుడు నిషేధం కారణంగా ఈ మొత్తం వర్గం ప్రకటనలు ఆగిపోనున్నాయి. ఆర్ఎంజి కంపెనీలు తమ ప్రకటనలలో 80 నుంచి 90శాతం బడ్జెట్‌ను ఐపిఎల్ సీజన్‌లోనే ఖర్చు చేస్తాయి. వీటిలో ఎక్కువ భాగం డిజిటల్ ఖర్చు రూపంలో ఉంటుంది. మెటా, గూగుల్, ప్రోగ్రామాటిక్ అడ్స్, క్రియేటర్ కలాబరేషన్స్, జట్టు స్థాయి బ్రాండింగ్‌లలో ఇది కేంద్రీకృతమై ఉంటుంది. నిపుణుల అంచనా ప్రకారం, ఈ నిషేధం డిజిటల్ స్పేస్‌లోనే దాదాపు

'బిజినెస్' శీర్షికన ఇస్తున్న సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. పెట్టుబడులు లేదా లాభనష్టాలపై 'ప్రజాపక్షం' ఎలాంటి బాధ్యత వహించదు. నిపుణులను సంప్రదించి, మార్కెట్ తీరును సమీక్షించుకొని, వ్యక్తిగత బాధ్యతపై నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నాం.

# రీల్

## మైండ్‌బ్లోయింగ్ టీజర్



తేజ సజ్జ బర్త్‌డే సందర్భంగా మిరాయ్ మూవీ మేకర్స్ ఓ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో తేజ సూపర్ యోధ అవతార్‌ని అదిరిపోయేలా చూపించారు. కూలిపోతున్న వంతెన మీద చేతిలో కేవలం ఒక స్టిక్‌తో నిలబడి పోరాడుతున్న తేజ లుక్ అదిరిపోయింది. ఆ పోస్టర్ ఆయన పాత్రలో ఉన్న పట్టుదల, ధైర్యం, మిరాయిలో ఉన్న హై వోల్టేజ్ డ్రామాని రిప్రజెంట్ చేస్తుంది. మిరాయ్ మైండ్‌బ్లోయింగ్ టీజర్ నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ హిట్ అయ్యింది. ఫస్ట్ సాంగ్ వైబ్ ఉంది చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది.

## 'త్రిశెంకినీ' టైటిల్ ఆవిష్కరణ



ఎన్.బి.జె.ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత ఎన్ బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా 'త్రిశెంకినీ'. ఈ చిత్రంలో రంజీత్రు కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొని టైటిల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నటుడు బాబు మోహన్ మాట్లాడుతూ త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ.. నాకు సినిమాలంటే ప్యాషన్. కృష్ణ అభిమానిని. గతంలో పాటలు కూడా రాశాను. ఓ చిత్ర రూపకల్పనకు ప్లాన్ చేశాం. రంజిత్ తో పరిచయం ఏర్పడింది. త్రిశెంకినీ సినిమా గురించి చెప్పినప్పుడు తప్పకుండా మనం ట్రావెల్ చేద్దామని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వచ్చింది. సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని అన్నారు.

## ఆమె వెరీ స్వీట్ పర్సన్

చైతన్య రావు



క్వీన్ అనుష్క లీడ్ రోల్ చేసిన సినిమా ఘాటి. డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో చైతన్య రావు కీలక పాత్ర పోషించారు. సెప్టెంబర్ 5న ఈ సినిమా విడుదల అవుతున్న సందర్భంగా చైతన్య రావు మీడియాతో మాట్లాడారు. ప్రొడ్యూసర్ రాజీవ్ కాల్ చేసి క్రిష్ ని కలవమన్నారు. క్రిష్ కథ చెప్పారు. అద్భుతంగా ఉంది. తర్వాత నా క్యారెక్టర్ గురించి చెప్పారు. అసలు ఆ క్యారెక్టర్‌లో నన్ను ఎలా ఊహించుకున్నారో అర్థం కాలేదు. చాలా సీరియస్ అండ్ వైలెంట్ రోల్. లుక్ కోసం చాలా టైం పట్టింది. దాదాపు రెండు రోజులపాటు రకరకాల లుక్స్ ట్రై చేసాము. ఫైనల్‌గా ఈ లుక్‌ని ఫైనల్ చేసాము.

ఇది రెగ్యులర్ విలన్‌లాగా ఉండదు. డైరెక్టర్ క్రిష్ ఇందులో నేను విలన్‌లాగా చూడట్లేదు. ఒక మెయిన్ క్యారెక్టర్‌లాగే చూస్తున్నాను అని చెప్పారు. ఈ సినిమాలో నాది రోల్ చాలా కీలకంగా ఉంటుంది. గుర్తుండిపోయే క్యారెక్టర్. ఇదొక ఐకానిక్ క్యారెక్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. ఇందులో నాకు ఒక మ్యానరిజం ఉంటుంది. ఒక యాక్టర్‌గా నా వైపు నుంచి కొన్ని ఆలోచనలు చెప్పాను. ఈ సినిమాని ఈస్ట్రన్ ఘాట్స్‌లో షూట్ చేసాము. అక్కడ షూట్ చేయడం చాలా చాలెంజింగ్. ఇందులో ఒక జలపాతం సీన్ ఉంది. ఆ సీన్ చేయడం చాలా రిస్క్. అనుష్క చాలా రిస్క్‌తో ఆ సీక్వెన్స్ చేశారు. అది మీరు చూసినప్పుడు చాలా థ్రిల్ అవుతారు.

క్రిష్ తో వర్క్ చేయాలని అందరికీ ఉంటుంది. నాకు ఈ సినిమాతో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది.అనుష్క తో వర్క్ చేయడం అంటే ఫస్ట్ నమ్మబుద్ధి కాలేదు. నేను అనుష్కకి చాలా పెద్ద ఫ్యాన్‌ని. చింతకాయల రవి నా ఫేవరెట్ సినిమా. ఆ సినిమాని 30 సార్లు చూసి ఉంటాను. ఆమె బిగ్ లేడీ సూపర్ స్టార్. వెరీ స్వీట్ పర్సన్. అనుష్కతో వర్క్ చేయడం వండర్‌ఫుల్. అనుష్కని లైఫ్‌లో ఒకసారి చూస్తే చాలు అనుకున్నాను. అలాంటిది కలిసి నటించడం అనేది వెరీ మెమొరబుల్. నేను నటించిన మయసభకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఘాటి ఇప్పుడు రిలీజ్ కాబోతుంది. ఈ రెండు కూడా నా కెరీర్‌లో బిగ్గెస్ట్ పిల్లర్స్ లాంటి ప్రాజెక్ట్స్. డైరెక్టర్ క్రిష్, దేవాకట్ట ఇద్దరూ ఒకటే మాట చెప్పారు. ఈ రెండు ప్రాజెకట్స్ బయటకు వచ్చేంతవరకు కొత్త సినిమాల గురించి ఆలోచించవద్దు అన్నారు. ఈ సినిమాల తర్వాత కచ్చితంగా నా కెరీర్ మరో మలుపు తిరుగుతుందని చెప్పారు. వాళ్లు చెప్పింది నిజమౌతుంది. ప్రస్తుతం క్రాంతి మాధవ్‌తో ఒక సినిమా చేస్తున్నాను.

## 28న 'డ్యూడ్'లోని బూమ్ బూమ్ పాట రిలీజ్




వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డ్యూడలో నటిస్తున్నారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ఈ చిత్రం యువతకు నచ్చే ఎంటర్టైనర్‌గా ఉండనుంది. ప్రదీప్‌కు జోడీగా 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజూ కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రదీప్ రంగనాథన్, మమిత బైజూకు ఫస్ట్‌లుక్ పోస్టర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'డ్యూడ ఫస్ట్ సింగిల్ బూమ్ బూమ్ ఆగస్ట్ 28న రిలీజ్ కానుంది. సాంగ్ ఎనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్, మమిత బైజూ ట్రెండీ అండ్ స్టయిలీష్ లుక్‌లో ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ మ్యూజిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్‌గా, భరత్ విక్రమన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దీపావళికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.

## డియర్ ఐరా పాట రిలీజ్



హీరో నారా రోహిత్ నటిస్తున్న 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుండి డియర్ ఐరా సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ బ్యూటీఫుల్ లవ్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ సాంగ్ ను పాడారు. ఆగస్ట్ 27న ఈ సినిమా రిలీజ్ కానుంది. నారా రోహిత్, వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మి , సునైనా, రఘు బాబు నటిస్తున్నారు.

## 'హైవాన్' షూటింగ్ ప్రారంభం



బాలీవుడ్ అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన ప్రధాన పాత్రల్లో ప్రియదర్శన్ దర్శకత్వంలో హైవాన్ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సరికొత్త థ్రిల్లర్ మూవీగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కోచిలో ప్రారంభమైంది. ఊటీ, ముంబైలలో ఈ సినిమా చిత్రీకరణ జరుపుకోనుంది. హైవాన్ మూవీతో అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ 17 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తున్నారు. ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉందని సోషల్ మీడియా ద్వారా అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ తెలిపారు. హైవాన్ చిత్రాన్ని నిర్మాతలు వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ప్రియదర్శన్.

## సెప్టెంబర్ 5న 'లిటిల్ హార్ట్స్' విడుదల




'90s మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ మౌళి తనుజ్, 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీ 'లిటిల్ హార్ట్స్'. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ రూపొందించారు. '90s మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ 'లిటిల్ హార్ట్స్' మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా రిలీజ్ చేస్తున్నారు. 'లిటిల్ హార్ట్స్' సినిమా సెప్టెంబర్ 5న థియేటర్‌లో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 12న రిలీజ్ కావావాల్సి ఉండగా..ఒక వారం ముందుగానే 5వ తేదీనే థియేటర్స్ లోకి తీసుకొస్తున్నారు. మౌళి తనూజ్, శివానీ నాగరం, రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్, తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం సాయి మార్తండ ప్రొడ్యూసర్ ఆదిత్య హాసన్, సంగీతం సింజిత్ యెర్రమల్లి, సినిమాటోగ్రఫీ సూర్య బాలాజీ, ఎడిటర్ శ్రీధర్ సొంపల్లి, ఆర్ట్ డైరెక్టర్ దివ్య పవన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ వినోద్ నాగుల, మురళి పున్న.

## నేడు మదరాసి ఆడియో విడుదల

శివకార్తికేయన్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మదరాసి' . ఈ సినిమా ట్రైలర్, ఆడియో లాంచ్ ఆగస్టు 24న జరగనుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తోంది. ట్రైలర్ పోస్టర్‌లో శివకార్తికేయన్‌తో పాటు విద్యూత్ జమ్వాల్, బిజు మెనన్, విక్రాంత్‌లను కూడా ఇంటెన్స్ లుక్‌లో ప్రజెంట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ సెలవికా, లవ్ ఫెయిల్యూర్ ఆంథమ్‌గా మారి మంచి హిట్ సాధించింది. రుక్మిణి వసంత్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీలక్ష్మి మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సుదీప్ ఎలామోన్ అందిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్ లలో రిలీజ్ కానుంది.





# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## టీచర్ ఒక్కరే...విద్యార్థులు 16మంది!
### కిష్టునాయక్ తండాలో స్కూలు గేటుకు తాళం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని కిష్టునాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో 16 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని, ఆ తండాలోని విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కాని 16 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు. దీనిపై 'ప్రజాపక్షం' దినపత్రిక మండల విద్యాధికారి కృష్ణ హరిని వివరణ కోరగా వాస్తవానికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని, ఒకరిని డిప్యూటేషన్‌పై బంధనకల్ గ్రామానికి వెళ్లారని, కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని, ఆ ఉపాధ్యాయురాలును తిరిగి కిష్టునాయక్ తండా పాఠశాలకు తెచ్చేలా ప్రయత్నిస్తానని బదులిచ్చారు.

## జమ్మికుంటలో పోలీసుల కవాతు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో శనివారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణగౌడ్‌ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు 50 మంది, స్థానిక పోలీసులు 30 మంది కలిసి పట్టణంలో భారీగా కవాతు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించారు. పోలీస్ స్టేషన్ నుంచి మొదలైన కవాతు పాత సిటీ కేబుల్ లైన్ వీణవంక రోడ్డు నుంచి గాంధీ చౌరస్తాకు చేరుకుంది. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంకటి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్‌కు, పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ లను సన్మానించారు. వారు మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసు కవాతు నిర్వహించారని,గణపతి నవరాత్రి, దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. రూరల్ సిఐ లక్ష్మి నారాయణ,ఎస్ఐలు సతీష్, నాగరాజు, క్రాంతికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐని మరింత బలోపేతం చేస్తాం
### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాండ్ర సదానందం



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాక భారతదేశవ్యాప్తంగా సిపిఐని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు.ఈ నెల 20 నుంచి 22 వరకు హైద్రాబాద్‌మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గాజుల రామారంలో జరిగిన సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాష్ట్ర నాయకత్వం ఎన్నుకున్నందుకు అభినందనలు తెలుపుతున్నానితాండ్రసదానందంపేర్కొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న నాటి నుంచి కమ్యూనిస్ట్‌పార్టీ, ప్రజా సంఘాలలలో పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ సిపిఐని బలోపేతం చేస్తున్న తరుణంలో రాష్ట్ర నాయకత్వం గుర్తించి నవ యువతరానికి పెద్ద పీట వేస్తున్న సందర్భంలో పెద్దపల్లి జిల్లా ఉద్యమ స్ఫూర్తి ని గుర్తించి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర పార్టీ నాయకత్వానికి విప్లవ అభినందనలు తెలిపారు.కాగాతనఎన్నికకుసహకరించినసిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకరన్నకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్షరాస్యత పెంచడానికే 'ఉల్లాస్'



**ప్రజా పక్షం/మల్యాల :** నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ (అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ పర్ ఆల్ సోసైటిస్) కార్యక్రమం ప్రవేశ పెట్టిందని మల్యాల ఎంఇఒ జయసింహారావు పేర్కొన్నారు.శనివారం జగిత్యాల జిల్లా మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమంపై వాలంటీర్లకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఎంపిడివో స్వాతి,ఎంఈ వోజయసింహా రావు రిసోర్స్ పర్సన్లు నాగేశ్వర్ , మహిపాల్,లియసన్ అధికారి ప్రతాప్ రావు,ఎపిఎం దేవరాజం ,సిఅర్పి లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కల్లూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను శనివారం ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బెస్మెంట్ పూర్తి అయిన లబ్ధిదారులు వాలింగ్ లెవెల్ లోకి తేవాలని, స్లాబ్ లెవెల్ త్వరగా పూర్తి చేయాలని లబ్దిదారులను కోరారు. ఇప్పటివరకు మండలంలో 59 మందికి బెస్మెంట్ లెవెల్‌లో లక్ష రూపాయల చొప్పున వారి ఖాతాలో నగదును జమ చేశామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో 5 లక్షల అంచనా వ్యయంతో కిచెన్ షెడ్ నిర్మాణాన్ని పరిశీలించి కాంట్రాక్టర్‌ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ కార్యదర్శి సరిత మరియు సిబ్బంది పాల్గొన్నారు
వార్తకు ఫోటోలున్నాయి

## రైతులకు తప్పని యూరియా తిప్పలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం లింగాపూర్‌లోగోదాంకు యూరియా లారీ రాగా రైతులు గోదాం వద్దకు చేరుకున్నారు. శనివారం యూరియా వస్తున్న విషయం తెలుసుకున్న కొంతమంది రైతులు గోదాం ముందు క్యూ కట్టారు. యూరియా రాగానే ఎఇఒలు గోదాం వద్దకు చేరుకుని సహకార సంఘం సిబ్బంది చేత టోకెన్లు జారీ చేయించారు. కాగా గతంలో సహకార సంఘం గోదాంలో కొంతమంది రైతుల పేర్లను నమోదు చేశారు. నమోదు చేసిన విధంగా రైతులకు టోకెన్లుజారీ చేయగాకొత్తగా వచ్చిన రైతులకు యూరియా పంపిణీ చేయాలని సిబ్బందితో కొందరు రైతులు వాగ్వాదానికి దిగారు. గ్రామానికి చెందిన రైతులందరికీ యూరియా అందజేయాలని డిమాండ్ చేశారు.

## మట్టి గణపతి విగ్రహాలకు ప్రాధాన్యత
### సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లోపొల్యూషన్‌కంట్రోల్‌బోర్డ్ఆధ్వర్యంలో మట్టి గణపతులపై అవగాహనకల్పించేందుకు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో 2,000 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రాంచందర్, తహశీల్దార్ ఫారూక్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌తో జీవితం చిన్నాభిన్నం
### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్:** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపధార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కో ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 221 పాఠశాలల్లో, 70 వసతి గృహాలు, ఇనిస్టిట్యూషన్లలో మత్తు పధార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 26 వేల 700 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మిగిలిన పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీంలను అవగాహనలో భాగస్వామ్యం చేయాలన్నారు. సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున గత 7 నెలల్లో 75 కార్యక్రమాలు నిర్వహించి 6550 మంది విద్యార్థులకు మత్తు పధార్థాల అనర్థాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. 11 ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేశామని, 31,360 కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. 16 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. 390 డ్రగ్ డిటక్షన్ కిట్లను తెప్పించామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్వినితానాజీ వాకడే, ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ పుల్లయ్య, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారివెంకటరమణ,జిల్లా వ్యవసాయ అధికారిభాగ్యలక్ష్మి , విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు ఉన్నారు.

### ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

గణేష్ నవరాత్రి ఉత్సవాలు,మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంతవాతావరణంలోజరుపుకోవాలనికలెక్టర్ పమేలా సత్పతి కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగల నేపథ్యంలో శాంతి కమిటి సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లెవల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనం వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్టుల వారిగా ఈతగాళ్లను, బోట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక, మైనిం గ్, ఆర్అండ్ బి,అధికారులు తమకు కెటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిమజ్జనం రోజు సాధ్యమైనంత తొందరగా గణేష్‌లను నిమజ్జనానికి తరలించాలని కోరారు. పోలీస్ కమిషనర్‌గౌస్ ఆలం మాట్లాడుతూ నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవ ర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను ఉంచుతామని తెలిపారు.అడిషనల్ కలెక్టర్లు లక్ష్మికిరణ్,అశ్విని తానాజి వాకడే, ఆర్డీవో మహేశ్వర్, ఉత్సవ కమిటి ప్రతినిధులు ఉన్నారు.

## అభివృద్ధిలోనూ భాగస్వామ్యం కావాలి : ఆది శ్రీనివాస్



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి తో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మిదిగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు తొమ్మిది కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## నిబంధనలకు లోబడి ఉత్సవాలు జరపాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పోలీస్ శాఖకు సహకరిస్తు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితె అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో హిందు ఉత్సవ కమిటీ ప్రతినిధులు,గణేష్‌మండపాల నిర్వాహకులతో మాట్లాడారు. జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది తలెత్తకుండా గణేష్ మండపాలను పోలీస్ వారు అనుమతితో ఏర్పాటు చేసుకోవాలని,నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి. ఉల్లంఘిస్తే కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చివరి రోజు మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి,నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా సహకరించాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేయలని,మండపాల వద్ద మద్యం సేవించడం,ఆసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. నవరాత్రి వేడుకలు సందర్భంగా మండపాల వద్ద, శోభాయాత్రలో డి.జే లకు అనుమతి లేదు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే పోలీస్ వారి అనుమతితో మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ,పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్.ఐ లు శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## 'పెద్దపల్లి'లో యూరియా కొరత లేదు
### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా రైతాంగం ఎవరు అధైర్యపడవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో విజయరమణా రావు మాట్లాడుతూ వర్షాకాలం పంటలకు సరిపడా యూరియా ఉందన్నారు.పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లావ్యాప్తంగా రెండు లక్షల 76, వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని 28 లక్షల ఒక వంద 95 మెట్రిక్‌టన్నులయూరియా అవసరం ఉందని అన్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మారం అన్ని మండలాలలో రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగు జరుగుతుందని మరో 15 వేల ఎకరాలు రైతులు వరి నాట్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చెరువులు కుంటలు సమృద్ధిగా ఉండడంతో సాగు బడికి రైతులు ముందుకు వచ్చారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు.ఇప్పటివరకు 65 నుండి 70 శాతం యూరియాను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు. రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ 78 రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే మాటల్లో స్పష్టత లేదని యూరియా ఇచ్చిన వారికి మద్ద ఇస్తామని తెలపడం సిగ్గుచేటని యూరియా కృత్రిమ కొడతాను సృష్టించేది బిఆర్ఎస్ నాయకులు అని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డి దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు,, ఉస్తేం గణేష్, అమీర్ శెట్టి రాజలింగం, పన్నాల రాములు, అమీరి శెట్టి తిరుపతి, ముత్యాల రవీందర్, పళ్ళ సురేష్,కల్లెపెల్లి జానీ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి




### జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జి స్వప్నరాణి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రోజురోజుకు పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జి స్వప్నరాణి అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. జడ్జి స్వప్నరాణి మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాలు అందరికీ న్యాయం జరగాలన్న ఉద్దేశంతో అన్ని కోర్టుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అన్యాయం జరిగిన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదిస్తే ఉచితంగా న్యాయం అందిస్తారని తెలిపారు. యువతను చెడుమార్గాన నడిపించేందుకు వారి స్వార్థం కోసం చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని చాకెట్ల రూపంలో అందుబాటులోకి తెస్తున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు, చదువుతూనే ఏదైనా సాధించవచ్చునన్నారు.మైనర్లు వాహనాలు నడపరాదని మైనర్లు వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే వారి తండ్రులను జైలుకు పంపుతారని తెలిపారు. వాహనాల చట్టం ,సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ చట్టంపై పలువురు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యాయవాదులు టి నరేష్ పటేల్ ,ఆర్ ఝాన్సీ, శరత్ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## చొప్పదండికి బిఆర్ఎస్ చేసిందేమి లేదు

**ప్రజాపక్షం/కరీంనగర్:** బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో చొప్పదండి నియోజక వర్గానికి చేసిందేమిలేదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కరీనగర్ లో శనివారం జనహిత పాదయాత్ర ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ పై తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో కొత్తగా ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే కొండగట్టులో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేశామని, ప్రస్తుతం గంగాధరలో డిగ్రీ కాలేజీ మంజూరైందని, రామడుగులో ఏటిసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో చొప్పదండిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. యూరియ కొరత లేకుండా ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నానని, కలెక్టర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని తెలిపారు.

## సురవరం మరణం సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ జాతీయ కార్యదర్శి,మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని పెద్దపల్లి సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. సురవరం మృతికి సంతాప సూచకంగా స్థానిక భాస్కర్ రావు భవన్‌లో ఉన్న జెండాలను కనకరాజు అవనతం చేయగా, జనగామ లో ఉన్న సిపిఐ జెండా ను సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, పైవింక్లయిన్ చౌరస్తా లో ఉన్న సిపిఐ జెండాను సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ అవనతం చేశారన్నారు. సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగుతామని అన్నా రు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు గోసిక మోహన్, తాళ్ళపెల్లి మల్లయ్య, మడికొండ ఓదేమ్మ, మాటేటి శంకర్, ఎం.ఎ.గౌస్, సూర్య, ప్రీతం, నవీన్, ఆసాల రమ,తదితరులు ఉన్నారు.

## మహోన్నతమైన వ్యక్తి సురవరం సుధాకర్‌రెడ్డి
### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** భారత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు అందరికీ మార్గదర్శకులు, దేశం గర్వించదగ్గ మహోన్నతమైన గొప్ప వ్యక్తి సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం రాత్రి అనారోగ్య కారణాల వల్ల సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందడంతో సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ జిలా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ నివాళులర్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో విలువలతో కూడిన రాజకీయాలు చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి ఎన్నో విధ్యార్థి యువజన మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన మార్గదర్శకులు సుధాకర్ రెడ్డి అని, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. నల్గొండ పార్లమెంటు సభ్యులుగా గెలుపొంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలందించారన్నారు. జాతీయస్థాయిలో అనేక సంస్కరణలు చట్టాలను తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. జాతీయ అంతర్జాతీయ రాజకీయ, సామాజిక, ఆర్థిక విషయాలన్నింటిపై సంపూర్ణ అవగాహన కలిగిన గొప్ప మేధావి అన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి,గూడెంలక్ష్మి ,జిల్లాకౌన్సిల్ సభ్యులు పైడిపల్లిరాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, న్యాలపట్ల రాజు, బీర్ల పద్మ, బూడిద సదాశివ, ఏఐవైఎఫ్‌రాష్ట్రసహాయకార్యదర్శి బావండ్లపెల్లి యుగేందర్,ఏఐఎస్‌ఎఫ్‌జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు మచ్చ రమేష్, రామారపు వెంకటేష్, నాయకులు సంతోష్‌చారి,కొమురయ్య,సత్యం,రమేష్,హేమంత్, మురళి,సాంబయ్య,సందీప్‌రెడ్డి ఉన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలోనే మెరుగైన సేవలు
### సిద్ధిపేట కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి అకస్మీకంగా పరిశీలించారు. రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ . ఓపి రిజిస్టర్‌ను చెక్ చేశారు. స్టాఫ్ నర్స్ నసీబ్ సూల్తాన, ఫార్మాసిస్టు మాత్రమే ఉన్నారని మెడికల్ జి, బాస్కర్ ఈ నెల 13 నుండి విధులకు హాజరుకావటం లేదని కలెక్టర్ ప్రశ్నించగా, వర్గల్ మండలంలో డిప్యూటేషన్ ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. డిఎంహెచ్‌ఓతో ఫోన్‌లో మాట్లాడి రోజు 70 నుండి 80 మంది పెషేంట్లు ఓపి ఉండే ఆసుపత్రికి డాక్టర్ డిప్యూటేషన్ ఇవ్వవద్దని , తప్పనిసరిగా రెగ్యులర్ డాక్టర్‌ని ఆసుపత్రిలో ఉంచాలన్నారు. అన్ని డిప్యూటేషన్స్‌ను రద్దు చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# స్థానికం REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## దివ్యాంగ పిల్లల గుర్తింపు కొరకు శిబిరాలు

జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు అంచనా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాధికారి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి దీపక్ తివారి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న జిల్లాలోని కాగజ్‌నగర్ మండలం సిర్పిల్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని డివిజనల్ డిస్టిక్ సైన్స్ కేంద్రంలో, 29న ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు దివ్యాంగత్వం చూపించే విధంగా 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ప్రభుత్వంచే జారీ చేయబడిన దివ్యాంగ ధ్రువపత్రం, లేని పక్షంలో ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన ధ్రువపత్రం, ఆదాయ పత్రం/రేషన్ కార్డు(రేషన్ కార్డులో ఆదాయ వివరాలు ఉంటే ప్రత్యేకాదాయ ధ్రువపత్రం అవసరం లేదు), ఆధార్ కార్డులతో శిబిరాలకు హాజరు కావాలని తెలిపారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి : సిపిఐ



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** వర్షాలకు మునిపల్లి మండల పరిధిలోని గ్రామాలలలో పత్తి , పెసర, మినుము, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దెబ్బ తిన్న పంటలకు ఎకరాకు రూ. 25వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం గంగమ్మ డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో ఈ ఏడాది పంట బాగా దిగుబడి వస్తుందని భావించిన రైతులకు గత రెండు వారాల నుండి ఎడ తెరపి లేకుండా కురిసిన భారీవర్షాల కారణంగా ఆపార నష్టం జరిగిందన్నారు. రైతుల ఆశలన్ని ఆడియాశలయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంతో ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మల్లమ్మ, పుల్లమ్మ, మున్ని బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/కెరమెరి :** నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు వాంకిడి సిఐ సత్యనారాయణ తెలిపారు. జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్, ఎఎస్‌పి చిత్తరంజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం కెరమెరి మండలంలోని కొఠారి, అంబరావుగూడలో పోలీస్ కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అంబారావుగూడకు చెందిన నైనీ చిన్న రాంజం ఇంటి పెరట్లో ఒక గంజాయిమొక్కను గుర్తించి స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి, గుడుంబా, రేషన్ సరఫరా వంటివి తమ దృష్టికి వస్తే వెంటనే డయల్ 100ను సంప్రదించాలని, లేదా నేరుగా స్థానికపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. కార్యక్రమంలో కెరమెరి ఎస్‌ఐ మధుకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవుపై చిరుత పులి దాడి



**ప్రజాపక్షం/హాజీపూర్ :** మండలంలోని పెద్దంపేట సెక్షన్ పరిధిలో పోచంపల్లి అడవి ప్రాంతంలో మేతకు వెళ్లిన ఆవుపై చిరుత పులి దాడి చేసింది. ఈ ఘటనలో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు ముర్రిగూడెం గ్రామానికి చెందిన కుడమేత సతీష్‌కు చెందినదిగా తెలిపారు. సంఘటన స్థలాన్ని చేరుకుని అటవీ అధికారులు కెమెరా ట్రాప్స్ అమర్చినారు. అడుగులను గమనించి అది చిరుత పులి అని నిర్ధారించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారు అటవీ క్షేత్ర అధికారి కె. అనిత, ఎఫ్ఎస్ఓ అల్తాప్ హుసేస్, ఎఫ్‌బిఒ రాజశేఖర్, ఎనిమల్ ట్రాకర్ కలీం, రాజు పాల్గొన్నారు.

## బ్యాంకు స్కాంపై సూత్రదారి రవీందర్ కోసం గాలింపు చర్యలు

**ప్రజాపక్షం/చెన్నూరు :** చెన్నూరు ఎస్‌బిఐ బ్యాంకు రెండవ శాఖ స్కాంలో ప్రధాన నిందితుడు బ్యాంకు క్యాషియరే అని చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు స్కాంలోరూ.12కోట్ల 61 లక్షల విలువ గల బంగారం, రూ.1 కోటి 10 లక్షల నగదు మాయమైనట్లు బ్యాంకు అధికారులు ధ్రువీకరించిన ఫిర్యాదు చేయగా బ్యాంకు క్యాషియర్ నరిగే రవీందర్‌తో పాటు మరో 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రధాన నిందితుడు రవీందర్ పరారీలో ఉండగా, ఉన్నతాధికారుల సూచనల మేరకు గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే నిందితున్ని పట్టుకొని బ్యాంకు నుండి దోచుకెళ్లిన సొమ్మును రికవరి చేస్తామని, అప్పటి వరకు ఖాతాదారులు ఆందోళనచెందవద్దని సిఐ దేవేందర్ రావు సూచించారు.

## పశువుల పూజ నిర్వహించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పోలాల అమావాస్యను పురస్కరించుకుని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్‌బాబు ఆయన సతీమణి పశువుల పూజ నిర్వహించారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో ఉన్న రాణి అనే ఆవుకు సంప్రదాయబద్ధంగా పూజ చేసి నైవేద్యంగా ప్రసాదాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలాల అమావాస్య రైతుల పండుగ, పశువుల పండుగ అని అన్నారు. రైతులు మరియు పశువుల మధ్య ఉండే ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకునే గొప్ప పండుగని అభివర్ణించారు. సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని రైతు కుటుంబాలకు ఎమ్మెల్యే పోలాల అమావాస్య శుభాకాంక్షలు తెలిపారు.

## నీటి కుంటలో మునిగి ఒకరి మృతి

చింతలమానేపల్లిలో ఎడ్లను కడిగేందుకు వెళ్లి ఘటన

**ప్రజాపక్షం/చింతలమానేపల్లి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన జాడి ఆనందరావు సావిత్రిబాయి దంపతుల కుమారుడు జాడి గురుదాస్ (24) నీటి కుంటలో ప్రమాదవశాత్తు మునిగి శనివారం మృతిచెందాడు. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలాల పండుగ సందర్భంగా మధ్యాహ్నం సమయంలో ఎడ్లను కడిగేందుకు గ్రామ సమీపంలో ఉన్న నీటి కుంట వద్దకు వెళ్లి ఎడ్లను కడిగే క్రమంలో ఒక్క సారిగా నీటిలో మునిగాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ ఇస్లావత్ నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని గత ఈతగాళ్ల సహాయంతో గురుదాస్ మృతదేహాన్ని వెలికితీశారు. అయితే పండగ పూట ఈ విషాధ ఘటన మండలంలో తీవ్ర విషాదం నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్





**ప్రజాపక్షం/మెదక్ :** వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను దరిచేరకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో పర్యటించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఫ్రిజ్‌లో నిల్వఉంచిన వ్యాక్సిన్లను పరిశీలించారు. ఆస్పత్రిలోని వివిధ వైద్యసేవల విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య చికిత్సలపై ఆరా తీశారు. సమయపాలన పాటించాలని, రోగులతో మర్యాదగా మెలగాలని సూచించారు. జిల్లాలో భారీవర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు, విష జ్వ రాలు సోకే అవకాశం ఉన్నందున పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం నర్సంపల్లి గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య పనులను, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను, పల్లె దవాఖానను కలెక్టర్ పరిశీలించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకోవాలని, ప్రభుత్వం దశల వారీగా బిల్లు లు జమ చేయడం జరుగుతుందని, పేద వారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని చెప్పారు. నరసపల్లి గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను వెంటనే తొలగించాలని దోమల లార్వాలను నిషేధించి ఫ్రైడే డ్రై డే సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పల్లె దవాఖానను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సమయపాలన పాటించాలని రోగులతో మర్యాదగా మెలగాలని వైద్య అధికారులకు, సిబ్బందికి హెచ్చరించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## నేరాల నియంత్రణకు చర్యలు : ఎస్‌పి



**ప్రజాపక్షం/కెరమెరి :** కెరమెరి పోలీస్‌స్టేషన్‌ను శనివారం జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, జిడి, చార్ట్ షీట్లు, కేస్ డైరీలు, ఇతర అధికార పత్రాలను పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత, భద్రత పరంగా అవసరమైన సూచనలు అందించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి ఎస్‌హెచ్ఓ మధుకర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్‌పి మాట్లాడారు. విధి నిర్వహణ, ప్రజలపై దృష్టి,నైతిక బాధ్యతపై మార్గనిర్దేశనం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోడ్ డ్యూటీలో ఉన్నప్పుడు డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలన్నారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రదేశాలల్లో సరైన బందోబస్తు నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సూచించారు.

## శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో మత సామరస్యానికి ప్రతీకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గణేష్ మంటపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా విద్యుదాఘాతం బారిన పడకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా మంటపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. వినాయక నిమ్మజ్జన కార్యక్రమాల రోజుల్లో జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సరిపడా క్రేన్లు, గజ ఈతగాళ్లు, అంబులెన్స్, తాగునీరు. బారికేడింగ్, లైటింగ్, పారిశుద్ధ్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఎస్పీ పరితోష్ ఫంకజ్ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మంటప నిర్వాహకులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డిజె సౌండ్లను నిషేదించామని, మంటపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని మంటప నిర్వాహకులకు సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్ఓ పద్మజ రాణి, మున్సిపల్, విద్యుత్ శాఖ, పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయని కాంగ్రెస్ సర్కార్



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ

**ప్రజాపక్షం/బోధన్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో జరిగిన మహా గర్జన సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం కోసం హామీలు ఇచ్చి గద్దెనెక్కి తరువాత వాటిని మర్చిపోయాడంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడ సంపూర్ణంగా నెరవేర్చలేదని ఆరోపించారు. ఒకవైపు రైతులు యూరియా కోసం పోరాడుతుంటే మరోవైపు కాంగ్రెస్ కుమ్ములాటలు సాగుతున్నాయన్నారు. ప్రజల పాలనను పక్కన బెట్టి, పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో బిజిబిజిగా గడుపుతున్నారని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. ఓట్ల కోసం హామీలు ఇచ్చి, గద్దెనెక్కిన తరువాత రేవంత్ రెడ్డి సర్కార్ హామీలు మర్చిపోయిందంటూ మందకృష్ణ మాదిగ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల ప్రకారం దివ్యాంగులు, వృద్ధుల ఫించన్లను పెంచాలని, అన్నీ హామీలను అమలు చేయాలన్నారు. మహాసభలో దివ్యంగుల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జానపదానికి ఆదరణ పెరిగింది

జిల్లా న్యాయమూర్తి భరతలక్ష్మీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జానపదం అంటే జనపదమని ప్రస్తుత కాలంలో జానపదానికి ఎంతో ఆదరణ పెరిగిందని జిల్లాలో కళాకారుల కళ అద్భుతమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరతలక్ష్మీ అన్నారు. నగరంలో న్యూఅంబేడ్కర్ భవన్‌లో సంస్కృతి కళావేదిక అధ్యక్షులు సిర్ప లింగం ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు 2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కళాకారులు పాడిన పాటలు, చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా జడ్జీ భరతలక్ష్మీ మాట్లాడుతూ జనాల నుంచి పుట్టినది జానపదమని, జానపద ం ఎక్కడో ఆకాశం నుంచి రాలేదని, మనిషి జీవన విధానంలో నుంచి పుట్టిందన్నారు. ఎప్పటికీ పాటకి ఎంతో ఆదరణ ఉంటుందన్నారు. ప్రస్తుతం మిగతా పాటన్నింటి కంటే జానపదానికి ఎక్కువగా ఆదరణ ఉంటుందన్నారు. సామాన్య జనానికి సైతం జానపదం చేరువవుతుందన్నారు. పాట ప్రభావితం చూపిస్తుందని, పాటతో మనుషులు కాదు,పశుపక్షాదులు కూడా సంగీతానికి మైమరిపింపజేసేదే జానపదమన్నారు. పాట అంటేనే శ్రమించిన మనిషికి అలసిపోయిన మనిషికి, ఆవేదనలను మనిషికి ఆనందాన్ని అందించే ప్రక్రియ అన్నారు. ఆవేదన నుంచి సంతోషం నుంచి సమస్య నుంచి ఎక్కడ నుంచైనా పాట పుట్టవచ్చన్నారు. అన్ని స్థాయిల ప్రజలను ధనిక, పేద అని లేకుండా అందరిని రంజింపజేసేది జానపదమన్నారు. ప్రతిఒక్కరికి అనుభూతినిసమాన పాళ్లలో అందిస్తుందని అందరిని ఆనందించే అవకాశం పాటకు ఉంటుందన్నారు. నాకు ఇష్టమన గాయకులలో సుశీల ఒకరని ఆమె అంటే ఆమె గానమంటే ఎంతో ఇష్టమన్నారు. నేను ఊహించిన దాని కంటే ఎక్కువగానే కళాకారులు వారి ప్రతిభను జిల్లాలో ప్రదర్శించారన్నారు. జిల్లా కళాకారుల ప్రదర్శనకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ఎంపి రఘునందన్ రావు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంపి రఘునందన్‌రావు ఆకాంక్షించారు. భారతదేశ శాస్త్రవేత్తలు అంతరిక్ష రంగంలో చక్కటి ఫలితాలు సాధిస్తుండగా, వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపి రఘునందన్ రావు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ రామచంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే జ్యోతి ప్రజలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గొప్ప ఆశయంతో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు ఎదగడం ఖాయమని వివరించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** కష్టపడి చదువుకున్న వారికే బంగారు భవిష్యత్తు ఉంటుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. శనివారం మహ్మద్‌నగర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆమె ప్రధానోపాధ్యాయుడు మధుసూధన్‌రాజ్‌తో మాట్లాడి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను గురించి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు రాజీ పడవద్దని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయుల బోధనా తీరు అర్థమవుతుందా, కష్టపడి చదువుతున్నారా అని తెలుసుకున్నారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ సవాయిసింగ్, నాయబ్ తహసీల్దార్ క్రాంతికుమార్, ఆర్ఐ పందరి ఉన్నారు.

### రైతులందరికీ న్యాయం జరుగుతుంది

బోధన్ హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరుగుతుందని సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. మహ్మద్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో భూములు కోల్పోతున్న రైతులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడారు. సమావేశంలో తహసీల్దార్ సవాయిసింగ్, నాయబ్ తహసీల్దార్ క్రాంతికుమార్, ఆర్ఐ పందరి, రైతులు ఉన్నారు.



# పీడిత ప్రజల పక్షాన పోరాడిన మహనీయుడు సురవరం




సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** పీడిత ప్రజల పక్షాన సురవరం సుధాకర్ రెడ్డి పోరాటాలు చేశాడని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ కొనియాడారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన అమరుడు సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపి సురవరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి విద్యార్థి దశలో ఎఐఎస్ఎఫ్‌లో చేరి విద్యారంగ సమస్యలపై, తర్వాత కాలంలో యువజన కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిపిఐ కార్యదర్శిగా 1999–2004లో నల్గొండ పార్లమెంటు సభ్యుడిగా, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. 2004లో హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో సమ సమాజ నిర్మాణం కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రఘురాం, రంజిత్, హనుమాండ్లు, సక్కి సురేష్, అలీ ఇమ్రాన్, ఫిరోజ్ అలీ, కుశాల్, టోకు పాల్గొన్నారు.

**కోటగిరి :** సురవరం సుధాకర్‌రెడ్డి విద్యార్థి దశలో ఎఐఎస్ఎఫ్‌లో చేరి విద్యారంగ సమస్యలపై, తర్వాత కాలంలో యువజన కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి. ఏ.విఠల్ గౌడ్ అన్నారు. పీడిత ప్రజల పక్షాన సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి పోరాటాలు చేశారన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ సిపిఐ జెండాను అవనతం చేశారు. ఈ సందర్భంగా ఏ.విఠల్ గౌడ్ మాట్లాడారు. కార్మికుల కోసం, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు సురవరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు నల్గొండ ఎంపీగా కొనసాగారన్నారు. నల్గొండ ఫ్లోర్ హెడ్ సమస్యను పార్లమెంట్‌లో గలం విప్పిన మహనీయుడని, వారు తుది శ్వాస ఉన్నంత వరకు పేద ప్రజల కోసం పోరాడిన మహనీయుడు, పేద ప్రజల కోసం పోరాటం చేశారన్నారు. జోహార్ కామ్రేడ్ సురవరం అనే నినాదాలు చేస్తూ సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్, గుడాల రాములు, నీలి శంకర్, గుజ్జాల రాజు, తోట సాయిలు, భాష హన్మండ్లు, మక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురవరం స్మృతులు



విద్యార్థి యువజన నేతగా సోవియెట్ రష్యా పర్యటనలో...







యువజనోత్సవంలో భాగంగా అంతర్జాతీయ సదస్సులో ప్రసంగిసున్న సురవరం...




నేపాల్ పర్యటనలో....



బాల్యంలో సురవరం



పాలస్తీనా విమోచనోద్యమ నేత యాసర్ అరాఫత్‌తో...





లండన్‌లోని మాడమ్ తుస్సాడ్ మ్యూజియంలో ఐన్‌స్టీన్, ఫిడెల్ క్యాస్ట్రో మైనపు బొమ్మలతో..



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ఆర్‌తో...



పార్లమెంట్ సభ్యుడిగా భారతదేశం తరపున ఐక్యరాజ్యసమితిలో ప్రసంగిస్తున్న దృశ్యం..



విద్యుత్ ఉద్యమంలో...




ఢిల్లీలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో సి.రాఘవాచారి, డి.రాజా, ఏచూరి, ప్రొ॥చలం, ఎ.బి.బర్ధన్, అబనిరాయ్‌లతో...




కార్మిక శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా..



చైనా రాయబారితో..



సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి కేంద్ర మాజీ హోంమంత్రి ఇంద్రజిత్ గుప్తాతో...



పార్లమెంట్ ప్రాంగణంలో..



జంతర్ మంతర్‌లో ఎఐటియుసి ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపి సురవరం



నిజాం కాలేజీ బహిరంగ సభలో...

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com